ఆగస్టు 1977

సంపుటి 15
సంచిక 7

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు
కీ శే వి వి రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి లీలావతి రాఘవయ్య

సహకార సంపాదకుడు : వేమూరి సత్యనారాయణ


విషయ సూచిక

నవలానుబంధం

మారని సమాజంలో మారే మనుషులు

-యామినీ సరస్వతి

ముఖచిత్రం ఎన్ టి రామారావు (కలర్ ట్రాన్స్పరెన్సీ 'కినిమా' సౌజన్యంతో)



అన్నిరకముల
సూటింగులకు,
షర్టింగులకు
డ్రస్‌మెటీరియల్స్‌కు,
దయచేసి విచ్చేయండి
అసలైన పట్టుచీరెలు
మా ప్రత్యేకత
మీ ఎన్నికకు సరైనచోటు"
శ్రీహేమరాజ్
సిల్కుప్యాలెస్

జ్యోతిమాట

జ్యోతిపై విమర్శనాత్మక సమీక్షలు పంపమన్న మా ఆహ్వానానికి పాఠకులనుండి ఎంతో ప్రోత్సాహం లభించింది ఉత్సాహంతో ఈ సమీక్షలు పంపిన పాఠకులందరికీ మా కృతజ్ఞతలు. వచ్చిన సమీక్షలలో నిర్మాణాత్మకమైన విమర్శలున్న అంశాలు ఎన్నో ఉన్నాయి మొత్తం సమీక్షా వ్యాసాలను సమీక్షిస్తూ వచ్చే సంచికలో ఒక వ్యాసం ప్రచురిస్తాము.


ఉత్తమ సమీక్షలకు మొదటి బహుమతి (రు 25/-) శ్రీ గుళ్ళపల్లి డి. చింతామణి, కన్నాయ కుముదవల్లి, రెండవ బహుమతి (రు 15/-) శ్రీ ఎమ్. డి. సౌజన్య, తెనాలి మూడవ బహుమతి (రు 10/-) శ్రీమతి కె సీత, శ్రీకాకుళం, గెలుచుకొన్నారు.

*　　　*　　　*

వచ్చే సంచికలో రెండు కొత్త శీర్షికల వివరాలు అందిస్తామని గత సంచికలో తెలిపి ఉన్నాము నిజానికి ఆ రెండింటిలో ఒక శీర్షిక ఈ సంచికలోనే ప్రారంభమయింది. ఎమర్జెన్సీ కాలంలో నిలిపివేయబడ్డ 'కబుర్లు' శీర్షికను పునః ప్రారంభిస్తున్నాము 'కబుర్లు' శీర్షికలో శ్రీ చలసాని ప్రసాదరావు హాస్యమూ, వ్యంగ్యమూ, విమర్శా, పుష్కలంగా అందిస్తారు

మీరు మెచ్చే మరో శీర్షిక 'మీ ప్రశ్నకు మా జవాబు - మా ప్రశ్నకు మీ జవాబు'— వివరాలు 15 వ పేజీలో ఉన్నాయి

వె. హనుమంతరావు


కంచి, ఆరణి
ధర్మవరం, బెనారస్
మైసూరు, పోచంపల్లి
పట్టుచీరెలు
ఉత్పత్తిధరలకు
లభించును
V N MANIARTS
మరియు
100% టెరిన్, లేపాక్షి, కోటా, అమెరికన్ జార్జెట్,
జపాన్ జార్జెట్, ఆర్గంజా, ఆర్గండి, వెంకటగిరి,
మాధవరం, కంచికాటన్ చీరెలు లభించును.
KALYANI
కళ్యాణి
శారీ షోరూమ్
ఫోన్: 61777
ప్రత్యేక పట్టు చీరెల సెక్షన్
బీసెంటురోడ్డు ** గవర్నరుపేట ** విజయవాడ-2

జ్యోతి

దీపావళి నవలల పోటీ

ప్రథమ బహుమతి: రు. 2000/-

ద్వితీయ బహుమతి: రు. 1000/-

తృతీయ బహుమతి రు. 750/-

పోటీలో పాల్గొను రచయితలు పాటించవలసిన నిబంధనలు

1 నవలలు 'జ్యోతి నవలానుబంధం' సైజులో 128 పేజీలకు మించకు (ముద్రణలో) ఉండాలి

2 స్వీయ రచనలే పంపాలి అనువాదాలు అనుసరణలు అంగీకరి బడవు రచన స్వీయమేననీ అనువాదంగానీ, అనుసరణగానీ కా హామీ పత్రం జతపరచాలి

3 కాగితానికి ఒకేవైపు రాయాలి మానిఫోల్డ్ (మరీ పలుచని) కాగి వీలయినంతవరకూ వాడొద్దని మనవి పోటీ పరిశీలనలో రెండు మూడుసా చదవడంవల్ల పలుచని కాగితాలయితే చిరిగిపోయే అవకాశముంటుం

4 రచనలు తిప్పి పంపగోరువారు తగినన్ని పోస్టల్ స్టాంపులు అతికిం స్వంత చిరునామాగల కవరు జతపరచాలి

5 నవలలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ 31 ఆగష్టు 1977

6 కలం పేర్లతో రచనలు పంపినా రచయితలు తమ అసలు పేర్లను తెల్పా

7 రచనలు పంపే కవర్లపై 'దీపావళి నవలలపోటీ'కి అని తప్పకరాయాలి

గమనించండి!

* ప్రథమ బహుమతి పొందిన నవల 1977 జ్యోతి దీపావళి ప్రత్యేక సం కలో ప్రచురించబడుతుంది
* బహుమతులు పొందని నవలలలో ప్రచురణార్హమైన నవలలను జ్యోతిలో సాధారణ ప్రచురణకు ఎన్నుకొనే హక్కు మాకుంటుంది
* ఎన్నుకోబడ్డ నవలలు జ్యోతి నవలానుబంధంలో ప్రచురించబడతాయి
* ప్రచురణ సౌలభ్యంకోసం అవసరమైన మేరకు నవలలను సంక్షిప్తీకరిం హక్కు మాకు వుంటుంది
* పోటీకి సంబంధించి జ్యోతి సంపాదకులదే తుది నిర్ణయంగా వుంటుంది

ఈ పోటీలో, రచయితలు వైవిధ్యమున్న రచనలతో పాల్గొని సహకరిస్తారని ఆశిస్తున్నాము

—ఎడిటర్



'కబుర్లు' ఆగిపోయి సరిగ్గా రెండేళ్ళయింది జూలై 1975 సంచికలో అప్రావ్ ది గ్రేట్ ఆఫ్రికన్ ఫెల్గూమాన్ గారికి ప్రపంచ ఫెల్గూ మహాసభల మహానుభావులు చేసిన ఘన సన్మానపు కబుర్లతో అవి అండర్ గ్రౌండుకు వెళ్ళిపోయాయి

కారణం మరేం లేదు అప్రావ్‌గారికి పబ్లిగ్గా వేసిన దండల్ని శాలువానీ స్టేజీ దిగి దిగగానే ఊడబీక్కుపోయి మళ్ళీ మరెవరో 'ది గ్రేట్ వంకాయల పాలెం ఫెల్గూ మాన్' గారికి వేసిన వైనం రాసినందుగ్గాను నన్ను అరెస్టు చేయనూ లేదు "ఖబర్దార్! మళ్ళీ నీ బోడి 'కబుర్లు రాశావో శ్రీకాకుళం కొండల్లోకి లాక్కుపోయి అంత దూరం పెట్రోల్ ఖర్చెందుకులే, హైద్రాబాద్‌లోనే గోల్కొండ శిధిలాల్లోకి ఈడ్చుకుపోయి, కాల్చేసి "సాయుధ సంఘర్షణలో ఓ నక్సలైటుగాడి పీడ విరగడైన వైనం వాడి చంకలో మావో 'ఎర్రట్ట పుస్తకం ఒకటి దొరికిన వైనం" అని లెఖ్ఖరాసి పారేస్తాం పేపర్లలో న్యూస్‌కూడా రాదు చచ్చినా పబ్లిసిటీ దొరికే ఛాన్స్ లేదు నీ చావుకు నిరసనగా సభలూ, ఊరేగింపులూ, సంతాప తీర్మానాలూ గట్రావచ్చే అవకాశంకూడా లేదు! జాగ్రత్త!" అని ఎవరూ బెదిరించనూలేదు కనీసం ఘనమైన మన దివాలా దీసిన ఏలినవారి గూఢచారు లెవరూ నా దర్శనార్థం రానూలేదు "కబుర్లు నువ్వే రాస్తున్నావా? లేక అడవుల్లోనో, అండర్ గ్రౌండ్‌లోనో ఉన్న ఏ దుర్మార్గుడేనా రాసి పెడుతున్నాడా నాయనా?" అనికూడా వాకబుచేసి వాళ్ళ ఫైళ్ళలో ప్రచురణార్థం నా లేటెస్టు ఫొటో తీసుకుపోనూ లేదు

కనుక, కబుర్లు ఇలా ఇరవై నాలుగు నెలల పాటు మూగబోవటానికి కారణం సెన్సార్ అధికారులనబడే తెనాలి రామలింగడి తమ్ముళ్ళెవరూ కారణం కాదనేది స్పష్టం ఇంకా గట్టిగా చెప్పాలంటే కబుర్లన్నా కబుర్లు రాసేవాడన్నా గిట్టని వాళ్ళ పరిభాషలో "ఏముందీ! కబుర్లేగా? కాలక్షేపం కబుర్లేగా! లేవరా ఉరకరా, నరకరా, కొరకరా! లాంటి పారిభాషిక పదజాలం అందులో ఏమేడ్చింది గనుక" అనికూడా చెప్పుకోవచ్చు

అలా అనుకునే ఓ ప్రచురణకర్తగారు విచ్చేసి "ఫలానా 'జ్యోతి లో మీరేదో సీరియల్ మూడు నాలుగేళ్ళుగా రాస్తున్నారటగా! అన్నేళ్ళనుండీ ఎలా రాస్తున్నారు సార్! పుస్తకంగా వేస్తే ఎన్నివేల పేజీలవుతుందండీ! నేను వేద్దామనుకుంటున్నాను, ఇస్తారాండీ!" అంటూ బేరం

పెట్టేడు

నేనున్నూ సంతోషించేను అసలే సిగరెట్ల ధరలు పెరిగిపోయి, ఖర్చులెక్కువై ఇబ్బందుల్లో ఉన్నాను గనుక ఆ తర్వాత మేమిద్దరం కొంత గూడుపురాణీ చేసేం ఆడంగుల నవలా రాజాలు మాత్రమే వేరుశనగపప్పుల్లా కాకున్నా కనీసం తౌక్కుల్లా అమ్ముడయిపోతూన్న ఈ నవలా స్వర్ణ యుగంలో కబుర్లు అమ్మటం ఎలా? అని మా పబ్లిషర్ మహాశయుడిగారి సందేహం "దాందేముంది నాకు పేరక్కర్లేదు మీ బ్యాంక్ బాలన్సులో తృణమో, పణమో చాల్లెండి మా ఏడాదిన్నర పాపాయికి ఇంకా పేరు పెట్టలేదు ఆ పాప రేపు గొప్ప రచయిత్రి అయే లక్షణాలు చాలా కనుపిస్తున్నాయి నా పుస్తకాలన్నీ చదవకుండానే చింపిపారేసి ఆధునిక సాహిత్యం పట్ల తన అమూల్యాభిప్రాయాలు మౌనంగా వెల్లడించేస్తోంది బాల వాక్యం బ్రహ్మ వాక్యం అన్నారు గదా పెద్దలు కనుక నా పుస్తకాలన్నీ మా పాప పేరుతో అచ్చేసేద్దాం ఆధునిక తెలుగు నవలా ప్రవాహంలో మరో అపూర్వ పద్మం వికసించిన వైనం వివరాలకు మా మహత్తర ప్రచురణ 'కబుర్లు చదువుడు అని వార పత్రికల్లో అడ్వర్టయిజుమెంట్లతో ఊదరగొట్టి పారేద్దాం'' అన్నాన్నేను

"అహా! మీరెంత త్యాగశీలురు! ఎమర్జెన్సీకోసం తప్పు తప్పు సిగరెట్లకు డబ్బులకోసం ఎంత త్యాగం చేసేస్తున్నారూ ఈ కబుర్లు గనుక బాగా అమ్ముడుపోతే మా ఏలూర్రోడ్డు సెంటర్లో ట్రాఫిక్ ఐలెండ్ ఖాళీగా ఉంది అందులో మీ శిలావిగ్రహం వేయించే స్తోమతు లేగానీ మీ ఫొటో మాత్రం మాంచి ఖరీదైన ఫ్రేం వేయించి ఆవిష్కరింప చేస్తాను అని అభినందించి ఆమోదించేడు పబ్లిషగారు

"నాకేం అభ్యంతరం లేదుగానీ ఖరీదైన ఫ్రేం వేయించకండి ఎవడే ఎత్తుకుపోయే ప్రమాదం ఉంది" అనాన్నేను

"మీరెంత అమాయకులండీ! ఎత్తుకుపోతే మరీ మంచిది ఫలానా ప్రఖ్యాత కబుర్ల సీరియల్ రచయితగారి ఫొటో కోసం అశేషాభిమానుల ఏలూర్రోడ్డు దాడి వివరాలు! ఫొటో ఎత్తుకుపోయిన వైనం అంటూ అన్ని పేపర్లలోనూ దమ్మిడీ ఖర్చు లేకుండా పబ్లిసిటీ దొరుకుతుంది గదా!" అన్నాడా ప్రచురణ కర్తగారు

నాకు దొరికిన ఈ ప్రచురణకర్తగారు గట్టివాడేనని రుజువయిపోవటంతో నేను ఆనందించేసి భద్రంగా దాచిన కబుర్ల కట్టింగ్స్ అన్నీ తెచ్చి "జాగ్రత్త సుమండీ! బహు జాగ్రత్త సుమండీ! వేరే కాపీలు కూడా లేవు నాదగ్గర" అంటూ ఆయన గారి చేతుల్లో ఉంచేను

"మరి మీ పాపగారి పేరేంటో సెలవిచ్చేరు గాదు" అన్నాడాయన

"పాపకింకా పేరు పెట్టలేదు అయినా, దాందేముంది లెండి ఇప్పటి కిప్పుడే దమ్మిడీ ఖర్చులేకుండా నామకరణ మహోత్సవం జరిపేద్దాం " అంటూండగానే మా పాప ఓ పుస్తకాన్ని రెండు చేతుల్తోనూ ఖతంచేస్తూవచ్చి ఆ ముక్కల్ని నా చేతుల్లో ఉంచింది "ఈ చెత్తబుక్కును బుట్టలో

పారెయ్ నాన్నా" అన్నట్లు

"ఇప్పుడందరూ అసలు పేర్లతోనే రాసి పారేస్తున్నారు గదా! అందుకని మనం క్రొత్తరకం పేరు, ఆకర్షణీయంగా ఉండే పేరు పెడితే బాగుంటుందండీ!" అని నసిగేడు పబ్లిషరు

మా పాపగారి గుండు చూడగానే నాకు వెంటనే అయిడియా వచ్చేసింది 'గుండు శ్రీ' అని పెడితే పోలా! క్రొత్తగా ఉంది కూడా అన్నాన్నేను

పబ్లిషరుగారు ఎగిరి గంతేసేరు "ప్రఖ్యాత రచయిత్రి గుండుశ్రీ గారు నాలుగేళ్ళుగా ఫలానా 'జ్యోతి' లో సీరియల్‌గా రాస్తున్న అద్భుత నవల 'కబుర్లు' చదివి ఆనందించండి ఫలానా తేదీలోగా ఒకేసారి రెండు కాపీలు కొన్నవారికి గుండుశ్రీగారి సంతకంగల ఫొటో ఉచితం అని అడ్వర్టయిజుమెంట్లు వేసేద్దాం" అంటూ ఆనందించేడు ఆనందించిజేబులో రెడిగా ఉన్న సిగరెట్ పాకెట్ ఒహటి అడ్వాన్సిచ్చి, కబుర్లు కట్టింగ్స్ చంకనేసుకుని ప్రెస్సుకి పరుగెత్తేడు

నేనున్నూ మా గుండుశ్రీ గుండును మూడు ముద్దులు పెట్టుకుని రాబోయే రిక్షాడు సిగరెట్ల కోసం ఎదురుచూడ సాగేను

ఆ మర్నాటి సాయంత్రానికల్లా రిక్షా వచ్చేసింది అయితే రిక్షాలో సిగరెట్ ప్యాకెట్లకు బదులు మా పబ్లిషన్‌తోపాటు 'కబుర్లు' అచ్చేసే ప్రెస్ ఓనరుగారున్నారు

"క్షమించాలి,గుండుశ్రీగారూ"అంటూ దిగీ దిగగానే నాకో నమస్కారం పెట్టి ప్రారంభించబోయేడుఓనరుగారు

"గుండుశ్రీగారు వారు నేనుగాదు" అంటూ అప్పుడే మరో పుస్తకాన్ని ఖతంచేస్తున్న పాపకేసి చూపించేను

ఓనరుగారు దఢాలున వెళ్ళి గుండుశ్రీ గారి ముందు మోకరిల్లేరు "అమ్మా! ఓ ప్రఖ్యాత సీరియల్ రచయిత్రి గుండుశ్రీ గారూ! నేనూ మీ అంత గొప్పవాళ్ళు కాకున్నా గుండులేని పిల్లలు గలవాడినే నన్ను జైలుకు పంపటం ధర్మంగాదు తమ సీరియల్‌లో కొన్ని ఛాప్టర్లు తీసేసి నన్ను రక్షించండి, ఇంకో ప్రెస్‌లో వేసుకుంటాం లెమ్మని మూడొందల పేజీల పుస్తకం ప్రింటింగ్ బేరం చెడగొట్టకండి" అని కన్నీళ్ళు పెట్టుకు ప్రార్థించేడు

గుండుశ్రీగారు నిర్లిప్తంగా అప్పుడే ఖతంచేసిన తాజా నవల ముక్కల్నాయన చేతుల్లో ఉంచేరు

నే నాయన్ను లేవదిసి కన్నీళ్ళు తుడిచి కాఫీ ఇచ్చి ఓదార్చి సంగతేమిటని ప్రశ్నించాను

"రోజులు బాగాలేవు గుండుశ్రీ పాదరుగారూ! మీ సీరియల్ కబుర్లులో చాలా అబ్జక్షనబుల్ సరుకుందండీ! అదలాగే అచ్చేస్తే రాసిన మీరూ అచ్చేసిన నేనూ, అమ్మిన ఈయనా జైలుకుపోవటం ఖాయం!" అన్నాడాయన

"మరీ అంత భయపడితే ఎలాగండీ! కబుర్లు ఉత్తకబుర్లే తప్ప అందులో మరేంలేదని గొప్ప గొప్ప విమర్శకులమనుకునేవారు కొందరిప్పటికే సర్టిఫికేట్లిచ్చి ఉన్నారు కావాలంటే అడిగినవాళ్ళకవి చూపించండి, ఇస్తాను" అన్నా

న్నేను

ఈసారి పబ్లిషర్‌గారు జోక్యం చేసుకున్నారు "అంత తేలిగ్గా కొట్టేయకండి సార్! వెనకటికి చైనాలో ఎవడో ఒకాయన ఇలాగే 'పిచ్చివాళ్ళ సంఘం' అనే పేర ఓ రచయితల సంస్థ స్థాపించి ఎమర్జన్సీలో కూడా ఏలినవారిని మోసం చేసేట్ట మన ఏలినవారు అంత దద్దమ్మ లేంకారు కబుర్లేగా అని చూస్తూ ఊరుకోరు పోనీ! ఈ పుస్తకం తర్వాత తీరిగ్గా ఎమర్జన్సీపోయాక వేద్దాంగానీ, ప్రస్తుతానికో నవల అర్జంటుగా రాసివ్వ గూడదూ" అని నసిగేడు

కాస్సేపాగి "చూడండీ! ఇక్కడ "ఈ గగిప్రి భారతాన్నుద్ధరించేందుకుగానూ మన అదృష్టంకొద్దీ అవతరించిన అపరకల్క్యవతారమే శ్రీమతి ఇందిరాగాంధీ" అని ఆమధ్య ఓ కవిగారు సెలవిచ్చిన పంచరత్నాలకు బ్లాక్‌మనీ దండిగా ఉన్న దేశభక్తులెవరేనా అక్షర లక్షలివ్వటం భావ్యం" అని రాశారు ఇలాంటివి కబుర్లలో చాలా ఉన్నాయి ఉత్త పుణ్యానికి మనందరం జైలుకు పోవటం ఎందుగ్గానీ ఈలాంటి మాటల్ని సెన్సార్ చేసేసి అచ్చేస్తే పోలా!" అని బెదురుతూ సలహా ఇచ్చేడు

"ఆలెక్కన కబుర్లలో కనీసం సగం ఖతం చేసేయాల్సొస్తుందే! ఎలాగా?" అన్నాన్నేను

"బాబ్బాబు! మీరలా అంటే ఎలా? మహాత్మాగాంధీగారు స్థాపించిన నవజీవన్ ప్రెస్‌కే దిక్కులేకుండా ఉంది అక్కడేదో అభ్యంతరకర గ్రంథం అచ్చేసి పెట్టేరని పోలీసులు దాడిచేసి సీలువేసేరు ఆ లెక్కన మా గతేంటి?" అని ప్రెస్సు ఓనరుగారు మళ్ళీ కన్నీళ్ళు పెట్టుకోబోయేరు

నా బుర్ర పనిచేయటం మానేసింది

పబ్లిషర్‌గారు జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసేరు

"సరే! బ్లాక్‌మనీ దండిగా ఉన్న దేశభక్తులనేది తీసేసి 'డబ్బున్న దేశభక్తులెవరేనా' అని వేసేస్తే పోలా!" అన్నాన్నేను

"రక్షించారు!" అంటూ ఆనందంగా రిక్షా ఎక్కి అడావిడిగా ప్రెస్సుకు పరుగెత్తేరు వారిద్దరూ

ఆ తర్వాతేమయిందో తెలుసుకోవాలనుంటే ఆ పుస్తకం చదవాల్సిందే! □

ఎన్నికలు-మహిళల ప్రాతినిధ్యం

దేశంలో ఇటీవల ఎన్నికలు జరిగాయి యీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత స్త్రీలు ఎంత మంది ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు? ఏ పార్టీ ఎన్ని సీట్లను కేటాయించింది అనే ప్రశ్నలు చర్చనీయాంశాలుగా వున్నాయి

పార్లమెంటు ఎన్నికలను బట్టి చూస్తే యీ క్రింది విధంగా స్త్రీలకు ఎంత ప్రాతినిధ్యం వచ్చిందో బోధపడుతుంది

మనదేశ జనాభా 60 కోట్లు

ఓటింగు అర్హత వున్నవారు దేశంలో	—	32 కోట్లు
ఓట్లు వేసినవారు దేశంలో	—	20 కోట్లు
ఓటు వేసిన స్త్రీలు	—	$10\frac{1}{2}$ కోట్లు
ఓటు వేసిన పురుషులు	—	$9\frac{1}{2}$ కోట్లు

అంటే సగభాగం కంటే ఎక్కువగానే స్త్రీ ఓటర్లు వున్నారు

లోగడ	1952లో	పార్లమెంటులో	14 మంది స్త్రీలు
	1962లో	..	35 మంది ..
	1972లో	..	24 మంది .
	1977లో	542 సీట్లలో	18 మంది ..

రానురాను తగ్గిపోయింది మహిళాప్రాతినిధ్యం

అంటే 1977లో—$10\frac{1}{2}$ కోట్ల స్త్రీ ఓటర్లకి 18 మంది ప్రతినిధులుంటే—60 లక్షలు మందికి ఒక ప్రతినిధి అన్నమాట పురుషులకి $9\frac{1}{2}$ కోట్లమందికి 521 మంది ప్రతినిధులు పార్లమెంటులో అంటే 2 లక్షల మందికి 1 ప్రతినిధి పార్లమెంటులో వున్నారు ఆలోచించండి

—పి సమత

జ్యోతి

దీపావళి ప్రత్యేక సంచిక 1977

ఎప్పటిలానే జ్యోతి దీపావళి ప్రత్యేకసంచిక వెలువరిస్తుంది దీపావళి ప్రత్యేకసంచికలో ప్రచురణార్థం కథలూ, కవితలూ, కార్టూన్లూ, వ్యాసాలూ పంపదలచుకున్నవారు రచనలు పంపేకవర్లపై 'దీపావళి ప్రత్యేక సంచిక కోసం' అని స్పష్టంగా వ్రాసి పంపగోరుచున్నాము దీపావళి ప్రత్యేక సంచిక కోసం పంపే రచనలలో ప్రత్యేక సంచికలో ప్రచురణకు తీసుకోగా మిగిలిన వాటిలో ప్రచురణార్హమైన వాటిని జ్యోతిలో సాధారణ ప్రచురణకు తీసుకొనే హక్కు జ్యోతికుంటుంది

రచయితలు కార్టూనిస్టులు సహకరించగోరుచున్నాము —ఎడిటర్

జ్యోతి నవలలపోటీ వివరాలు: 7వ పేజీలో

జ్యోతిపై విమర్శనా సమీక్షలలో బహుమతులు
పొందిన పాఠకుల పేర్లు 'తొలిమాట'లో

కథా రచయితలకు రచయిత్రులకూ ఆకర్షణీయమైన ప్రత్యేక పథకం

జ్యోతిలో ప్రచురితమయిన 'కథ'లలో ప్రతినెలా రెండు ఉత్తమ కథల నెన్నికచేసి, జ్యోతి, మామూలుగా యిస్తున్న పారితోషికం కాక అదనంగా ఆ రెండు కథలకూ ఒక్కో కథకూ రు 75/- చొప్పున ప్రత్యేక పారితోషికం అందిస్తోంది జ్యోతి

అంతేకాదు—అలా ప్రత్యేక బహుమతి పొందిన కథలలో మూడింటికి—సంవత్సరాంతాన—జ్యోతి సంవత్సర బహుమతుల క్రింద (మొత్తం 12 నెలలలో ప్రత్యేక పారితోషికం పొందిన 24 కథలలో)

ఉత్తమ కథకు రూ 500/-, ద్వితీయ ఉత్తమ కథకు రూ. 250/-, తృతీయ ఉత్తమ కథకు రూ 116/- ప్రత్యేక బహుమతులు అందజేస్తుంది జ్యోతి

జ్యోతిలోని ఉత్తమ కథల ఎన్నిక జ్యోతి సంపాదక శాఖ కాకుండా, అయిదుగురు ప్రముఖ రచయితలతో కూడిన ఒక కమిటీ చేస్తుంది

ఈ పథకం ఏప్రియల్ 1977 సంచిక నుంచీ ప్రారంభించబడింది

జూలై '77 సంచికలో ప్రత్యేక పారితోషికం
పొందిన కథలు

'ఈతరం అమ్మాయి—రచన. ఐ వి యస్ అచ్యుతవల్లి
జాలి ఖరీదు —రచన శీలా సుభద్రాదేవి

లాడుకొన్నాక పిల్లకేవ(నిపించిందో కాని, డాక్టరమ్మకి మాత్రం ఫోర్సెప్స్ వెయ్యాలని పించింది కాని ఫోర్సెప్స్ ఫొటోలో చూడ్డవే(తప్ప ఏ బ్లేడు ఎలా పట్టుకోవాలో తెలీదే అంచేత యీసారి పిల్ల తొంగిచూసినప్పుడు దాని పీలక పట్టుకొని లాగడానికే నిశ్చయించుకుందావిడ అప్పటికే నర్సులు భయపడుతూనే "యింకాస్సేపు చూద్దాం మేడమ్" అన్నారు

"నాన్సెన్స్ నర్సులా నాకు చెప్పేది" అన్నట్టోసారి చూసి పిల్లని పీలకపట్టుకొని లాగడం ప్రారంభించింది

పిల్లకీ డాక్టరుకీ మధ్య టగ్ఆఫ్ వార్ హోరాహోరీగా సాగింది

చివరికి డాక్టరమ్మే గెలిచింది

పిల్ల తలమీద మాత్రం గుమ్మడికాయంత బొప్పి కట్టింది మరోసారి

ఒకావిడకి పిల్ల తలమాత్రం బయటికి వచ్చి మిగిలినది రానంది అప్పుడుకూడ డాక్టరమ్మగారు ఆ పిల్ల పీక పట్టుకొని గుంజగా గుంజగా పిల్ల రాప్నని వచ్చేసింది ఆ గుంజడంలో పిల్లకి ప్రాణం, డాక్టరమ్మకి ఓపిక పోయేయి

యిలా వరసగా పిల్లలు బలై పోవడం చూసి అక్కడి నర్సులకి భయం వేసింది అప్పటినుంచి మామూలు పురుళ్ళన్నీ నర్సులే కానిచ్చేస్తున్నారు కొంచెం అటు, ఇటు అయితే జగన్నాథం చెయ్యి చేసుకుంటాడు

యిదీ అతని హాస్పిటల్ వాతావరణం

2

ఆవేళ జగన్నాథం ఒ పి లో వున్నాడు

ఆడవాళ్ళ అరుపుల్తో చంటిపిల్లల ఏడుపుల్తో రణరంగంలా వుంది

"ఏం(వి(టమ్మా నీ బాధ?"

"ఊ!!!!" ఓ మూడు నిలువుల నిట్టూర్పు

"తరవాత నిట్టూర్చుదువుకాని ముందు జబ్బేవి(టో చెప్పు "

"ఒకటే(వి(టండి గుండెల్లో పోటు కాళ్ళుపీకు రెండడుగులు వేస్తే ఆయాసం, కడుపులో నొప్పి, తలనొప్పి " ఆవిడ చెప్తూనే వుంది

జగన్నాథం చకచక ఒక కాయితంమీద ఏదో రాసి చెయ్యి టేబిలుమీదకు చాపి, అందిన టాబ్లెట్లు ఓ అరడజను తీసి "చూడమ్మా యివి పూటకి ఒకటి చొప్పున రోజుకి రెండుసార్లు రెండ్రోజులు వేసుకో అదే తగ్గిపోతుంది భయపడాల్సిన జబ్బేం లేదు" నాలుగు టాబ్లెట్లు ఆవిడకిచ్చి రెండు మళ్ళీ ఓ అట్టపెట్టెలోకి విసిరేసేడు నీకు ఒళ్ళంతా దబ్బే కాని జబ్బు లేదనుకుంటూ

ఆవిడకి చేతులకి మణికట్టు మొదలు మోచేతివరకు బంగారం గాజులున్నాయి మెడనుంచి భుజంవరకు రకరకాల గొలుసులున్నాయి ఆవిడ్ని అ పళంగా ఎత్తుకెళ్ళి అమ్మేస్తే అరవై కిలోల బంగారం నూరు కిలోల మాంసం వస్తాయి

తనకేదో పెద్ద జబ్బు వుందంటారని వచ్చిన ఆవిడకి ఆశాభంగం కలిగినా ఏదో జబ్బు వున్నందుకావిడ సంతోషించింది వెళ్ళబోయిన ఆవిడ మళ్ళీ ఏదో జ్ఞాపకం వచ్చి "అన్నం తినమంటారా?" అంది "తినొద్దు" అంటాడన్న ఆశతో

"అన్నీ తినొచ్చు" అని "మనుషుల్ని తప్ప" అనబోయి మానేశేడు

ఆవిడ మళ్ళీ ఏదో అడగబోయేటంతలో జగన్నాధం రెండుసార్లు బెల్ నొక్కగానే మరో పేషెంటు రావడంవల్ల బైటికి వెళ్ళక తప్పలేదు

"ఏవిఁటమ్మా నీ బాధ?"

ఆవిడ జాలిగా చూపింది

జగన్నాధం తలొంచుకొని ఏదో రాసుకుంటున్నందువల్ల ఆవిడ జాలిమాపు అతని క్కనిపించలేదు

"ఏఁవిఁటి తల్లీ నీ బాధ?"

"రాత్రిపూట ఒకటే బాధండి మరండి అరికాళ్ళ మంట, గుండెల్లో మంట కడుపులో మంట, కళ్ళు మంట "

"నీ ఒంట్లో అగ్నిపర్వతం వుందేఁవిఁటి తల్లీ" అనుకున్నాడు జగన్నాధం సాధారణంగా కొంచెం అటు ఇటుగా ఆడవాళ్ళకొచ్చే జబ్బులన్నీ ఒకటే వాటన్నిటికీ ఒకటే మందు ఓ పేజీ సానుభూతి, ఓ నిద్రమాత్ర

"ఏం పరవాలేదమ్మా యీ మాత్ర పడుకోబోయేటప్పుడు వేసుకొని పడుకో రేపుకూడా వుంటే యింకోటి వేసుకో" అని కుడిచేత్తో రాసుకుంటూనే ఎడంచేత్తో అందిన టాబ్లెట్లు రెండు తీసి యిచ్చేడు

ఆవిడ ఆశ్చర్యపోయింది ఇన్ని జబ్బులకి ఒక్క మాత్రా?

ఆవిడ వెళ్ళగానే యిందాకటి ఆవిడ తలుపు తోసుకొని మళ్ళీ వచ్చింది "డాక్టరుగారూ యిందాక చెప్పడం మర్చిపోయేను ఆవిడలాగే నాకూ ఒకటే అరికాళ్ళ మంటలండి" అంటూ మళ్ళీ స్టూలుమీద కూర్చోబోయింది

జగన్నాధం అరికాలిమంట నెత్తికెక్కింది


"చూడమ్మా యిందాక యిచ్చిన మాత్రలకి అరికాళ్ళ మంటకూడా తగ్గుతుంది" అన్నాడు

ఆవిడ తరవాత వచ్చినవాడు ఒక ముసలతను ఎముకలు తీసి తూస్తే ఏడు పౌన్లుంటాడు కేవలం ఎముక తొక్కతో అతనొక ఎండిపోయిన చెట్టులాగున్నాడు అతని చర్మంకూడా చెట్టు బెరడులాగా వుంది అతను వస్తూనే బల్ల ఎక్కి పడుకున్నాడు తనని ఎగ్జామిన్ చెయ్యక తప్పదన్నట్టు

"ఎక్కడ నొప్పి?"

"కడుపునొప్పి బాబూ కిరకిరలాడిపోతున్నాను "

అంతవరకు అలవాటుగా కడుపునొక్కి చూస్తున్న జగన్నాధానికి అకస్మాత్తుగా



తట్టింది యింతవరకు స్టెత్ పెట్టలేదని

పేషెంటు ఏదైనా క్షమిస్తాడు కాని స్టెత్ పెట్టని డాక్టర్ని మాత్రంకాదు

"నొప్పి అన్నం తినకముందు వస్తుందా? తిన్నాక వస్తుందా?"

"డాక్టరు ధర్మారావుగా రొచ్చేరండి" అంటూ వచ్చేడు కాంపౌండరు

"లోపలికి రమ్మను" అని సమాధానం చెప్పి "నొప్పి అన్నం తిన్నాక వస్తుందా? తినకముందా?" మళ్ళీ అడిగేడు

"అన్నం తిని నాల్రోజులైందండి "

"చూడు బాబూ, నీక్కావల్సింది మందుకాదు, అన్నం "

"అంచేతేనండి తవఁరికాడి కొచ్చేను తవఁరు నన్ను ఆసుపత్రిర్లో సేర్చుకొని అన్నం పెట్టించండి "

"జబ్బుతో చేర్చుకున్నవాళ్ళకే అన్నం లేదు నీ కెక్కడిది? పో పోయి ఎలాగో యింత అన్నం తిను" అంటూ కుర్చీమీద కూర్చున్నాడు అప్పటికే డాక్టరు ధర్మారావు వచ్చి కూర్చుని వున్నాడు అతను ఒకప్పుడు గవర్నమెంటు సర్వీసుచేసి, రిజైన్‌చేసి, పక్కనేవున్న పల్లెటూర్లో ప్రైవేటు ప్రాక్టీసు పెట్టేడు

"బాబూ! కనికరించండి దిక్కులేనోడ్ని ముసిలోడ్ని దరమరాజులాటోరు పిడికెడు అన్నం పెట్టించండి" అని ఏడుస్తూ జగన్నాధం కాళ్ళు పట్టుకున్నాడు ఆ ముసలాడు

జగన్నాధాని కిదంతా అక్వర్డుగా వుంది "లేవయ్యా లే, లే" అంటూ కాళ్ళు వెనక్కి లాక్కుని, జేబులు తడువుఁకున్నాడు పోనీ వాడికేమైనా ఇవ్వగలనేమోనని

నెహ్రూ కెన్నెడి మెమోరియల్ అప్పర్ ప్రైమరీ స్కూలు

రా మ న గ ర ం,

విజయవాడ - 3


★

ఉత్తమ శిక్షణ, విద్యాబోధన, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించుచున్న ఉన్నత విద్యాకేంద్రము.

7 వ తరగతి పరీక్షలందు నూటికినూరు శాతము ఉత్తీర్ణులగుచున్న ఉన్నత విద్యాలయము.

నృత్యము చిత్ర లేఖనము, సంగీతము మొదలగు లలిత కళలు నేర్పబడు విద్యా పీఠము.

★



ఒక సిగరెట్టుపెట్టె, అగ్గిపెట్టె మొన్నటి సినిమాటిక్కెట్టు ముక్కలు, సగం తిన్న వక్కపొడి పొట్లం దొరికేయి ఇవేఁవీ వాడికి అన్నం పెట్టవు

ధర్మారావుకి ఇలాంటివి కొత్తకావు పైగా అతను ఇలాంటివాటికి చలించేటంత సెన్సిటివ్ కాడు పరిస్థితుల కనుగుణంగా పోయే రకం అంచేత అతను "చేర్చుకో లేవఁని చెపుతూవుంటే నీక్కాదూ పో పోయి ఏవైఁనా తిను నువ్వు రావాల్సింది ఆసుపత్రిక్కాదు అన్నదాన సత్రానికి" అని వాడికో రూపాయి యిచ్చి పంపేసి జగన్నాధంవేపు తిరిగి "నువ్వు మరీ ఇంత సెన్సిటివైతే ఎలా బ్రదర్? ఇలాంటి వాటికి అలవాటు పడాలి అంతే తెల్లారి లేస్తే ఇలాంటివాళ్ళు ఎందర్నో చూస్తాం; మనం చెయ్యగలిగిందేంలేదు జాలిపడ్డం తప్ప కాని జాలితో కడుపు నిండుతుందా? నిండదు ముందు వాడిమీద జాలిపడతాం ఆ తరవాత వాడికేం చెయ్యలేని మనమీద మనం జాలిపడతాం సెల్ఫ్‌పిటీ చాలా ప్రమాదం అంతమాత్రాన జాలి వుండకూడదని చెప్పేటంత దుర్మార్గుడిని అనుకోకు కాకపోతే కాస్త మనసుని రఫ్‌గా చేసుకోవాలి అంతే " అంటూ హితోపదేశంచేసి "అవునుగాని, యింత రష్‌గా వున్నా నువ్వొక్కడివే చేసుకుంటున్నావు మీ కొలీగ్ ఏమైంది?" అన్నాడు

"తెలీనట్టు అడుగుతావేం?" నీరసంగా నవ్వేడు జగన్నాధం

"తెలిస్తే అడక్కూడదా? నే నడిగేది ఆవిడేమైందని కాదు నువ్వెందుకు ఊరుకుంటున్నావూ అని సాగుతే సాగినంత సుఖం లేదని ఆవిడగారు టింగురంగా అంటూ కూర్చోవడం ఏవిఁటి? నువ్వు ఇద్దరి చాకిరీ చెయ్యడవేఁవిఁటి?"

"పోన్లెద్దూ "

"ఎందుకా వేదాంతం? నీ మెత్తదనవేఁ దీనికంతటికీ కారణం అయినా డిగ్రీ ఉద్యోగం అప్పనంగా వచ్చేయి కదా కనీసం పనన్నా కష్టపడి నేర్చుకోకూడదూ? జీతం పుచ్చుకుంటోంది కదా?"

"టాపిక్ మార్చు నీ ప్రాక్టీసెలా వుంది? ఉండు ఈ పేషెంట్లని గబగబా పంపించేసి వచ్చేస్తాను" అంటూ మిగతా పేషెంట్లని చూడ్డం ప్రారంభించేడు

ధర్మారావు రాక మినహా అతని రోజూ రొటీన్లో పెద్ద మార్పేవీఁ వుండదు

ఈ హాస్పిటల్, యీ వైద్యం ఇవన్నీ తల్చుకుంటే ఆవేళ అతని మనస్సేం బాగులేదు నిజం చెప్పాలంటే ఆవేళేకాదు, ఏ వేళా బావుండడం మానేసింది

తను చదువుకునే రోజుల్లో ఆశించిం దేఁవిఁటి?

అనుకున్న దేఁవిఁటి?

జరిగింది, జరుగుతున్నది ఏఁవిఁటి?

ఇదే ఆస్పత్రిలో గనక తనింకా కొన్నేళ్ళుంటే వచ్చిన వైద్యం పూర్తిగా మర్చిపోవడం ఖాయం కనీసపు మందులైనా సప్లై చెయ్యలేనివాళ్ళు ఇంత డబ్బులు పోసి డాక్టర్లని తయారుచేసి, జీతాలిచ్చే బదులు కొన్ని ఆస్పత్రులు కాలేజీలు మూసేస్తే సరిపోదా?

డబ్బున్నవాడు ప్రైవేటు డాక్టరుదగ్గరికి పోతాడు లేనివాడు దేవుఁడిదగ్గరకు పోతాడు

వాళ్ళ ఖర్మ?

ఇక్కడేదో వాళ్ళ జబ్బులు నయం చేస్తావఁని, వైద్యం ఉచితంగా దొరుకుతుందని ఆశించి అయిదుపైసల మాత్రలకోసం అయిదుమైళ్ళు నడచి వస్తారు కాని ఆ అయిదుపైసల మాత్రకూడా యివ్వకుండా, ఇంకోచోటికి పోనీయకుండా అనవసరంగా చంపేస్తున్నాం

ఇది ప్రజాసేవా?

ప్రజాద్రోహమా?


ఎవరికీ సాయం చెయ్యలేని యీ చదువులు ఉద్యోగాలు ఎందుకు? ఏది లేకపోయినా ఫరవాలేదు కాని జాబ్ సాటిస్‌ఫేక్షను లేకపోతే మనసుకి సుఖంవుండదు

"ఇంటిదగ్గర ప్రాక్టీసు చెయ్యకూడదూ?" అంటుంది జానకి ఆవిడకేం తెలుసు తన కష్టనష్టాలు? ఆస్పత్రిలో వున్న మందులన్నీ (అవేఁవిఁటో ఆ దేవుఁడికే తెలియాలి) పట్టుకుపోయి ఇంటిదగ్గర అమ్ముకుంటున్నాడంటారు ఇంటిదగ్గర డబ్బిస్తే గాని ఆస్పత్రిలో చూడడంటారు మంచాలు అమ్ముతున్నాడంటారు డబ్బు ఎక్కువిస్తే బాగా చూస్తాడనీ తక్కువిస్తే ఓ మోస్తరుగా చూస్తాడనీ అంటారు నిజానికి వాళ్ళ తప్పులేదు అలాంటివాళ్ళు లేరనికాదు కాని తను అలాంటి ముష్టిపన్లు చెయ్యలేడు ఆ వెధవ మాటలు పడలేడు

అంతే (సశేషం)

ప్రతీకారం

యర్రంశెట్టి శాయి



"లంచ్‌కి కూడా వెళ్ళకుండా టైప్ చేస్తున్నారేమిటి?" చంద్రా అడిగాడామెను నవ్వుతూ

అరుణ ఉలిక్కిపడింది టైప్‌చేయడం ఆపి అతని వంక ఆశ్చర్యంగా చూపింది సందేహం లేదు అతను తనతోనే మాట్లాడుతూంట ఏం జవాబు చెప్పాలో తెలీడంలేదామెకి ఇంతవరకూ తనతో ఇంత ఆదరంగానూ ఇంత అభిమానంతోనూ మాట్లాడిన వారే లేరు అసలు తనతో సరిగ్గా మాట్లాడిందెవరని? ఆడ గుమాస్తాలతో సహా అందరూ తనని మృగాన్ని చూపినట్లు చూడ్డమే అక్కడికి అంద విహీనురాలిగా పుట్టడం తన తప్పయినట్లు! కావాలనే ఈ అవతారం దాల్చినట్లు మరిప్పుడీ చంద్రం అనే అతను మిగతా వారిలా ప్రవర్తించక ఇంతటి ఆదరాభిమానాలు కురిపించడం ఎందుకనో? అతనీ ఆఫీసుకి ట్రాన్స్‌ఫర్‌లో వచ్చి వారం రోజులు కూడా కాలేదింకా వచ్చిందగ్గర్నుంచీ గమనిస్తోనే వుంది తను అందరితోనూ కలివిడిగా, సరదాగా వుంటున్నాడు. జానకి భారతీ సుధ అప్పుడే అతనిమీద కన్ను వేసినట్లు

తనకి అనుమానం వాళ్ళకి తనలాగానే యింకా వివాహం కాలేదు కానీ తనలాగా అంద విహీనులు కాదు అంచేత ఆఫీసు లోని మొగ గుమాస్తాలందరూ ఆఖరికి ఆఫీసరుతోసహా - వాళ్ళతో తేనెలొలికేలా మాట్లాడతారు కబుర్లుచెప్తారు జోకులేస్తారు నవ్వుతారు , నవ్విస్తారు ఆఫీసొదిలాక వంతుల ప్రకారంహోటళ్ళకు తీసుకెళ్తారు కానీ అదే తన దగ్గరకొచ్చేసరికి మొహం తిప్పుకొంటారు ఎంతో అవసరంవుంటేనే గాని మాట్లాడరు అప్పుడు కూడా ఎంత త్వరగా వదిలించుకొంటామా అని చూస్తూంటారు తన వెనుక పిల్లికూతలు వేస్తుంటారు తనమీద జోకులు వేసు కొంటూంటారు ఆఫీసరుకూడా అంతే! తననసలు ఏ కాగితం గురించీ పిలవడు డిక్టేషన్ చెప్పడు ఒకవేళ తనే మరే దయినా విషయంలో వెళ్తే "వెళ్ళి హెడ్ క్లర్కుతో మాట్లాడు" అన్జెప్పి బయట గ్గెంటేసినంత పన్జేస్తాడు ఇంత కాలానికి ఇంత మందికి విరుద్ధంగా చంద్రం ఒకడు కనిపించాడు తనకి అతను తనతోకూడా మనస్ఫూర్తిగా మాట్లాడుతున్నాడు తనను చూసి నవ్వటం లేదు. హేళన చేయటం లేదు అయినా తనతనివి పట్టించుకో లేదు నమ్మలేదు ఇవాళ కాపోతే రేపయినా అతనూ అందరిలానే మారిపోతాడనీ, తనను అవమానించే కార్యక్రమాల్లో పాల్గొంటాడనీ అనుమానం

"అబ్బే నేను లంచ్‌కి వెళ్ళటం అలవాటు లేదు " తడబడుతూ జవా బిచ్చింది అరుణ

అతను గట్టిగా నవ్వాడు

"భలేవారే! లంచ్‌కి అలవాటేమిటి? కాసేపు విశ్రాంతి కూడా అవసరం అందరి కీనూ! పదండి" చిరునవ్వుతో అన్నా డతను

అరుణ ఆనందంతో ఉక్కిరిబిక్కి రయింది తను కలకంటోందా, లేక ఈ మాటలన్నీ నిజంగానే వింటోందా? అంద మైన జానకి, భారతి వుండగా ఇతను తన మీద శ్రద్ధ చూపుతున్నాడేమిటి? అతని లాంటి అందగాడు కోరాలేగానీ వాళ్ళిద్దరూ ఎగిరి గంతేసి వప్పుకుంటారు మరి యితను


ఓ సారి అతనివంక చూసింది అరుణ అతని పెదాల మీద చిరునవ్వు అలానే వుంది అతని కళ్ళు అలాగేసూటిగా నిష్క ల్మషంగా చూస్తున్నాయ్ ఊహూ! చంద్రం తనతో పరిహాసాలాడటం లేదు మన స్ఫూర్తిగానే తనని ఆహ్వానిస్తున్నాడు

"పదండి "నెమ్మదిగా అంటూ లేచి అతని పక్కనే నడవసాగిందామె నడు స్తోంటే శరీరమంతా గాలిలో తేలిపోతు న్నట్లుంది ఓ పురుషుడి పక్క నడవడం అదే మొదటిసారి

"మీరు అలా అందరికీ అంటీ అంట నట్లు వుండిపోతే ఎలా? నలుగురితో సర దాగా కలివిడిగా వుండాలండీ!" నవ్వుతూ చెప్పుకుపోతున్నాడతను

అరుణకు మరేదే లోకం నుంచి ఆ మాటలు వినిపిస్తున్నట్లున్నాయ్

"ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని బాధిం చాలని ఏమయినా అన్నారనుకోండి. అయినా మీరు పట్టించుకోకూడదు చిరు నవ్వే వారికి సరయిన జవాబు "



అరుణ ఆశ్చర్యం మరింత ఎక్కువయింది.

అయితే యితగాడికి అన్ని విషయాలూ తెలుసన్న మాట. తనని అందరూ హింసిస్తోన్న విషయం కనిపెట్టాడన్న మాట!

కాంటీన్‌లో అందరి కళ్ళు తామిద్దరి వేపే కేంద్రీకరింపబడి వుండటం గమనించింది అరుణ. అందరి నోళ్ళూ మూతబడిపోయినయ్. అందరూ నిశ్శబ్దంగా చూడసాగారు.

"రండి! ఇలా కూర్చుందాం!" ఖాళీగా వున్న ఓ టేబుల్ దగ్గర కూర్చుంటూ అన్నాడతను.

అరుణ అతని కెదురుగ్గా కూర్చుంది. ఇద్దరికీ కాఫీ తెప్పించాడతను.

"ఎంతకాల మయింది, మీరీ ఉద్యోగంలో కొచ్చి?" అడిగాడతను కాఫీ తాగుతూ.

"రెండేళ్ళు ...అంటే అంతకుముందు ఓచోట టెంపరరీగా రెండేళ్ళు చేశాను లెండి ..."

అతనూ తన విషయాలు చెప్పాడు.

"నేను జాయినయికూడా రెండేళ్ళు దాటుతుంది లెండి. అసలు మా వూరు ఇదే! అక్కడినుంచి ఇక్కడికి ట్రాన్స్‌ఫర్‌లో రావడానికి బ్రహ్మ ప్రయత్నం చేయాల్సి వచ్చిందనుకోండి. మావాళ్ళంతా ఇక్కడే ఉన్నారు. మా అమ్మా, నాన్నా, తమ్ముడూ, చెల్లాయ్—మరి నేనొక్కడినీ అక్కడెందుకు?...."

అరుణ తన్మయత్వంతో వింటోందతని మాటలు.

ఎవరో ఆత్మీయుల్తో మాట్లాడుతున్నట్లు ఉన్నయ్యాతని మాటలు. అతని

కాస్త దాహం దయచేయండి, బాబూ

ఎండలు మండిపోతున్నాయి. పెదవులు ఎండిపోతున్నాయి. —మనుషులకు—ఇది సహజమే.

వానలు రాష్ట్రంలో కురుస్తున్నాయి. కాని కొన్నిచోట్ల విపరీతమైన దాహం వేస్తున్నది—పొలాలకు యిది అసహజం.

ఏటేటా ఎన్నో వందల కోట్లు సేద్యపు నీటిపారుదల ప్రాజెక్టుల మీద ఖర్చు పెడుతున్నాం. ఈ యేటి వార్షిక ప్రణాళికలో యీ రంగానికి రు. 107.17 కోట్లు కేటాయించారు. అయినా యింకా ఎన్నో ప్రాంతాలకు నీటిపారుదల సౌకర్యం లేదు.

రెండు నెలల క్రితం వెంకటస్వామికి ఎకరన్నర మిగులు భూమి పట్టా యిచ్చారు. అది అనావృష్టి ప్రాంతం. ప్రాజెక్టులు అతనికి అందవు. వేరే నీటి వనరుల్లేవు.

ఆ ప్రాంతంలో యిప్పుడు గొట్టపుబావి త్రవ్విస్తున్నారు. భూగర్భ జలాలను వెలికి తీస్తేగాని మన పొలాల దాహం తీరదు.
అనావృష్టి ప్రాంతాల్లో యిందుకోసం ప్రత్యేక కృషి జరుగుతున్నది.

ప్రజా సౌకర్య పథకాల్లో చేయవలసింది ఎంతో వుంది. ఎంతచేసినా యింకా మిగిలే వుంటుంది. వెనుక చూపు లేకుండా పని చేసుకుంటూ పోవడమే మన పని.

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

ఇంటి విషయాలుకూడా స్వేచ్ఛగా చెప్పే స్తున్నాడు అలాగే మధ్యమధ్యలో తన గురించికూడా అడిగి తెలుసుకొంటున్నాడు

లంచ్ టైమ్ దాటిపోయిన కాసేపటి వరకూ కబుర్లలోనుంచి బయటపడలే దెవ్వరూ

"అయ్యో! మాటల్లో టైమ్ చూసుకోనే లేదు పదండి హెడ్‌క్లార్క్ మనకోసం ఎదుర్చూస్తూంటాడేమో! " నవ్వుతూ అనేసి ఆఫీస్‌వేపు నడిచాడు అరుణ అతన్ని అనుసరించింది సుధ చూసీచూడ నట్లు ఊరుకొంది కాని జానకీ, భారతీ వాడి పోయిన మొఖాల్తో తనను చూడటం గమ నించింది అరుణ ఆ క్షణంలో ఆమెకి అపరిమితమయిన ఆనందం కలిగింది ఆ సాయంత్రం ఆఫీసునుంచి బయటపడే సమయానికి మళ్ళీ కలుసుకొన్నాడతను

"మీ ఇల్లెక్కడ అరుణగారూ?"

చెప్పింది అరుణ

"ఓహో ఊరి బయటన్న మాట పదండి! సగందూరం నేను మీకు కంపెనీ ఇస్తాను మా ఇంటికి అటునుంచికూడా వెళ్ళవచ్చు "

అరుణ చకితురాలయింది

"ఏమిటితను? తను తప్పితే స్నేహానికి మరెవరూ నచ్చలేదా అతనికి" అనుకొంది ఆనందంగా

ఆమెతోపాటు కొంచెం దూరం నడిచి విడిపోయాడతను

ఆ రాత్రి అరుణకు చాలాసేపటివరకూ నిద్రపట్టలేదు అన్నీ చంద్రం గురించిన ఆలోచనలే కళ్ళు బలవంతంగా మూసు కొంటే అతనిరూపం ప్రత్యక్షమవుతోంది అతని మాటలు, అతని అందం, అతని చొరవ—అన్నీ మనసుకి గిలిగింతలు పెడుతున్నయ్ అతనికి తనమీద ఎందు కింత అభిమానం కలిగింది? ఈ ప్రశ్నకు జవాబు దొరకడం లేదు ఎంత ఆలోచిం చినా! నిద్రపట్టిన కొద్దిసేపూ కలలు! అతనూ తనూ అందమయిన ఓ ప్రదే శంలో కూర్చుని కబుర్లు చెప్పుకోవడం తను పరిగెడుతూంటే అతను వెంబడి పరుగెత్తి తనను పట్టుకొని కౌగలించు కోవడం


అక్కడితో మెలకువ వచ్చేసిందామెకి అప్పుడే తెల్లవారుతోంది అరుణకు ఆశ్చర్యం, భయం రెండూ కలిగినయ్ అదేమిటి, అలాంటి కల వచ్చింది అతనూ తనూ కౌగలించుకోవడ మేమిటి? కలలు మనసులోని కోరికలకు ప్రతిరూప మంటారు అదే నిజమయితే మరి తన మనసులో అలాంటి కోరిక ఉందా? ఛీ! తనేం అంతటి స్థితికి దిగజారిపోలేదు ఏదో కొద్దిసేపు అభిమానంగా మాట్లాడి నంత మాత్రాన అతన్తో అలాంటి సంబంధం ఎవరూహించుకొంటారు, అతనిక్కూడా అలాంటి ఉద్దేశం ఉంటుం దని తననుకోదు కాని మరి ఆ కలలు

ఆఫీస్ కెళ్ళేసరికి అప్పటికే అతను సీట్లో ఉన్నాడు

"హలో గుడ్‌మాణింగ్ అరుణాజీ!" నవ్వుతూ పలుకరించాడు

ఆ ఆఫీసులో అడుగెట్టాక తనను ఎవ రయినా మొదటిసారిగా విష్ చేస్తున్న రోజది

"గుడ్‌మాణింగ్ " సిగ్గుపడుతూ



అని తన సీట్లోకి నడిచింది అరుణ.

వారం రోజులు గడచిపోయినయ్.

ఆ వారం రోజుల్లోనూ అరుణకు ఎంతో సన్నిహితంగా వచ్చేశాడుచంద్రం. ఆఫీసులో స్టాఫ్ అందరూకూడా ఇప్పుడు వారిద్దరిగురించి పట్టించుకోడం మానేశారు. అయితే అప్పుడప్పుడు వారు అనుకొనే మాటలు విన్న అరుణకు మనసు చివుక్కు-మంటూండేది.

"కాకిముక్కుకి దొండపండు లాగా దీని మొఖానికి భలేవాడిని పట్టిందే ."

"అంతేరా బాబూ! అందమయిన మగాడికి అందంలేని ఆడదీ, అంద గత్తెకి కురూపి మగాడూ రాసిపెట్టి ఉంటారుట .."

ఇలాంటి మాటలెన్నో—

ఆ కాసేపూ బాధపడ్డా వెంటనే తేరుకొని వాటిని మర్చిపోడానికి ప్రయత్నించేదామె.

"ఇవాళ సాయంత్రం మీకేమయినా ప్రోగ్రాం ఉందా?" ఓ రోజు అడిగాడు చంద్రం.

"ఎందుకూ?"

"ముందు సమాధానం కావాలి .."

"ఏమీలేదు. అసలు నాకున్న వ్యాపకాలల్లా ఆఫీసూ, ఇల్లూ—అంతే" నవ్వుతూ అంది అరుణ.

"అలాగయితే సాయంత్రం అలా ఎగ్జిబిషన్ వేపు వెళ్ళొద్దాం-రాకూడదూ?" అడిగాడతను.

కొద్దిక్షణాలు ఏం చెప్పాలో తెలీలేదు అరుణకి. ఒకవేళ వప్పుకోంటే అతనికి తనమీద తేలికభావం ఏర్పడుతుందేమో! ఒకవేళ వప్పుకోకపోతే కోపం రావచ్చు.

కొంటాడు. తనంటే చులకన ఏర్పడినా ఫరవాలేదు. కానీ అతను ్రకోడానికి మాత్రం వీల్లేదు.

సరే....” అంది అరుణ.

'సాయంత్రం ఏడింటికి నేను ఎగ్జి ్ మెయిన్ గేటుదగ్గరే ఎదురూచస్తాను 'సం!” నవ్వుతూ చెప్పి వెళ్ళిపోయా ను.

ఆ సాయంత్రం త్వరగా ఇల్లు చేరు ు చాలాకాలం క్రితం కొన్న కొత్త మొదటిసారి కట్టుకొందామె. చాలా లం తర్వాత అద్దంముందు కూలబడి లాసేపు అలంకరణ చేసుకొంది. రిగ్గా ఏడయ్యేసరికల్లా ఎగ్జిబిషన్ చేరుకుం ామె.

చంద్రం తనకోసం ఎదురుచూస్తూ కనిపించాడు.


“చెప్పిన టైముకి వచ్చేశారే ...” నవ్వుతూ అన్నాడతను. అతను ధరించిన బట్టల్లో ఎంతో అందంగా, హుందాగా కనిపిస్తున్నాడతను. కొద్ది క్షణాలు అతని నుంచి దృష్టి మరల్చలేకపోయిందిఅరుణ. ఇతను తనంటే ఎందుకింత అభిమానం చూపుతున్నాడు? తన సాన్నిధ్యాన్ని ఎందుకు కోరుతున్నాడు? ఒకవేళ తనని ....ప్రేమిస్తున్నాడా?....లేక ఇదంతా కేవలం స్నేహంలాంటిదేనా? ఏవేవో నవ్వుతూ మాట్లాడుతూ నడుస్తున్నాడు చంద్రం.

అరుణ చిరునవ్వుతో వింటోన్నట్లు నటిస్తోంది కాని మనసంతా మాత్రం ఆలోచనల్తో నిండిపోయింది.

“ఉహుఁ! ఇది ఖచ్చితంగా ప్రేమే! లేకపోతే అతను తనతో ఇలా విహారాలు చేయాలని కోరుకోడు. కాని తనలాంటి అందవిహీనురాలు అతనిలాంటి అందగా డిని ఎలా ఆకర్షించిందో తెలీటంలేదు. ఇదంతా తన అదృష్టమో, లేక అతని దురదృష్టమో అయి ఉండాలి.

ఎగ్జిబిషన్ నుంచి బయటపడేసరికి రాత్రి పదయిపోయింది. ఇద్దరూ విడి పోయి ఎవరిల్లు వారు చేరుకొన్నారు. ఆ రాత్రి అరుణకు పంచరంగుల కల లొచ్చినయ్, అతనిగురించి. మర్నాడు ఆఫీసులో అరుణను చూచి అందరూ ఆశ్చర్యపోయారు. ఆమె ఎంతో చక్కని అలంకరణ చేసుకొంది. ఆమె కళ్ళు వింత కాంతితో మెరుస్తున్నయ్. ఆమె మొఖంలో ఆనందం తొణికిసలాడు తోంది. ఆమె పెదాలమీద చిరునవ్వు విరి సింది. ఆమెలోని మార్పుకి కారణ మేమిటా అని ఎంత ఆలోచించినా ఎవ్వ రికీ అర్థం కాలేదు.

కొద్ది రోజులు గడిచిపోయినయ్. అరుణ, చంద్రంల అనుబంధం మరింత గట్టిపడింది. అతని మీద మరిన్ని ఆశలు పెంచుకుందామె. కాని హఠాత్తుగా ఓ రోజు అతను తెచ్చిచ్చిన శుభలేఖ చూసి నిర్ఘాంతపోయింది. అది చంద్రం వివాహా నికి సంబంధించినది. వధువు ఎవరో కాదు. తమ సెక్షన్‌లోనే ఎప్పుడూ తలొంచుకొని పనిచేసే సుధ. ఏమిటీ ఘోరం? కబుర్లూ, కాలక్షేపం తనతోనూ, వివాహం సుధతోనా? ఎందుకిలా చేశాడు చంద్రం? సుధ అందగత్తె! కాని అలాం టప్పుడు ఆమెతోనే స్నేహంగా మసలా



ల్సింది. తనతో—మిగతా అందరిలానే ప్రవర్తించి ఉంటే సరిపోయేది. అందరిలోనూ అతనూ ఒకడని నిర్ణయించుకొని ఊరుకొనేది. తనని కలల్లో ఇంతదూరం ప్రయాణింపజేసి ఇప్పుడు ఈ చిత్రవధేమిటి? కళ్ళల్లో నిండి ప్రవహించడానికి సిద్ధంగా ఉన్న కన్నీళ్ళని తన కర్చీఫ్‌తో తుడుచుకొందామె.

"పెళ్ళికి తప్పక వస్తారు కదూ?" నవ్వుతూ అడిగాడతను.

"బహుశా రాలేనేమో! ఆరోజే మా బంధువు లింట్లో కూడా ఓ వివాహం ఉంది..." పొడిగా అందామె.

అతను వెళ్ళిపోయాడు. ఆ సాయంత్రం అతనిని కలుసుకోకుండానే ఇంటికి వెళ్ళిపోయిందామె. మర్నాడు ఆఫీసుకి రాలేదు. నెలరోజులు శెలవు పెట్టినట్లు తెలిపింది చంద్రానికి. ఇంట్లోనే కూర్చుని రాత్రింబగళ్ళు పిచ్చిదానిలా ఆలోచించసాగింది అరుణ. తను నిజంగా తెలివితక్కువది. అతను తనను ప్రేమిస్తున్నాడని అనుకోడమే తన తెలివితక్కువతనం.

కానీ అతనిలా ప్రవర్తించడం కేవలం తనను అవమానించడానికే! ఆఫీసులో ఇంక తన పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. మరింత హేళనకు గురి అవుతుంది. చాలా రోజులవరకూ మామూలు మనిషి కాలేకపోయిందామె. చంద్రాన్ని తలుచుకొంటేనే ఆమె హృదయం భగ్గున మండుతోంది. అతని మీద ప్రతీకారం తీర్చుకోవాలి. కాని ఎలా అనేదే తెలీటంలేదు. కొద్దిరోజుల తర్వాత ఆమెకు తెలిపింది. ఆ ప్రతీకారం

౦ ఉంటున్న వీధిలోనే ఓ ఇంటి ౦దు గదిలో రామారావ్ అనే పేరుతో ౦టోంది. అతను ఎన్నో రోజుల్నుంచీ ౪ని తినేసేలా చూడటంకూడా తనకు లుసు. అయితే చంద్రం గుండెల్లో ౦డటంవల్ల అతనిని పట్టించుకోలేదు ను. అతనెవరో తెలీదు. ఏదో ఆఫీసులో ఉద్యోగం చేస్తుంటాడు. ఉదయమే వెళ్ళి పోయి మళ్ళీ మధ్యాహ్నానికి గది చేరు కొంటాడు. గదిలో అతనొక్కడే. ఓసారి ఓ అమ్మాయి అతని గదిలోంచి ముసుగేసుకొని బయటకు రావడం చూసింది తను. దాన్నిబట్టి అతను చాలా నీతిమంతుడనికూడా అర్థమయింది. ఆ సాయంత్రం అటువేపు నడుస్తూ అతని గదివేపు పరీక్షగా చూసింది. సరిగ్గా ఆ సమయానికే అతనూ తనవేపు చూసి పలకరింపుగా నవ్వేడు. తనూ అప్రయత్నంగా నవ్వింది అరుణ.

"రండి! కాసేపు కూర్చుని వెళ్దురు గాని. .." చాలా పరిచయం ఉన్నవాడిలా పిలిచాడతను.

అరుణకు భయం వేసింది. తను ఇంతత్వరగా ఈ పరిచయాన్ని ఊహించ లేదు. అయినా ధైర్యం చేజిక్కించుకొని చొరవగా అతని గదిలోకి నడిచింది.

"ఇన్నాళ్ళకు మీ పరిచయభాగ్యం లభించింది. కూర్చోండి ..." కుర్చీ చూపుతూ అన్నాడు.

కుర్చీలో కూర్చుంది అరుణ.ఆమెకేం మాట్లాడ్డానికీ తోచడంలేదు.

గది తలుపులు మూసివేసి ఆమె దగ్గరగా వచ్చాడతను.

"ఇలా మౌనం వహించడం నాకు నచ్చలేదండీ .. " ఆమెమీదకు వంగి పెదాలమీద ముద్దు పెట్టుకొంటూ అన్నాడు.

అరుణ ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ మనిషింత చనువు తీసుకొంటున్నాడేమిటి? అదీగాక తను ఇతని కసలు యెలా నచ్చింది? తననింతవరకూ ఇంత దూరం తీసుకువచ్చినవారే లేరే! ఇతనికి అందంతో పనిలేదా? కేవలం శరీరమే వాంఛిస్తున్నాడా?

ఏదేమయినా అవన్నీ తన కనవసరం.

తనక్కావలసింది అతని స్నేహం. ప్రపంచానికంతటికీ తనను ప్రేమించేవాడు కూడా ఉన్నాడనీ, తనని కోరుకొనే మనిషి ఉన్నాడని చాటడమే. తనకున్న అందవిహీనత్వాన్ని కూడా ఆకర్షణగా భావించే మగాళ్ళున్నారని తెలియజేయడమే.

కొద్ది క్షణాల్లోనే అతని కౌగిట్లో ఇమిడిపోయింది అరుణ.

"మీరు ముందు నాకో విషయం చెప్పండి! నేను మీకెలా నచ్చాను? నా దగ్గర అందంలేదు. యవ్వనపు పొంగులు లేవు. మరి మీరు నన్నెందుకెన్నుకొన్నారు?"

అతను ఆశ్చర్యంగా ఆమెవంక చూశాడు.

"దీనికి జవాబు అంత ముఖ్యమా?"

"అవును! నా సంతృప్తికోసం . ."

"నా జవాబు మీకు సంతృప్తి కలిగిస్తుందో లేదో నాకు తెలీదు. ఒక విధంగా చెప్పాలంటే నాకు మీలాంటి

స్త్రీలంటేనే ఇష్టం. ఎంచేతో నాకే తెలీదు. అనాకారితనంలోనే ఓ విధమయిన ఆకర్షణ కనపడుతుంది నాకు. ఇకపోతే దీన్ని 'ప్రేమ' అంటే నేనొప్పుకోను. నా దృష్టిలో అసలు 'ప్రేమ' అనేది లేదు. అదో బూటకపు పదం. వయసులోని స్త్రీ పురుషులమధ్య కలిగేది కేవలం కోరిక. అంటే కామం! అంతే! . ."

అరుణ సంతృప్తిగా విట్టూర్చింది.

"నన్ను మీకు సమర్పించుకోడానికి నేనుసిద్ధంగా ఉన్నాను. అందుకు బదులుగా మీరు నా కోరికలు కొన్ని మన్నించాలి.. "

"ఒక్క పెళ్ళి చేసుకోడం తప్ప— మరేమడిగినా చేస్తాను .. " గంభీరంగా అన్నాడతను.

"పెళ్ళి చేసుకోమని నేనూ మిమ్మల్ని అడగబోవటంలేదు. వివాహంమీద ఆశ ఏనాడో నశించిపోయింది. నాక్కావలసింది ల్లా మీరు నాతో సినిమాలకూ, షికార్లకూ తిరగడం! అంతే! ఇంతకంటే ఇంకేమీ కోరను...."

"ఓశ్! ఇంతేనా! సంతోషంగా ఒప్పుకొంటున్నాను...." ఆమెను గాఢంగా గుండెలకు హత్తుకొంటూ అన్నాడతను. అరుణ ఆనందంతో అతనిని పెనవేసుకుపోయింది.

మర్నాడు ఆమెకోసం అతను ఆఫీసుకొచ్చాడు. తన టేబుల్‌దగ్గరే మరో కుర్చీలో కూర్చోబెట్టి చాలాసేపు నవ్వుతూ మాట్లాడింది అరుణ. ఆఫీసులోని వాళ్ళందరూ వింతగా చూడసాగారతన్ని. అతను వెళ్ళిపోయాక చంద్రం ఆమె దగ్గరకు నడిచాడు.

"ఎవరో మీ కోసం వచ్చినట్లున్నారే...." అన్నాడు నవ్వుతూ.

"అవును....ఈమధ్యనే పరిచయమయ్యాడు! నన్ను ప్రేమిస్తున్నాడట.... వివాహం చేసుకొందామంటున్నాడు...." గర్వంగా అంది అరుణ.

"కంగ్రాచ్యులేషన్స్. నాకు సంతోషకరమయిన వార్త చెప్పారు ..."

"కాని. . నేను అతన్ని పెళ్ళి చేసుకోదల్చుకోలేదు ..."

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగాడు చంద్రం.

"ఏమో! అయిష్టంగా ఉంది అతనంటే...."

"అరుణగారూ! అతనంటే మీకెందుకు అయిష్టం కలిగిందో నాకు తెలీదు. కాని నాకు అతనిలో ఏ లోపమూ కనిపించటంలేదు. దయచేసి ఈ అవకాశాన్ని వదులుకోకండి."

"ఆలోచిస్తాను. మీసలహాకు థాంక్స్" అనేసి తన పని చూసుకోసాగింది అరుణ.

అతను వెళ్ళిపోయాడు.

ఆ తరువాత ప్రతిరోజూ అరుణకోసం అతను ఆఫీసుకు రావడం ఇద్దరూ సాయంత్రం ఎక్కడెక్కడో విహరించడం అందరూ చూస్తూనే ఉన్నారు.

కొద్దినెలలు గడిచిపోయినయ్. ఇప్పుడు అరుణ గురించి ఎవ్వరూ మాట్లాడటం లేదు. ఎవ్వరూ ఆమె అనాకారితనాన్ని పరిహసించడంలేదు. ఆమెను చూసి నవ్వుకోవడంలేదు.

"నాకు ట్రాన్స్‌ఫర్ అయింది. వారం

రోజుల్లో వెళ్ళిపోతున్నాను...." అన్నా డతను ఓ రోజు.

"అలాగా!" అంది అరుణ పొడిగా.

"మరి మీ విషయం ఏమాలోచించారు? మీకిది మూడో నెలనుకొంటాను?"

"నా విషయం నేను చూసుకో గలను...."

"అదిసరే - నావల్ల మీ కేమయినా సహాయం ఉంటుందేమోనని అడిగాను."

"నాకెవరిసహాయమూఅవసరంలేదు."


అన్నట్లే అతను వెళ్ళిపోయాడు వారం రోజుల్లో.

అరుణ గర్భవతి అన్న విషయం ఆఫీస్‌తో సహా ఊరంతా పాకిపోయింది. ఒకటి రెండుసార్లు చంద్రం ఆమెతో మాట్లాడ్డానికి ప్రయత్నించాడుకాని అరుణ పెడసరిగా సమాధానం ఇచ్చింది.

"నా జీవితాన్ని నా ఇష్టం వచ్చినట్లు మలచుకొంటాను చంద్రంగారూ! దయ చేసి నా విషయాల్లో జోక్యం కలిపించుకో కండి ...నా అందం చాలామందిని ఆక ర్షించలేకపోవచ్చు. కాని నాలాంటివాళ్ళను కోరుకొనే మొగాళ్ళుకూడా ఉంటారు.... ఈ విషయం మీరు తెలుసుకొంటే చాలు...."

మర్నాడు అరుణ ఆఫీసుకి రాలేదు. మధ్యాహ్నం పన్నెండింటికి ఆమె ఆత్మ హత్య చేసుకొందన్న వార్త మాత్రం వచ్చింది. ఆ వార్త వింటూనే చంద్రం నిర్విణ్ణుడయిపోయాడు. అతనికి దుఃఖం పొంగుకొచ్చింది.

"సారీ అరుణా! నిన్ను మామూలు మనిషిని చేయాలని నీతో స్నేహం చేసు కొన్నాను. నీ వంటరితనాన్ని పోగొట్టా లనీ, నలుగురితో కలివిడిగా తిరిగేట్లు చేయాలనీ, నీ జీవితంలో ఉత్సాహాన్ని నింపాలనీ నీతో తిరిగాను. కబుర్లు చెప్పాను. అనుకొన్నది చాలావరకూ సాధించాను కూడా! కానీ నువ్వు నా ఉద్దేశాన్ని మరోలా తీసుకొని నేను ప్రేమిస్తున్నానన్న భావం నింపుకొన్నావ్. సుధతో నా పెళ్ళి విషయం తెలిసి నామీద కోపంతో నీ జీవితం నాశనం చేసు కొన్నావ్! అంతే! జరిగిందిదే...." □





సిగ్గ నేలా

సత్యం మందపాటి

"ఈ సముద్రపు ఒడ్డున ఇలా కూర్చుని, పైనవున్న ఆకాశాన్నీ, క్రిందవున్న సముద్రాన్నీ చూస్తే నాకో విషయం గుర్తుకొస్తున్నది" అన్నాడు రాజు, అప్పటి దాకా అలుముకున్న మౌనాన్ని భంగ పరుస్తూ.

"బోరు కొట్టక త్వరగాచెప్పు-మాలతీ వాళ్ళు వచ్చే పైమవుతున్నది" అన్నాడు రాధాకృష్ణ.

"ఇవాళ వీడికథ వినక తప్పదు కాబోలు" సణుగుతున్నాడు మూర్తి.

"రెండేళ్ళక్రితం జరిగినదీ కథ, మా మామయ్య బాగా డబ్బున్నవాడు. ఆ వూరిలో చాల పెద్దవాడుగా పేరుపొందిన వాడు. మా మామయ్య కూతురు రేఖను చూసొద్దామని, ఒకరోజు మామయ్యా

వాళ్ళింటికి వెళ్ళాను. అక్కడ అంతా గందరగోళంగావుంది. మామయ్య అరుస్తున్నాడు. 'అంత అజాగ్రత్త అయితే ఎలా అని-' రేఖా, అత్తయ్యా మాట్లాడకుండా తలవంచుకు నుంచున్నారు. అత్తయ్య వెనకాలే, ఆవిడ కాళ్ళను పెనవేసుకుని, భయం భయంగా చూస్తున్నాడు బాబీ-మామయ్య ఆఖరి కొడుకు. మూడేళ్ళ వాడు.

నన్ను చూడగానే మామయ్య "చూశావురా-మనవాళ్లు ఎంత జాగ్రత్తగలవాళ్లో!" కోపంగా అని, ఒకక్షణం ఆగి "నే పోయాక ఎలా బ్రతుకుతారో వీళ్ళు!" అన్నాడు అదోరకంగా.

ఆయన మాటలకు నవ్వొచ్చిబోయి, పెద్దవాడు బాగుండదని ఊరుకున్నాను.

"నువ్వుకూడా ఒకసారి ఇల్లంతా వెతకరా రాజూ-దొరుకుతుందేమో" అన్నది అత్తయ్యనాతో.

"అసలింతకీ ఏం పోయినట్టు .. "

"నేను చెబుతానుండరా - మొన్న సాయంత్రం బాబీ పుట్టినరోజు పండగ అయింది కదా. పేరంటం, పార్టీ అంతా అయాక-వాడిమెళ్ళో పెట్టిన బంగారపు గొలుసు తీసివేయటం మరచిపోయింది మీ అత్తయ్య. అసలు ఆ హడావిడిలో, నిన్నటిదాకా ఆ గొలుసు సంగతే గుర్తుకురాలేదు. ఇవాళ హఠాత్తుగా గుర్తొచ్చి చూసుకుంటే వాడి ఒంటిమీదా లేదు. ఇంట్లోనూ లేదు. ఏమవుతుంది మరి?" అన్నాడు మామయ్య.

"వాడినే అడిగితేపోలా-ఏరా బాబీ, నీ మెళ్ళో గొలుసు ఎక్కడ పెట్టావురా-అమ్మడూ" లాలింపుగా అడిగాను వాడ్ని.

వాడు నన్నొక క్షణం దీనంగా చూసి, భోరుమని ఏడ్చేశాడు.

వాడి తలమీద చేయివేసి నిమురుతూ "ఏడుస్తా వెందుకురా నాగన్నా. నిన్నేమీ అననులే చెప్పు గొలుసు ఎవరికిచ్చావూ" అడిగాను మళ్ళీ.

వాడు జవాబు చెప్పకుండా, కారుతున్న ముక్కుని, చొక్కాతో తుడుచుకున్నాడు.

"వాడి మొఖం-వాడికేం తెలుసు కుర్రవెధవ-పెద్దవాళ్లకే జాగ్రత్తలేనప్పుడు...." మామయ్య చిర్రు బుర్రు లాడుతున్నాడు.

"నువ్వు ఇంట్లో ఒకసారి చూడు రాజూ...." అత్తయ్య మళ్ళీ అన్నది.


"ఇప్పటికి పాతికసార్లు చూశాం. యింకేం వుంటుంది."

అయినా-రేఖను ఆ వంకతో ప్రక్కనే వుంచుకుని-ఇల్లంతా వెతికాను.

నేను వెతుకుతున్నప్పుడు మామయ్య అన్నాడు. "ఆ గొలుసు మామూలు గొలుసుకాదు-దాని లాకెట్ లో మంచి రత్నం వుంది-గొలుసు అంటే ఏ నాలుగైదు వందలలో అనుకుంటున్నావు కాబోలు. దాని ఖరీదు మూడువేల రూపాయలు. దగ్గరుండి మద్రాస్ ఉమ్మిడియార్స్‌లో చేయించాను. రేపు పదో తారీకుకి అది చేయించి నెల అవుతుంది. జాగ్రత్తలేని మనుషులకు అలాటి ఖరీదయినవి కొనివ్వటం నాదే తప్పు" సణుగుతున్నాడు మామయ్య.

ఇంట్లో ప్రతిమూల వెతికినా ఆ గొలుసు కనపడలేదు.

"నిన్న బాబీగాడు, ఇంట్లోనించి బయ



టకు ఎప్పుడైనా వెళ్ళాడా" అని అడిగాను రేఖను.

తన పెద్ద పెద్ద కళ్ళను ఒకసారి పైకెత్తి, చటుక్కున క్రిందకు వాల్చి, 'ఉహూ' అన్నది.

ప్రక్కన మామయ్య వున్నాడు కానీ, లేకపోతే ఆమె అందాలనుంచి రాలిన ముత్యాల్ని ఏరి, బాబీగాడి కింకో లాకెట్ చేయించి వుండేవాడిని.

కథ వింటున్న మూర్తి అడ్డు తగిలాడు. "ఒరే రాజూ - గొలుసు కథ చెబుతూ ప్రేమ కథలోకి వెళ్ళకు-నీతో వచ్చిన చిక్కే యిది" అన్నాడు రాజుని విసుక్కుంటూ.

రాజు అదోలా నవ్వి "ఇది ప్రేమకథ కాదు మూర్తి. డబ్బుల్లో తేలిపోతున్న మామయ్యలాటి వాళ్ళ జీవితాల్లో ప్రేమల్లాంటివి వుండవ్. మామయ్య నన్ను కూర్చోపెట్టి అన్నీ వివరంగా చెప్పాడు. బాబీకి ఆరోజు రాత్రి ఒళ్ళు వెచ్చబడిందిట. అందుకని వాడ్ని బయటకు ఎక్కడికీ పంపించలేదన్నాడు. ఇంట్లో మామయ్య. అత్తయ్య. రేఖా, బాబీ మాత్రమే వున్నారు. మరింక ఎవరు తీస్తారు-ఇలా చెబుతున్న మామయ్య ఒక క్షణం ఆగాడు. ఏదో ఆలోచన వచ్చింది మా అత్తయ్యని అడిగాడు 'ఏనమ్మాయీ-పాలవాడూ-చాకలివాడూ నిన్న మనింటికి వచ్చారా' అని.

"పాలవాడు ప్రొద్దున్నే అయిదింటికే వచ్చాడు-వాడు తలుపు కొట్టాక నేనే వెళ్ళి తలుపుతీశాను. పాలు పోయగానే వాడు వెళ్లిపోయాడు. నేను మళ్ళీ తలుపు వేసేశాను" అన్నది అత్తయ్య.

ఉత్తరాన ఉషోదయం

ఎక్కడైనా తూర్పున తెల్లవారుతుంది. ఉత్తరాన ఉషోదయమేమిటి? ఎవరీ శీర్షిక పెట్టిన మహా పండితుడు!

శ్రీకాకుళం, విశాఖ జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలు. దీనిని ఉత్తరాంధ్ర అంటారు. అక్కడి మారుమూల గ్రామాల్లోకి కూడా మార్పు తొంగిచూస్తున్నది. అదీ ఉషోదయం అంటే...

ఒక జరిగిన కథ వినండి. కథానాయకుడి పేరు సనవల సూర్యనారాయణ. నిరుపేద వ్యవసాయ కూలీ. గంపెడు సంతానం.


ఆయనకు ప్రభుత్వం మూడెకరాల నల్భై సెంట్ల బంజరు భూమి యిచ్చింది. కుటుంబ సభ్యులందరూ కలిసి కష్టించి [illegible] భూమి చదును చేసుకున్నారు.

నాలుగవ వంతు సబ్సిడీతో సన్నకారు రైతుల అభివృ[illegible]ధి రు. 4600 లు మంజూరు చేసింది, బావికోసం. సగం సబ్సిడీతో [illegible]దే సంస్థ ఆయిల్ యింజను యిచ్చింది. రసాయనిక ఎరువులు, వి[illegible] సమితి యిచ్చింది.

ఆ వ్యవసాయ కూలీ... కాదు ఆ రైతు పండించిన జొన్న పంట ఎంత బాగా వుందంటే, జిల్లా వ్యవసాయ శాఖాధికారులు దానిని పూర్తిగా విత్తనాలకోసం సేకరించారు.

కూలీలు రైతులవుతున్నారు. నిరుపేదల తీరిన కోర్కెలు కోయిలలై గొంతెత్తి కూస్తున్నాయి.

సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.



"మళ్ళీ సాయంత్రం ఎన్నింటికి వచ్చాడు" అడిగాను.

"రాలేదు!" అన్నది అత్తయ్య.

"అయితే వాడే తీసుంటాడు - ఆ చింపిరి ముఖం వాడూనూ - వాడ్ని చూస్తేనే తెలుస్తుంది వాడలాటి బుద్ధి వాడని " మామయ్యకి అపరాధి దొరికి పోయాడు.

"లేదు-టీపార్టీకోసం తెప్పించిన పాలు చాల మిగలటంతో నేనే వాడిని సాయంత్రం పాలు తేవద్దని చెప్పాను. అందుకే వాడు రాలేదు!" అన్నది అత్తయ్య-కోర్టులో నిజంగా నిజం చెబుతున్న నిజమైన సాక్షిలా.

"ఏడవలేకపోయావ్!" అన్నాడు మామయ్య.

'పనిమనిషి?" అడిగాను నేను.

"అది చాల నమ్మకస్తురాలు-ఎనిమిదేళ్ళనుంచీ మనింట్లో పనిచేస్తున్నది. మొన్నీ మధ్య ఇల్లు ఊడుస్తుండగా మంచంక్రింద రేఖ బంగారపు గాజులు కనపడితే. తీసి జాగ్రత్తగా అప్పచెప్పింది. ఆ బుద్ధుంటే అది ఆ గాజులు ఆ రోజే మాయం చేసివుండేది!"

"ఇలా అందర్నీ నమ్ముతావ్ కాబట్టే. ఇవాళ ఈ గొలుసు పోయింది. ఒక జాగ్రత్తలేదూ పాడూలేదు!"

"పనమ్మాయి ఇంట్లో వున్నంతసేపు. దాన్ని కాపలా కాయటంకోసం కాకపోయినా, ఏదో పనిమీద ఇటూ అటూ తిరుగుతూనే వున్నాం. అయినా అది వున్నది ప్రొద్దునో రెండు గంటలు. సాయంత్రం ఒకగంట-అది తీస్తుందని నేను అనుకోను!"

"చాకలతను ఎప్పుడు వచ్చాడు!"

"వాడు ప్రొద్దున ఎనిమిది గంటలకు వచ్చాడు. బట్టలు తీసుకుని వెంటనే వెళ్లిపోయాడు. వాడు సరిగ్గా పది నిముషాలు వున్నాడేమో ఇక్కడ. రేఖే వాడికి బట్టలువేసి పద్దురాసింది-తన చీర ఏదో అర్జంటుగా కావాలి రేపే తెమ్మని చెప్పింది కూడాను-వాడికి తీసే అవకాశం వుందని నేననుకోను!" అన్నది అత్తయ్య.

"ఏం రేఖా!" అడిగాను మృదువుగా.

పెద్ద కళ్ళను మరింత పెద్దవిచేసి, నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ, తల ఆడించింది-తర్వాత నాకన్నా, నేల అందంగా వుందనుకుందేమో, నేల చూపులు చూపింది—

"ఏనమ్మాయో, చాకలాడో తీసుంటారు. అలగా జాతి వెధవలు-వాళ్ళ బుద్ధులే అంత" తిడుతున్నాడు మామయ్య.

"వాళ్ళకి తీసే అవకాశాలు లేవంటున్నారు కదా అత్తయ్యా వాళ్ళు" అన్నాను.

"నీ మొఖం. వాళ్ళ ముఖమూనూ-ఈ అజాగ్రత్త మనుషుల కళ్లు కప్పటం ఒక విద్యా-కన్నుమూసి తెరిచేంతలో వస్తువులు మాయం చేస్తారు దొంగ వెధవలు....అలగా ముం...." మామయ్య నోటికి అడ్డులేకుండా తిడుతున్నాడు.

"చితకదన్ని పోలీసుల కప్పచెప్పాలీలం...." మా మామయ్య వాక్ప్రవాహానికి అడ్డంవేస్తూ అన్నాను.

"ఇంకా ఎవరెవరు వచ్చారు మనింటికి."

"ఇంకెవరూ రాలేదు!" అన్నది అత్తయ్య.

"ఏం రేఖా..."

"మా ఫ్రెండ్ సుజాత వచ్చింది—బోటనీ రికార్డు పూర్తిచేసుకుని ఒక గంటలో వెళ్లిపోయింది!"

"అది సరేలే, సుజాతకేం అవసరం గొలుసు తీయడానికి-వాళ్ళ నాన్న ఎం. ఎల్. ఏ-ఇలాటి గొలుసులు లక్ష కొనివ్వగలడు" అన్నాడు మామయ్య.

ఇంతలో చాకలివాడు వచ్చాడు.

"అమ్మగారూ—ఇదుగోనమ్మా మీరు వేగిరం తెమ్మన్న చీర" అంటూ చక్కగా యిస్త్రీ చేసిన చీర అందించాడు రేఖకి.

"ఏరా అప్పన్నా—యిస్త్రీ చాక్కా వేశావ్—ఏమిటి విశేషం." వ్యంగ్యంగా అడిగాడు మామయ్య.


వాడు సిగ్గుపోయాడు "ఇయ్యాల్టికి నా అడదాన్ని పెళ్ళాడి రెండేళ్ళవుతాదయ్యా!" అన్నాడు తల ఎత్తకుండానే.

"అంతేనా, ఎక్కడయినా డబ్బులు కలిసొచ్చాయా!" అన్నాడు మామయ్య.

[చాకలతను యిస్త్రీ బట్టలు వేసుకుంటే, అదీ వాడి జీవితంలో ఒక ముఖ్యమైన రోజు, వాడికి డబ్బులు కలిసి వచ్చినట్టు!]

వాడికి మామయ్య మాటలు సరిగ్గా అర్థమైనట్టు లేదు. "మాకు డబ్బులేడ కలిసొస్తాయయ్యా — మీలాంటి ధరమరాజులు [చాకిరీ చేయించుకుని డబ్బులిచ్చేవాడి పేరు ధర్మరాజు!] యిచ్చే పావల్డబ్బుల్తో మేం గంజినీళ్ళు తాగాల" అన్నాడు వాడు.

"పావలా డబ్బులేమిట్రా — మూడు వేల రూపాయలు వస్తాయి ఆ గొలుసు



"అమ్మితే!" లూప్‌లైన్‌లోంచి మైన్‌లైన్‌లోకి వచ్చాడు మామయ్య.

"ఏ గొలుసు బాబూ!" అన్నాడు అప్పన్న కొంచెం అర్థంకాక, కొంచెం కంగారుగానూ, కొంచెం ఆశ్చర్యంగానూ.

"ఎందుకురా గొలుసు మాట ఎత్తితే అంత కంగారు పడతావ్—పోలీసు రిపోర్టు యివ్వనులే-ఆ గొలుసు యిచ్చేయి-నిన్ను క్షమించి వదిలేస్తాను."

వాడు ఈ సారి వణకటంకూడా ప్రారంభించాడు.

"ఏ గొలుసు బాబూ నాకేం తెలీదు బాబూ...." అంటున్నాడు వాడు.

రేఖ అమాయకంగా అన్నది "అయ్యగారు మద్రాసు నుంచి బాబీకి తెచ్చారని ఆ రోజు నీకు చూపించలా ఆ గొలుసు అప్పన్నా—కనపడటం లేదు."


"ఇంకేం—ఆ గొలుసు వీడికి ముందే చూపించావన్న మాట—వీడి కన్ను దాని మీద పడింది—అప్పన్నా ఆ గొలుసు యిచ్చేస్తే నిన్ను పోలీసులకు పట్టివ్వను యిచ్చేయి-లేదా తర్వాత చాలా హైరాన పడవలసి వస్తుంది!"

వాడు వెంటనే మామయ్య కాళ్ళమీద పడ్డాడు.

[తరువాత హైరాన పడటంకన్నా. ముందే పెద్దవాళ్ళ కాళ్ళమీద పడటం మేలు!]

"నేను అలాంటి వాడినికాదు బాబూ, నాకేటీ తెలీదు—దొంగతనం మాయింటా వంటా లేదు—నన్ను నమ్మండి బాబూ!"

మామయ్యలోఅప్పటిదాకావున్నకోపం



ఒక్కసారిగా కాళ్ళద్వారా బయటికి వచ్చి, వాడ్ని బలంగా తన్నింది. వాడు వెల్లికిలా పడ్డాడు.

"రాస్కెల్—ముందు ఆ గొలుసు తెచ్చి యిచ్చేయి-మీ వంశాల సంగతీ, దొంగ బుద్ధుల సంగతి నాకు బాగా తెలుసు- ఆ గొలుసు మూడువేల రూపాయలదిరా, మామూలుది కాదు!" వాడి చొక్కా పట్టుకుని పైకిలేపి, ఆ దవడా - ఈ దవడా వాయించాడు.

నేను ఆ అమానుషాన్ని భరించలేక, మామయ్య చేతులు పట్టుకుని ఆపాను.

"వదల్రా రాజూ—ఈ దొంగ వెధవలకు నాలుగు తగిలిస్తే కానీ నిజం చెప్పరు. అసలు వాళ్ళకు ఎంత కొట్టినా దెబ్బలు తగలవ్-మన చేతులు నొప్పి పుట్టాలి కానీ—బండ వెధవలు" మళ్ళీ కొట్టబోయిన మామయ్యను వారించాను.

"ఉండు మామయ్యా-వాడు తీశాడని ఏమిటి, తియ్యలేదని వాడు చెబుతున్నాడు కదా!"

అంత కోపంలోనూ నవ్వాడు మామయ్య "దొంగతనం చేసినవాడు చేశానని చెబుతాడటరా రాజూ, నీ పిచ్చి కానీ .. వీడే తీశాడు — నాకు తెలుసు" అంటూ గబగబా వెళ్ళి నేను తేరుకునే లోపలే, పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేశాడు కూడాను.

అప్పన్న అమ్మగారితో చెప్పుకుని, ఏడుస్తున్నాడు.

[ఎప్పుడూ 'త్రూ పాపర్ ఛానల్'లో పోవలయును.]

ఓడిపోయిన మంత్రిలా అమ్మగారికి ఆ యింట్లో పవర్స్ లేనందున, ఆవిడ కనీసం సానుభూతికూడా చూపించలేక పోయింది.

అప్పన్న దగ్గరకు వెళ్ళి, వాడి కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగాను—

"అప్పన్నా! నిజంగా నువ్వు తీశావా?"

వాడు ఈసారి నా కాళ్ళమీద పడి భోరుమన్నాడు-చెప్పటం ఆపి పైన వున్న ఆకాశంకేసి చూస్తున్నాడు రాజు.

ఒక క్షణం ఆగి, ఏదో చెప్పబోయి, మళ్ళీ ఆగిపోయాడు రాజు.

"చెప్పు!" అన్నాడు మూర్తి.

"మాలతి వచ్చేలోగా పూర్తిచేయాలి-త్వరగా చెప్పు" అన్నాడు రాధాకృష్ణ.

"ఏం చెప్పను? నా మాట వినకుండా మా మామయ్య అప్పన్నని పోలీసులకు అప్పచెప్పాడు. పోలీస్‌స్టేషన్‌లో వాడ్ని చితకతన్నారు. వాడి శ రీ రం చట్నీ అయింది.అయినా వాడు తీయలేదన్నాడు. ఒక పదిరోజులు వాడిని హింసించి,వాడిని కొట్టటానికి పోలీసుల్లో యిక శక్తి లేక పోవటంవల్ల వాడిని వదిలేశారు—అంతే కాదు ఎనిమిదేళ్ళుగా నమ్మకంగా పని చేస్తున్న పని అమ్మాయిని కూడా మాన్పించేశారు—తర్వాత కొన్నాళ్ళకు ఈ కథకు అనుకోని విధంగా ముగింపు జరిగింది—మీరు చెప్పగలరా ఆ ముగింపుని?" అడిగాడు రాజు.

నారాయణ అన్నాడు "నేను చెబుతాను-ఒకరోజు మీ మామయ్య ఇంటికి వచ్చేసరికి, బాబీ మంచంమీద కూర్చుని అదే గొలుసుతో ఆడుకుంటున్నాడు—మీ మామయ్య ఆశ్చర్యపడ్డాడు. 'గొలుసు దొరికింది' అని గావుకేకపెట్టాడు. మీ అత్తయ్య. నీ స్వప్నసుందరికూడా పరుగెత్తుకుంటూ వచ్చి, ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ ప్రకటించారు. మెల్లగా లాలించి బాబీని అడిగారు—"ఓంటమ్మా ఈ గొలుసు వొక్కల నించి వచ్చింది—" అని.

బాబీ నవ్వాడు. ప్రక్కనే వున్న గోడలోని కంతను చూపించాడు. మీ మామయ్య దాంట్లో వేలు పెట్టబోతే, ఆ కంతలోవున్న ఎలుక నవ్వి 'నా బంగారు కొంపలో వేలుపెడితే కరుస్తా' అన్నది. అదీ కథ."

నారాయణ తన ముగింపును ముగించాడు. అన్నట్టు నారాయణే వాళ్ళావిడ వ్రాసిన కథలను పెయిర్‌చేస్తూ వుంటాడు.

రాధాకృష్ణ నవ్వాడు. ఇలాటి కథ మాలతికి చెప్పి ఆమెను నవ్వించాలనుకున్నాడు మనసులో.

"ఇది అలాటి కథకాదు నారాయణా-ముగింపు యింకోలా జరిగింది" అన్నాడు రాజు.

"నేను చెబుతాను ఎలా జరిగిందో!" అన్నాడు రాధాకృష్ణ.

"ఒకరోజు నీ స్వప్నసుందరి నగలు కొందామని సేట్ చమన్‌లాల్-చుమన్‌లాల్ షాపుకు వెళ్ళింది. అక్కడ మొట్టమొదటగా ఆమెనుఆకర్షించినది లాకెట్‌లో మంచిరత్నంవున్న ఆ గొలుసు.చూడగానే అదిరిపడింది. ఆ విషయం నీకు మేఘసందేశంద్వారా తెలిపింది. ఆ మెసేజ్ అందుకుని నువ్వు అక్కడ వాలావ్. చమన్‌లాల్‌నీ, చుమన్‌లాల్‌నీ దబాయించి అడిగావ్. ఫలానా అప్పారావ్ ఆ నగని తాకట్టుపెట్టి డబ్బు తీసుకుపోయినట్టు చెప్పాడు-ఫలానా అప్పారావ్ కాలర్ పట్టుకుని, భూమికి బారెడు ఎత్తున

పైకెత్తి, 'ఏరా నీకు యిదెక్కడిద'ని అడిగావ్—వాడు, వాడికి వాడి డ్రీమ్‌గాల్ ఇచ్చిందని చెప్పాడు. ఫలానా అప్పారావ్ గాడి డ్రీమ్‌గాల్ పేరు సుజాత. వాళ్ళ నాన్న ఎం. ఎల్. ఏ. ఆ డ్రీమ్‌గాల్ నీ స్వప్నసుందరికి ఫ్రెండ్. ఆరోజు బోటనీ రికార్డు వ్రాయటం పూర్తయిన తర్వాత, 'యాస్పరాగస్' బొమ్మ గీసిన పేజీలో గొలుసును దాచేసి యింటికి వెళ్ళిపోయింది. ఎం. ఎల్. ఏ. డాటరు కిదేం ఖర్మ అని కదూ మీ అనుమానం. మరేం లేదు. ఆ అమ్మాయి అప్పారావ్ అనే అర్భకుడ్నీ, అనామకుడ్నీ(?)ప్రేమించింది కదా. వాళ్ళ నాన్నేమో, ఆ అమ్మాయిని కోప్పడి, ఆ అమ్మాయి రాకపోకల మీదా, ఖర్చుల మీదా, చాల ఆంక్షలు విధించి, ఆ యింట్లో 'అత్యవసర పరిస్థితి'ని ప్రకటించాడు. అందుకని ఆ పిల్ల ఈ పని చేసింది. ఆ నగని అప్పారావ్ సేట్ వి. లాల్-చు. లాల్‌దగ్గిర తాకట్టు పెట్టి డబ్బుతీసుకున్నాడు. ఆ డబ్బుతో ఇద్దరూ ఎక్కడికయినా పారిపోవాలని ఆ సుజాత అనబడే యువతిలాగా వుండాలని అభిలషించే యువతి ఊహ. కాని అప్పారావ్ వుద్దేశ్యం పేరు లక్షల్లో ఓట్లనే ఏరుకున్న ఎం. ఎల్. ఏ వాళ్ళమ్మాయితో పారిపోయే అప్పారావ్‌ని బయటకులాగి, సులభంగా నలిపేయగలడు. ఎందుకొచ్చిన తద్దినం అనుకుని అప్పారావ్, ఆ డబ్బులన్నీ తినేసి బ్రేవ్‌మని త్రేన్చేశాడు. అదీ కథ" తన ముగింపునికూడా చెప్పాడు రాధాకృష్ణ.


"ముగింపు బాగానే వుందికానీ, నిజంగా యిలా జరగలేదు." అన్నాడు రాజు.

"మరెలా జరిగింది?"నారాయణ కుతూహలం.

"నాలుగు నెలలు జరిగిపోయాయి. ఎండాకాలం వచ్చేసింది. ఎండలకు బండలు కరిగిపోతున్నాయి. అలాటి రోజుల్లో ఒకరోజు మధ్యాహ్నం మామయ్యవాళ్ళ యింటితలుపు తట్టారు ఎవరో. కడుపునిండా తిని, కంటినిండా నిద్రపోతున్న మామయ్య విసుక్కొంటూ లేచి తలుపు తెరిచాడు. ఎదురుగా చెమటలు కక్కుకుంటూ నుంచుని వున్నాడు చాకలి అప్పన్న.

మామయ్యకి వాడినీ, వాడి చేతిలోని గొలుసునీ చూడగానే నిద్రమత్తు పూర్తిగా వదిలిపోయింది.

"ఏరా—దొంగవెధవా, ఇన్నాళ్ళకి తెచ్చి యిస్తున్నావా గొలుసుని ...వెధవన్నర ...వెధవా ..." అంటూనే గొలుసుని వాడి చేతిలోనుంచి లాక్కుని, దానికి అంటుకున్న మట్టిని పైపంచెతో తుడిచి, తృప్తిపడ్డాడు మామయ్య గొలుసునిచూసి తృప్తిపడ్డాడేకానీ, అప్పన్న దాన్ని యిచ్చినందుకు హర్షించకపోగా, వాడ్ని పోలీసులకు పట్టిస్తానని బెదిరించాడు. నింపాదిగా అడిగినమీదట తెలిసిన విషయం, యింకా ఆశ్చర్యంలో ముంచివేసింది. మా వూరి చెరువులో ఎండమూలంగా నీళ్ళు ఎండిపోయి—వీడు ఎప్పుడూ తను బట్టలు వుతికే బండదగ్గర, నీళ్ళకోసం పెద్ద గుంట తవ్వుతున్నాడు. తవ్వుతుంటే హరప్పా, మొహెంజొదారోల్లో నిక్షేపాల్లా



బయటపడిందీ నగ. ఆరోజు రాత్రి, బాబీ గొలుసు- నిద్రలో మెడకు గుచ్చుకుంటు న్నందువల్ల, తీసి తన చొక్కా-జేబులో వేసుకున్నాడు. బాబీని అడిగితే గుర్తుతెచ్చు కుని అవునన్నాడు. ప్రొద్దునే చాకలిరాగానే వాడి చొక్కా విప్పి హడావుడిగా చాకలికి వేశారు. అది వాడూ చూసుకోలేదు. రేవులో బట్టలు వుతికే సమయంలో అది జారి నీటిపాలయింది. గంగాదేవి తన గర్భంలో జాగ్రత్తగా దాన్ని దాచుకుంది. ఎండలకారణంగా, గంగాదేవి ఎండిపోతూ ఆ నగని భూదేవి గర్భంలో దాచి, మరీ ఎండిపోయింది—అప్పన్న అదృష్టం బాగుంది, వాడు గుంటలో తవ్వగా అది బయటపడింది. ఇది నమ్మనంత నిజంగా లేకపోయినా, ఇదే జరిగింది" ముగించాడు రాజు.

"మీ మామయ్య వాడి మాటలు నమ్మక, మళ్ళీ పోలీసులకు అప్పచెప్పి వుంటాడు. వాడ్ని మళ్ళీ చితకతన్ని జైల్లో వేసుంటారు—అవునా?" నారాయణ అడిగాడు.

"కాదు—వాడి నిజాయితీకి సంతోషించి, మూడువేల రూపాయల నగ తిరిగి యిచ్చినందుకు ప్రతిఫలంగా మీమామయ్య ముప్పైమూడు పైసలు బహుమతిగా యిచ్చి వుంటాడు. వాడు అది తాగేసి, రేవులో పడుకుని వుంటాడు. అంతేనా?" అడిగాడు రాధాకృష్ణ—అతనీమధ్య కథలు వ్రాసి సాహిత్య అకాడమీ బహుమతి కొట్టేయాలని చూస్తున్నాడు.

"ఈ కథ ఎలా ముగిసిందీ అని నేను ఆలోచించడంలేదు—అప్పన్న ఆ నగ తిరిగి ఇవ్వకపోయినా అడిగేవాడులేడు. దాదాపు ఆ విషయం మరుగున పడి పోయింది. వాడు దాన్ని యింకేవూళ్ళోనో అమ్ముకుని, హాయిగా బ్రతకవచ్చును—కానీ దాన్ని తిరిగి యిచ్చేశాడు. అయినా వాడ్ని అనుమానిస్తున్నాడు మామయ్య. ఈ రెండు అంతస్థులలోని, మామయ్యనూ, అప్పన్ననూ చూస్తుంటే నీతి, నిజాయితీ లలో కూడా, ఈ అంతస్థులు స్పష్టంగా కన్పిస్తాయి. ఆ వ్యత్యాసం నల్లగావున్న నింగినీ, తెల్లగావున్న నేలనూ చూస్తే మరింత స్పష్టమవుతుంది." అన్నాడు రాజు, మబ్బులుపట్టిన ఆకాశాన్నీ. అలల పాలనురుగులతో ఆటలాడుతున్న తెల్లటి యిసుకనీ చూస్తూ—



ఆత్మకథ

యలమంచిలి ఝాన్సీలక్ష్మి

"అవినీతిని నిర్మూలించాలి! అన్యాయాన్ని రూపుమాపాలి! అందర్నీ ఆ దేవుడే సృష్టించినపుడు—భోగభాగ్యాలు కూడా సమానంగానే పంచాలి" అని ఘాటుగా వుపన్యాసాలివ్వడమే గాకుండా గాంధీకి శిష్యుడిలా బ్రతికాడు రామారావు కాలేజీలో వున్నన్నాళ్ళూ.

తల్లీతండ్రీ కాదని మొత్తుకున్నా ఓ పేదయింటి పిల్లని పెళ్ళాడేశాడు కట్నం కానుకలేవీ అక్కర్లేదని.

అంతవరకూ కథల్లో హీరోల్లాగా బ్రతికాననుకున్నాడు. కొన్ని కష్టాలెదురైనా సినిమాల్లో మనుషుల మాదిరిగా గుండెధైర్యాన్ని చూపెట్టాడు-కానీ జీవితం చాలా పొడుగైనది. కథలా చెప్పినట్టు వినదు కూడా-రీలు రీలుకు మారే సినిమాలాగా క్షణక్షణానికీ మారిపోలేదు.

యమ్. ఏ. పాసైన రామారావు రైల్వే ఆఫీసులో చిన్న గుమాస్తాగా చేరాడు. ఎన్నో ప్రయత్నాలు విఫలమై కొంత ముడుపు చెల్లించిన తరువాతే —

ఉన్న రెండెకరాలూ కాస్త తిండి గింజల్ని అందిస్తూంటే 'ఆడపిల్ల పుట్టక పోతుందా-యీసారైనా' అని వరుసగా నలుగురు మగపిల్లల్ని కన్న తరువాత— భార్య సీతకి యిద్దరు ఆడపిల్లలు కవలల రూపంలో అతని జన్మం పునీతం చేశారు.

ఆ వుత్సాహంతో ఆరుగురి పిల్లల తండ్రీ నన్న మాటే మరిచిపోయి ఎగిరి గంతులు వేశాడు.

ఆ చిన్న గుమాస్తా గిరి—మార్పూ చేర్పూ లేకుండా స్థిరమైపోయింది.

సీతకి ఆ సంసారాన్ని చూస్తోంటే అడవిలోకి పారిపోవాలన్పించసాగింది. రామారావుకి సీత మాట్లాడిస్తేనే భయంగా వుంది.

"ఎవండీ! రెండోవాడికి చొక్కాలు బొత్తిగా లేవు! ఈ నెలలో తీసుకు వస్తారా?"

"చూద్దాం!" అంటాడు మంత్రిలాగా.



"వంటిదానికి పలక లేదు! ఒహటే ళ్ల పెడుతోందండీ! బడికి పోతానని సుకొస్తారుగా!"

తలవూపి, ఇంకా ఎన్ని కోర్కెలు కోరుతుందోనన్న భయంతో, 'టైమై పోతోంది' అని చెప్పులు వేసుకుని బయ టకి వెళ్తూంటే మళ్ళీ వెనగ్గా వచ్చి చెబు తుంది.

"మరిచిపోయానండోయ్! బియ్యం ఈ సాయంత్రానికే వున్నాయి! రేపటికి కావాలి. ఆ చేత్తోనే కూరగాయలూ, ఓ దారం రీలూ, నాలుగోవాడికో పెన్సిలూ" ఆ పైన ఏమేమి చెప్పిందో వినబడ లేదతనికి. ఎవరో వెనుకనుండి తరుము తున్నట్లే వేగంగా ఆ వీధి మలుపు దాటే శాడు. ఆఫీసుకు వెళ్ళగానే ఆఫీసరు పిలి చాడు. గుండెలు చేతుల్లో పెట్టుకుని వెళ్ళాడు.

"చూడు రామారావ్! నువ్వు బాగా చదువుకున్నవాడివి! నీకు చెప్పనక్కర్లే దసలు! కానీ చెప్పకుండావుండలేను! నీ పాంటూ, షర్టూ చాలా పాతవై పోయాయి! షర్టు వెనుక చిరుగు స్పష్టంగా కన్పిస్తోంది. ఆఫీసుకెందరో వస్తారు! కాస్త నీట్‌గా డ్రెస్ అప్ అయిరా! దట్సాల్ గోటు యువర్ సీట్!" అన్నాడు ఆఫీసరు.

అతనికి ఏడుపువచ్చింది. గొంతులోనే అణచుకుని నీరసంగా సీటుకి జేరగిల బడ్డాడు.

ఆ రోజునే పౌరుషంగా 'లోను'కి అప్లయిచేశాడు. చేతికి డబ్బు రాగానే హుషారుగా యింటికి వెళ్ళాడు.

"మావగారికి ఆయాసం ఎక్కువైందండీ! కాస్త డాక్టర్ని పిలవండి" అన్నది భార్య.

డాక్టరు వచ్చేలోపలే అతని తండ్రి కన్ను మూశాడు. కర్మకాండలన్నీ 'లోను' పుణ్యమా అని ఘనంగానే ముగిసి పోయాయి. తన మురికి గుడ్డల్ని చూసి నవ్వుకున్నాడు విరక్తిగా.


భార్యకి కొత్త చీర లేనేలేదని తెలిసి విచారించాడు. పిల్లలు ఆ నాలుగు రోజులూ కడుపునిండా తిని కబుర్లాడుకుంటూంటే నవ్వొచ్చింది.

"పిల్లల్ని కన్నపుడు కడుపునిండా తిండి పెట్టకపోతే తప్పంతా నీదేనోయ్ రామారావ్! పెళ్ళానికి వంటినిండా బట్ట లివ్వలేని నీ బ్రతుకు వ్యర్థంరా! రాస్కెల్ పోషించలేని నీకు పిల్లల్ని కనడానికి హక్కు లేదురా! ఒరేయ్? రామారావ్! పోషించగలవాడే పెళ్ళి చేసుకోవాలి! నీ తాహతుకి మించి పిల్లల్ని సృష్టించావ్! వాళ్ళు తిండిలేక మాడిపోతున్నారు. చదువూసంధ్యాలేక అల్లరి వాళ్ళయి పోతున్నారు. అందుక్కారణం! నువ్వేరా! వెధవా! నువ్వో మామూలు మనిషివి! నీకు ఆదర్శాలూ, ఆశయాలూ వుండకూడదు! పెళ్ళాన్నీ పిల్లల్నీ సుఖ పెట్టలేని వాడికి వురిశిక్ష వెయ్యాలి? యస్! అదే సరైన శిక్ష."

ఆ రాత్రి అతని గుండెల్లో సంఘర్షణ జ్వాలలా మండిపోయింది.

మరునాడు ప్రొద్దెక్కి లేచాడు. ఇంట్లో ఏమీ లేదని భార్య చెప్పింది. విని నవ్వాడు పెద్దగా. అంతలో వడ్డీవ్యాపారి నరసయ్య

ఆత్మక



గారు వచ్చి సామాన్లయినా యిచ్చి బాకీ చెల్లించమన్నాడు. భార్య బ్రతిమాలింది. నాలుగురోజు లాగమని. ఆయన కాదు కూడదని పెద్దగా అరవసాగాడు.

"ఏయ్! మనిషీ! అరవకు. నీక్కనపడే సామానంతా పట్టుకుపో! ఇంకా చాలక పోతే-ఇదుగో మా నాన్న కుక్కి మంచం చిరిగిన కోటూ-నా పాత పాంటూ అన్నీ బండి మీద తీసుకెళ్ళు! ఊ! త్వరగా! త్వరగా! నిమిషంలో అయిపోవాలి! కమాన్! ఆ! డార్లింగ్! సీతా! నువ్వూ పిల్లలూ కాస్త బయటకు వెళ్ళండి! ఇల్లు కూడా పీకి బండిమీద వేసేస్తాను! అప్పు తీరిపోతుంది! ఓ. కె. మిస్టర్ నరసయ్యా! కారీ ఆన్! నిలబడ్డావేమిటయ్యా! నాకో డిగ్రీ వుంది. యం. ఏ దాన్నికూడా పట్టుకుపో! కమాన్!" రామారావు పెద్దగా అరిచారు.

సీత అతని వైఖరి చూసి భయపడి పోయింది.

నరసయ్యగారూ ఖంగారుపడ్డాడేమో మళ్ళీ వస్తానంటూ వెళ్ళిపోయాడు!

"పూర్ మాన్! వెళ్ళిపోయాడేం! డార్లింగ్!"

"ఏమండీ! ఎందుకల్లా మాట్లాడుతున్నారు? ఒంట్లో బావుండ లేదా? ఒరేయ్ చంటీ, డాక్టర్ని పిలుచుకురారా!" సీతకు భయంతో దుఃఖం ఆగడంలేదు. ఆ మాట వినగానే, ఆమె ఏడుపు చూసి రామారావు విలన్‌లా నవ్వాడు.

"దట్సాల్‌రైట్! యాక్షన్ బావుంది. నిజంగా పతివ్రతవంటే నువ్వేనోయ్!

వే ఎండా తిండీ తిప్పలుంటే సావిత్రీ. దమయంతీ, ద్రౌపతీ ఏదో పెద్ద త్రవతల్లా నటించేశారు. ఏనాడూ కడుపు ంపలేని మొగుణ్ణి యింకా ప్రేమిస్తున్న ు మనస్సు చాలా చాలా గొప్పదోయ్! ుయ్! దేవతల్లారా! ఓ ప్రపంచమా! మాడండి ఈవిడ నా భార్య. నేను ఆవిడకి ు సుఖాన్నీ యివ్వలేని బికారిని! ఈ రోజంతా పస్తు! అయినా నన్ను తిట్టదు! శపించదు! పైగా నాకోసం ఏడుస్తోంది! మీ దేవత లోకంలో యిలాంటి పతి వ్రతలు ఒక్కరంటే ఒక్కరున్నారా? లేరోయ్! లేరు! అదే నా గొప్ప! సారీ! నా సీత గొప్పతనం సారీ నా దేశం యొక్క గొప్పతనం."

అతని మాటలు వింటూంటే సీతకి భయం ముంచివేసింది.

"కాస్త మజ్జిగ తాగండి పైత్యం చేసిందేమో!" అంటూ గ్లాసు అందించింది.

"ఐవాంట్ విస్కీ! రమ్! ఓడ్కా! బ్రాందీ ఇలాంటి చచ్చురకం నీళ్ళు నా కక్కర్లేదోయ్! ఒరేయ్ బాయ్ ఎం.ఏ. రామారావ్! యమ్. ఏకి గుమాస్తా ఎం.ఏకి ఆఫీసరు రూంలో నుంచి ఓ విస్కీ సీసా పట్టుకురారా! టెల్ హిమ్ టు సెండ్ టు బాటిల్స్ వాడికి యింగ్లీషు రాదు-తెలుగులో ఏడువు! రెండే రెండు విస్కీ సీసాలు పంపమను లేకపోతే వాణ్ని నా ప్రమోషను వాడి బావమరిదికిచ్చిన వాణ్ని-వాడి డబ్బునీ వాణ్ని కాపాడే పై ఆఫీసర్నీ షూట్ చేసి పారేస్తానని చెప్పు! ఐ విల్ కిల్ దెమ్!

కమాన్! మైడియర్ యంగ్ గన్! బ్రింగిమీ ఏ గన్ ఆర్ పిస్టల్! ఈ మనుషుల్లో రకరకాలున్నారు. ఎదుటివాడి రక్తాన్ని డబ్బుగా మార్చి దర్జా లొలికించే మా ఆఫీసరుల్లాంటి వాళ్ళని — సోమరి పోతుల్ని—చీడ పురుగుల్ని కాల్చి-భస్మం చేసి గంగలో కలిపేస్తాను? అరే! ముహూర్తం బావుంది - అమావాస్య!"

అతని నోటికి అడ్డే లేనట్లు మాట్లాడేస్తున్నాడు. సీత పైటకొంగు నోటి కడ్డం పెట్టుకుని నిశ్శబ్దంగా ఏడవసాగింది. పిల్లలందరూ భయం భయంగా చూస్తూ తల్లిని కావిలించుకుని నిలబడిపోయారు.

పక్కింటి వారబ్బాయిని పిలిచి డాక్టరికి కబురంపింది. డాక్టరు రాగానే రామారావు మర్యాద చేశాడు మామూలుగా వున్నట్లే.

"కొంచెం అప్‌సెట్ అయ్యారమ్మా! అదే మనసు స్థిమితంగా లేదు! రేపు ఓ సారి క్లినిక్‌కి తీసుకురా! చూద్దాం!" అన్నాడు డాక్టరు.


సీతకి తలమీద పిడుగుపడినట్లయిందా మాట వినగానే.

"సీతా! ఈ డాక్టరికి డబ్బు చేతిలో పడితేనే రోగం అంతు తెలుస్తుంది. మందు లివ్వాలని గుర్తుకొస్తుంది.

ఆఫ్టరాల్? వాళ్ళంతా డాక్టర్లోయ్! డబ్బు చూసిగానీ పెదవివిప్పని గొప్ప జ్ఞానులు!" అన్నాడు శాంతంగా.

"ఆయన అలాంటి వారు కాదులెండి! మీరు కాసేపు పడుకోండి!" సీత బ్రతిమాలింది. ఇంటి పైకప్పుకేసి చూస్తూ ఎప్పటికో కళ్ళు మూసుకున్నాడు.

ఉదయం లేవగానే ఎప్పటిలా సీతని



మాట్లాడించాడు. ఆమె గడిచిపోయిన రోజున అతని మాటలన్నీ గుర్తుచేద్దామనుకుంది. కానీ భయంతో ఆగిపోయింది.

బియ్యం అప్పు తెచ్చాననీ చెప్పలేదు. సాయంత్రానికి కావలసిన సామాన్లూ చెప్పలేదు. డాక్టరు అతని మనస్సు ప్రశాంతంగా వుండాలి అన్నాడు. అందుకే నిశ్శబ్దంగా వుండిపోయింది.

ఆఫీసుకి వెళ్ళొద్దని బ్రతిమాలింది. కానీ వినకుండా బయల్దేరాడు. వెళ్ళగానే ఆఫీసరు రూమ్‌లోకి వెళ్ళాడు - దర్జాగా కాలుమీద కాలు వేసుకుని కుర్చీలో కూర్చున్నాడు. అతడంతవరకు అలా ఏనాడూ ఆఫీసరు కుర్చీలో కూర్చుని ఎరుగడు కలలోకూడా.

పదిన్నర కాగానే ఆఫీసరు వచ్చాడు. తన సీట్లో కూర్చున్న రామారావుని చూసి ఘండిపోయాడు కోపంతో, ఆశ్చర్యంతో.

"కమాన్! మైడియర్ బోయ్! ఆఫీసుకి లేటుగా రావడం తప్పుగాదులే! మొన్న ఏదో సలహా యిచ్చావ్ చూడూ! అదే! బట్టలు కుట్టించెయ్యమన్నావ్! ఓ నాలుగు వందలిలా పారెయ్! రెండు సూట్లు కుట్టించాలి!" అంటూ విలాసంగా సిగరెట్ పొగ ఆఫీసరు ముఖంమీదికి వూదాడు.

"ఐసే-గెటవుట్!" అరిచాడు ఆఫీసరు.

"హుష్! అరవకు! కోపం నీకే కాదు! నాక్కూడా వస్తుంది! రామారావు యమ్.ఏ అని నీకు తెలుసా? వాడికి ప్రమోషన్ యిన్నేళ్ళనుంచీ రాకపోడానికి కారణం నువ్వేగదూ? అలాటపుడు నాక్కావలసిన డబ్బంతా నువ్వే యివ్వాలి! ఓకే?"

ఆఫీసరుకంతా చిత్రంగా వుంది. ఏనాడూ నోరెత్తని రామారావు అలా అతణ్ణి

నిలదీస్తోంటే ఊపిరాడ్డం లేదవ్వించింది. ప్యూను రంగన్నని పిలిచాడు.

"రంగన్నా! రామారావుకి పిచ్చెక్కినట్టుంది-రిక్షా పిలిచి యింటికిపంపించిరా!" అన్నాడు.

ఆఫీసులో వున్నవాళ్ళంతా లేచి వచ్చారు. రామారావు తన ధోరణిలో తానున్నాడు.

"ఫ్రెండ్స్! వినండి! ఈ అఫీసరుకి నేను పది విస్కీ సీసాలిచ్చాను! వెయ్యి రూపాయలు జేబులో పెట్టాను. అయినా ప్రమోషన్ ఇవ్వనన్నాడు! ఈరకం దొంగలు రాక్షసులని తెలుసుకోండి. రంగన్నా! కమాన్! వాడింట్లో అంట్లు తోమకు. వాడి కాళ్ళు పట్టడం మానెయ్! నీ కష్టాన్నలా యీ మూర్ఖుడికి దానంచెయ్యగూడదోయ్!"

నలుగురూ వింటున్నారన్న వూహలో ఆఫీసరు ముఖం తెల్లగా పాలిపోయింది. నుదురంతా చెమటతో తడిపిపోయింది. రామారావుని నలుగురైదుగురు పట్టి బలవంతాన రిక్షాలో కూర్చోబెట్టారు.

ఇల్లు చేరగానే సీతచూసి గుండెలు బాదుకోసాగింది — భయంతో—ఆందోళనతో—వెంటనే ఆ రిక్షాలోనే డాక్టరు దగ్గరికి తీసుకు వెళ్ళింది.

"పరిస్థితులు బాగా లేవనుకుంటాను. మీ యింట్లో. మనసు స్థిమితంగా లేదమ్మా! ఇక్కడ లాభంలేదు. విశాఖపట్టణం వెడితే మంచిది" అన్నాడు డాక్టరు.

"అయితే .. ఆయనకి పిచ్చా! డాక్టరుగారూ?" సీత ప్రాణా లరచేతిలో బెట్టుకుని అడిగింది.

డాక్టరు తల వూపాడు 'అవునని'. ఆమె గుండెలు పగిలిపోయాయి దుఃఖంతో ఎవర్ని నిందించాలో తెలియక తనను తానే తిట్టుకోసాగింది.


రానురాను రామారావు పిచ్చిధోరణి ఎక్కువైపోయింది. రోజులు గడవక పెద్దకొడుకురిక్షాతొక్కడం నేర్చుకున్నాడు. ఆ గుంటూర్లో అతని సంపాదనే కుటుంబానికి ఆధారమైంది. ఉన్న ఆస్థి అమ్మి అప్పులు తీర్చేసింది.

రామారావు వున్నట్లుండి ఓనాడు ఇల్లు వదిలి పారిపోయాడు. ఊరంతా తిరిగింది సీత - ఎక్కడా అతని జాడే లేదు-ఓగోడ మీద మాత్రం వ్రాశాడు—

"ఒరేయ్! మనిషీ! నీకంటే చెట్లూ, చేమలు నయంరా! చెట్లు ఆస్తులకోసం కురుక్షేత్రంలో యుద్ధం చేయలేదురా! చీమలు తోటి చీమల్ని చంపి నూకల్ని ఎత్తుకుపోవడం లేదోయ్!

నీకో భార్య, పిల్లలు, సంసారం, బాధ్యతలూ, ఎందుకురా ఇవన్నీ నువ్వు చదువుకున్నావా? ఏయ్ నిజంచెప్పు. ఓ.కె. ఏం చదివావ్? యమ్.ఏ. ఉద్యోగంవుందా? ఏ దేశంలో పుట్టావ్? గుమాస్తాగానే పుట్టి గుమాస్తాగానే చస్తావా? అందుక్కారణం నువ్వే యస్. నువ్వేరా! మూర్ఖుడా? పోషించలేని వాడివి పెళ్ళెందుకు చేసుకున్నావ్? ఆ. చెప్పరా మనిషీ. సరే పిల్లల్ని కన్నావ్ బావుంది మరి వాళ్ళకి తిండేదోయ్.

నీకు వుద్యోగం పెద్దది రాలేదా?కారణం ఎవరు? ఆఫీసరుగదూ? ఓ రిక్షా లాక్కపోయావా? రాత్రుళ్ళు? ఓహో! నీదేశంలో మనుషులకి అభిమానం జాస్తిగాబోలు. బ్రతకడానికి ఎన్నో మార్గాలున్నాయిరా. ఎన్నో మంచివి! తెలుసా! మరి నువ్వెందు



కలా గడ్డితింటావ్!

నీ పేరేమిటి? సత్యనారాయణా? హరిశ్చంద్రుడా? రామారావా? ఏవిటీ? అన్నీ నీపేర్లే. హ్హా హ్హా-!! ఎంత గొప్ప మోస గాడివిరా? నువ్వు.

పైకేమో మంచిదనం ముసుగూ?లోన ఎదుటివాడి పీకనులిమి రక్తం తాగడమా?

నాలుగు మేడలున్నా నా గుడిసె పీకి పారేపి సత్రం కట్టి - దాంట్లో ఓ బాబాని పెట్టి - గుడిగా మార్చెసెయ్. అదే హోట లయిపోతుంది. రాత్రంతా సారా పట్టించి పగలు ఒంటినిండా విభూది రాసుకుని, ఓ నాలుగు జడలు నెత్తి కంటించుకుని, రుద్రాక్షమాల మెళ్ళో వేసుకో! పేరు శంకరావతారులైన - సాంబశివ యోగి! ఓ.కే. ఓ చిన్న మాటరోయ్! ఈమధ్య బాబాలందరూ పట్టుబట్టలే వేసుకుంటు న్నారు మరి! బూడిద రాసుకున్న నీవైపు ఎవరూ చూడరేమో! డన్‌లప్ పరుపుమీద కూర్చో! ఓవిమానం నీ వాకిట్లోవుంచుకో! ప్లేటు మార్చెయ్! నీ అదృష్టం చూడిక!

కాశీపట...

వాపికెక్కిన యోగేశ్వరుడున్నాడురా
చెప్పేవన్నీ చెయ్యడు బాబూ!
చేసినదేదీ చెప్పడు బాబూ!
దేవుడి పేరిట వెలసిన దెయ్యమై
రాముడి కథ చెబుతాడు!
రాక్షసుడై రాజ్యం చేస్తాడు!"

ఇదోయ్! మన దేశం! చదువు రా! వాళ్ళు. చదువులేనివాళ్ళు. ఉన్నా బ్రతక లేని వాళ్ళు. బాబాలు. మంత్రులు. మహ రాజుల్లా బ్రతికే శ్రీమంతులు. మేడలు. ఆ నీడన రోజూ పడిపోయే గుడిసెలు. ఆ గుడిసెల్లో ఎన్నో ఆకారాలు, అందులో గుండెలు. ఆ గుండెల్లో బాధలూ భయాలూ. ద్వేషాలూ, పిచ్చి. కక్ష, దయాధర్మాలు. నాకీ దేశం మీద అందుకే యింత మమకారం ఇది నాకు స్వర్గం—నా ఆత్మకథ వింటారు నా వాళ్ళంతా ఎందుకు వినరూ నేనువాళ్ళమనిషినేగా—

నిజం!! నేను ....మనిషినేనా?"

లోకానికి శుభాకాంక్షలతో రామారావు.

చదువుతూంటే సీతకి ...

సప్తపది

ప్రేమకి తాత్పర్యం వెదకడానికి ప్రయత్నించకు నేస్తం
అర్థం వెదకబోతే అర్థాంతరంగా శలవు తీసుకొంటుంది
స్వరాల్ని మేళవించే మురళిపెదవి తాకితే మధురంగా పలుకుతుంది
కళ్లతో చూస్తే కట్టెపుల్లగానే దర్శనమిస్తోంది—

ప్రేమ ఓ అందమయిన అనుభవం
హృదయాన్ని అర్దgంచేసే ఆలోచన
దాన్ని గుర్తు పట్టి, గుర్తుపెట్టడానికి ప్రయత్నించకు—
హృదయాలు మాట్లాడుకొనే తియ్యటి భాష అది
అందరిముందూ బోనులో నిలబెట్టే ముద్దాయి కాదు

మట్టి బెడ్డను మణిదీపంలో వెలిగించే మంత్రదండం
మనస్సును పవిత్రమయిన దేవాలయంగా మార్చే వింత శక్తి
అంతర్ చేతనను ఆహ్లాద పరిచే దైవం
జీవితాన్ని జీవనయోగ్యం చేసే పనిముట్టు—
అది కాలానికి కొత్త రుచిని అపాదించే పరిమళం
హృదయానికి కొత్త అర్థానిచ్చే పరిణామం
ఆనందానికి శబ్దార్థ చంద్రిక మరిచిపోయిన అర్థం
ఆలోచించకుండా అంగీకరించకపోతే తలవొంచుకునే ముగ్ధ—

వయస్సు ముంగిట్లో కళ్లు విప్పే తియ్యటి ఉదయం
నీ కౌగిట్లో, నా పలకరింతలో
నీ సన్నిధిలో, నా కళ్లలో
చీకటి రాత్రి నీ తలగడమీద వొలకపోసే కలల్లో
నన్ను ప్రతీ క్షణం కలుసుకునే నీ ఆలోచనల్లో
నీ సరసన నీ ఉనికిలో
నీకై నా మనికిలో
హృదయాన్ని పూరించే నీ చిరునవ్వులో
నీ స్పర్శకై ఆరాట పడేలా మునివేళ్లలో
నీకోసం ప్రపంచాన్ని వెదుక్కునే నా కనుకొలకుల్లో
వణికే నీ హృదయంలో
తొణికే ని సిగ్గులో

అనుక్షణం నిన్ను పలకరించే అంతర్వేది ప్రేమ
నీ సాహచర్యానికి నా స్నేహం పెట్టుకున్న మరోపేరు ప్రేమ.

—గొల్లపూడి మారుతీరావు

ప్రతిబింబం



సింగరాజు రామచంద్రమూర్తి

సైకిలుకి తాళంవేసి లోపలికి వచ్చిన శ్రీకాంత్‌కి అక్కడ కనబడ్డ దృశ్యం చూడముచ్చటగా ఉంది.

టేబుల్ ఫాన్ తిరుగుతోంది. ఆ ధాటికి ఆగలేక ముంగురులు ఆమె ముఖంతో దోబూచులాడుతున్నాయి. కళ్ళలో వెంట్రుకలు పడుతున్నా లెక్క-చేయకుండా తదేక దీక్షతో చేతిలోని పుస్తకం చదువుతోంది కౌసల్య. బోర్లా పడుకుని, రెండు కాళ్ళూ ఆడించుకుంటూ చదువుతున్న ఆమె అందం అతడిని ముగ్ధుడ్ని చేసింది.

ఒక్క అడుగు ఆమెవైపు వెయబోయి ఆగాడు.

ఆ ఇంటికి పెద్దదిక్కుగా, ఆమెకి అధిపతిగా తన బాధ్యత గుర్తుకొచ్చిందతనికి!

అంత చప్పుడయినా ఆమెకి మనిషి లోపలికి వస్తున్నాడన్న ధ్యాసయినా లేక పోతే ఎలా? తను కనుక సరిపోయింది. ఎవడన్నా దొంగ వస్తే? 'తనామెకు పాఠం నేర్పాలీ రోజు' అనుకుని నేరుగా ఇంటిలోకి వెళ్ళిపోయాడు—దొంగలా మెల్లిగా.

అన్నం పెట్టుకుని తిని, కావాలని చిన్న చిన్న చప్పుళ్ళుకూడా చేశాడు. ఎక్కడా చలనం లేదు కౌసల్యలో! ఇక పాఠం చెప్పవలసిన కాలం ఆసన్న మయిందని ముందు గదిలోకి వచ్చి చిన్నగా దగ్గాడు.

పుస్తకంలోంచి చూపు మారలేదు.

దగ్గరగా వచ్చి "కౌసల్యా" అంటూనే ఎత్తుగా ఉన్న ఆమె వెనక భాగంమీద చిన్నగా చరిచాడు.

పుస్తకంలోంచి తలతిప్పి "మీరా, ఎప్పుడొచ్చారు?" అంది.

"రెండు రోజులయింది." అని మంచంమీద కూర్చున్నాడు.

ఫక్కున నవ్వి గభాలున ఇటు తిరిగి అతని ఒడిలో తలపెట్టుకుని పడుకుంది కౌసల్య. "అప్పటి నుంచి నిలబడే ఉన్నారా!" అనడిగింది నవ్వుతూ.

నీరయిపోయాడు శ్రీకాంత్. "అది కాదు కౌసల్యా ..."

"అబ్బ ఎంత బావుందనుకున్నారు ఈ నవల! నేనిప్పుడు చదువుతున్న సీన్ చెబితే మీరు శలవుపెట్టి మరీ చదువుతారు."

"తోటలో సెలయేరు ప్రవహిస్తోందిట. ఆ తోటకి యజమాని బాగా చదువుకున్న కుర్రాడు. అందులోకి అందమయిన అమ్మాయి వచ్చింది. సెలయేరు పక్కన పడుకుంది "

"ఆ అమ్మాయి కెక్కడా ఇల్లులేనట్లు అక్కడ పడుకోవడమేమిటీ సిల్లీ!" అన్నాడు శ్రీకాంత్.

"అన్నీ మీకు శంకలే!" అంటూనే నవలలోకి జారిపోయింది.


నిట్టూర్చి మెల్లగా ఆమె తల దిండు మీదకి జరిపి, లేచి నిలబడ్డాడు. "తలుపే సుకో మరి."

"ఒక్క నిముషం. వచ్చేస్తున్నాను. మీరు పదండి" అంది తలెత్తకుండానే. శ్రీకాంత్ బయటికొచ్చి, తలుపు బయట నుంచి లాగి గడియపడేలా చేసి వెళ్ళి పోయాడు.

తరువాత రోజు మధ్యాహ్నం ఆఫీసు నుంచి వస్తూ భయపడ్డాడతను. మళ్ళీ ఎటువంటి దృశ్యం చూడవలసి వస్తుందో నని! కౌసల్యని అతను ఏమీ అనలేదు. ఏరికోరి పెద్దలలో పోట్లాడి, కట్నం లేకుండా చేసుకున్న పిల్ల ఆమె 'ఆమె అందమే వేయి కట్న కానుకల పెట్టు' అనుకున్నాడతను.

తలుపు వేసి ఉండడంతో పెద్దబరువు గుండెలమీదనుంచి దించినట్లయిందతనికి.

తలుపు తీయడమే వెన్నెల విరిసి నట్లుగా నవ్వింది కౌసల్య "చూశారా ఈ



రోజు ఎంత జాగ్రత్తగా ఉన్నానో - కాని ఒక రిక్వెస్టు!" అంది.

"చెప్పు" అన్నాడు శ్రీకాంత్ బూట్లు విప్పుకుంటూ.

సాయంత్రం సినిమా రిలీజవుతోంది. మహిళామండలి వాళ్లు బెనిఫిట్ షో కింద టికట్లు అంటగట్టారు - మనిద్దరికీ తీసుకున్నాను."

"సరే, అలాగే!"

"అయితే - ఈనవల చదివేసి, సినిమా ఎలా తీశారో ఎక్కడెక్కడ మార్చారో చూడాలి! అందువలన ఈ నవల మా ప్రియంవద దగ్గర సంపాయించాను. అదీ ఎక్కడో అడుక్కొచ్చిందిట! నేను చదివాక వాళ్ళ ఆంటీ ఒకావిడ చదవాలిట ఇదంతా సాయంత్రానికి కయిపోవాలన్న మాట!"

"ఇంతకీ ఏమిటంటావు!"

"నేనీ నవల మరో గంటలో వాళ్ళకిచ్చేస్తానని తెచ్చానుగదా .మీరు అన్నం పెట్టుకుని — అన్ని రెడీగా పెట్టేశాను కంచంతో సహా—ప్లీజ్" అంది.

నవ్వాడు శ్రీకాంత్ "ఇంతే కదా! అలాగే దానికింత చెప్పాలా. అయితే సాయంత్రం పిక్చర్‌కి నేను రాలేకపోవచ్చును." అన్నాడు బెరుగ్గా. అయితే ఆ మాటకి కౌసల్య ముఖం విప్పారడం అతన్ని కొంచెం బాధపెట్టింది.

"పోన్లెండి, వర్రీ కాకండి. నేనూ వాళ్ళతో కలిసి వెడితే హాయిగా చర్చించుకుంటూ చూడవచ్చును. ఎంత బావుందంటారు నవల. సినిమా ఎలా తీశారో ఏమిటో—ఏ మాత్రం మార్చినా పాడయిపోతుంది" మంచం మీదికి వాలి పుస్తకంలోకి జారిపోయింది.

శ్రీకాంత్ వంటింటిలోకి వెళ్ళాడు -

విజ్ఞానంవలన వినయం

కృషివలన విజయం

శిక్షలేని క్రమశిక్షణ

వివేకంతో విద్య సాధించటం

పూర్ణా ట్యుటోరియల్ కాలేజి

లక్ష్మీపురం, గుంటూరు-2.


ఫోన్ : 21223

నర్సరీ నుండి ఇంటర్ వరకు అన్ని క్లాసులకు,

సైనిక్ స్కూల్స్, N.C.E.R.T వారి పోటీ పరీక్షలకు,

అత్యుత్తమ శిక్షణ కలదు.

డైరెక్టర్ :	ప్రిన్సిపాల్ :
శ్రీమతి జి. సుజాత	గింజుపల్లి పూర్ణచంద్రరావు
M.A.,B.Ed.,	M.A.,LL.B.,B Ed.,



అక్కడి దృశ్యం చూసి అతను తెల్లబోయాడు.

పాలు స్టవ్‌మీద పెట్టినట్లుంది కౌసల్య- అవన్నీ పొంగి నేలమీద ప్రవహిస్తున్నాయి. ఆ ప్రవాహానికి స్టవ్ ఆరిపోవడం అదృష్టం.

"కౌసల్యా" అని ఒక్క అరపు అరిచి అంతలోనే సర్దుకుని "కౌసల్యా" అని సౌమ్యంగా పిలుస్తూ ముందు గదిలోకి వెళ్లాడు శ్రీకాంత్. "పాలు పొంగి పోయాయి చూడలేదూ?" అన్నాడు.

"అయ్యో, ఎప్పుడూ?" అంది.

"కనీసం పాలు పొంగిన వాసనయినా వేయలేదా?" బాధగా అడిగాడు.

"ఈ నవల కోసం నే వెళ్ళినప్పుడు పొంగి ఉంటాయి—ఇదయి పోగానే నేను కడిగి బాగు చేస్తాలెండి" అంటూనే చదవడంలో నిమగ్నురాలయింది.

మరు రోజు శ్రీకాంత్ ఇంటి కొచ్చే సరికి మహిళా మండలి సర్వ సభ్య సమావేశంలా ఉంది ఇంట్లో! . వాకిట్లోనే నిలబడి పోయాడు. అతన్ని చూసి సభలోని కొంచెం పెద్ద తరహా వాళ్ళు—పరాయి మగాడి ఎదుట అలానే కూర్చుండిపోవడం సభ్యత కాదన్న అభిప్రాయం ఇంకా కల వాళ్ళు—లేవబోయారు.

"ఫరవాలేదు పిన్నిగారు కూర్చోండి—మా వారే!" అంటూ సర్ది బయటికొచ్చింది కౌసల్య.

"'మా వార'యితే మగాడు కాదంటావా?" అడిగాడు శ్రీకాంత్.

ఫక్కున నవ్వింది. "కాదంటే నేనూరుకుంటానా? .. ఒక్క రోజుకి అలా సందులోంచి ఇంట్లోకి వెళ్ళండి—మంచివారు కదూ!" అంది.

"అలాగే లే" అంటూ వెళ్ళాడు

ఆ ఊరు పేరేమిటో చెప్పండి

ఈ భూమి బాగుపడేదెప్పుడు, యీ తల్లి పండేదెప్పుడు,
నా పిల్లలు తినేదెప్పుడు, దరిద్రం తీరేదెప్పుడు?
చేతి కందిన పట్టా నోటికందుతుందా లేదా అని సిరిపురపు
కాశయ్య ఆలోచనలో పడ్డాడు.

అతనొక్కడే కాదు, ఆ వూళ్ళో యింకా చాలమంది హరిజనులు
అలాగే అనుకున్నారు.

కాశయ్య కుటుంబం రాత్రింబవళ్లు శ్రమపడి ఆ రెండె
కరాలు బాగుచేసుకున్నారు. అందరికీ ఆదర్శమయ్యారు...
ఆ తరువాత ప్రభుత్వం ఏమైనా ఆదుకున్నదా...
ఆ రాళ్ల నేల పండిందా?... ఆ కుటుంబం
దరిద్రం తీరిందా?

ఎవరో చెప్పడం దేనికి? స్వయంగా వెళ్లి చూడండి.
పత్రికా ప్రతినిధులు వెళ్ళి వచ్చారు. అడిగి తెలుసుకోండి.

ఆ వూరు ఏ వూరో చెప్పలేదే...
అలాంటివి చాల వున్నాయి. తెనుగు దేశంలో ఏ ఊరు వెళ్ళినా
తెలుస్తుంది.

ఆ కాశయ్య తన చేలో విత్తనాలు చల్లాడు చూశారూ...
అవే ఒక నిరుపేద కుటుంబ సౌఖ్యానికి ఆదిబీజాలు
తెలుగు నేలలో పేదతనం నిర్మూలనానికి తొలి బీజాలు.

శ్రీకాంత. నలుగురితో పరిచయాలు పెంచుకుని కాలక్షేపం అయేలా చూసుకోవడం అతని కిష్టమే కాని ఇది కొంచెం మితిమీరి నట్లనిపించింది!

మొత్తానికి కాపరం పెట్టిన నెలరోజుల కల్లా అత నొక కార్యక్రమానికి అలవాటు పడిపోయాడు. ఉదయాన్నే లేవడం చిన్నతనం నుంచీ అలవాటు కనుక—బాయిలర్ అంటించడం కూడా కొత్తగా అలవాటు చేసుకున్నాడు. ఆ చేత్తోనే తలుపు తీస్తే పనిమనిషి అంట్లు తీసుకుపోయి తోమి మళ్ళీ లోపల పెట్టేస్తుంది. మధ్యాహ్నం అన్నీ సిద్ధంగా పెడితే అతనే అన్నం పెట్టుకుని తినేస్తున్నాడు. మధ్య మధ్య కౌసల్య నలుగురితో కలిపి సినిమాకివెళ్ళిన రోజున—మళ్ళీ వచ్చి ఇబ్బంది పడడం దేనికని అతనే అన్నం కూడా పడేస్తాడు! "ఎందుకండి, నే వచ్చి పడేద్దును కదా!" అని కౌలస్య అంటుందేమోనని మొదట ఆశ పడ్డాడు. కాని ఆమె ఆ మాట అనక పోవడంతో దానికి అలవాటు పడ్డాడు.

సాయింత్రం తరువాత తన కోసం ఎదురు చూస్తుండేది గాని మధ్యాహ్నం పూట అభిమాన రచయిత్రుల నవలల మధ్యనో, చుట్టుపక్కల ఆడవాళ్ళ మధ్యనో ఉంటుండే కౌసల్య తనకి దూరం అయిపోతున్నట్లు బాధ పడసాగా డతను. అధవా ఎప్పుడన్నా దగ్గరసా వెడదామన్నా, చుట్టూ ఉన్న పుస్తకాల్లోంచి రచయిత్రులు తన్ని చూస్తున్నట్లు ఇబ్బందిగా అనిపించే దతనికి!

దేనికయినా ప్రత్యక్షానుభవం కావాలన్న నమ్మకం గలవాడు శ్రీకాంత్. పది మాటలు చెప్పేకన్న ఒక్కసారి చూపిస్తే మనస్సుకి తెలికగా హత్తుకుంటుందన్నది అతని సిద్ధాంతం.

అందుకే ఒక రోజు మధ్యాహ్నం ఇంటికి వస్తూనే "వారం రోజులు శలవు పెట్టాను కౌసల్యా. సాయింత్రం మనం మీ ఊరు వెడుతున్నాం" అన్నాడు.

పుస్తకంలోంచి తలెత్తి "మా ఊరా?" అంది కౌసల్య.

"అవునోయ్—మీ అమ్మగా రింటికి! రెడీగా ఉండు. టికట్లు రిజర్వ్ చేయించాను కూడా" అన్నాడు.

ఛంగున లేచింది మంచం మీదనుంచి కౌసల్య.

కౌసల్యని కాపరానికి తెచ్చుకున్న తరువాత అత్తవారింటికి రావడం అదే అతనికి ప్రథమం. అక్కడి వాతావరణం, పద్ధతులూ అతనికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగించాయి. అత్తగారిని గురించి తన తల్లి వాళ్ళు చెప్పింది వినడమేగాని ప్రత్యక్షంగా వాళ్ళ దిన చర్య చూడడం అతని కదే ప్రథమం.

అందుకే అతనికి చాలా ఆనందం వేసింది—ఆశ్చర్యమూ వేసింది. రెండు రోజుల పాటు హోరా హోరీగా నిద్రపోయిన కౌసల్య బద్ధకంగా పడుకొని ఉన్నప్పుడు దగ్గర చేరి అన్నాడు శ్రీకాంత్ "కౌసల్యా, బద్ధకంతీరిందా?" అని.

"ఊఁ" అంది నవ్వుతూ.

"మనింట్లో అంత అలిసిపోయావా?"

"ఊఁ" అంది నవ్వుతూనే.

మనస్సు చివుక్కుమంది శ్రీకాంత్ కి. "కొంచెం ముఖ్యమయిన విషయాలు మాట్లాడుతున్నాను విను" అన్నాడు.

మత్తుగా అతని ఒడిలోకి తల జరుపు

కుని పడుకుంది కౌసల్య అయినా చలించ లేదు శ్రీకాంత్—డ్యూటీ ఫస్టనుకున్నాడు

"ఇక్కడికి వచ్చిన రెండు రోజులుగా నేను ఉదయాన్నే లేస్తున్నాను నీకా విషయం తెలియదనుకో! అప్పటినుంచి మీ ఇంటి పద్ధతులు చూస్తున్నాను ముఖ్యంగా మీ అమ్మగార్ని గమనిస్తున్నాను ఆవిడ చాలా కష్ట పడుతోంది ఇంటి గురించి" అన్నాడు

"అవును పాపం" అంది కౌసల్య

"ఉదయానే అయిదింటికి లేస్తారావిడ అప్పటినుంచి క్షణం కూడా తీరిక ఉండదు మీ నాన్నగారు ఏడు గంటలకి లేస్తారు ఆయనకి ఒళ్ళు వంగదనుకుంటా ఆవిడే ఆయనకి బ్రష్ మీద పేస్టు వేయాలి చెంబుతో నీళ్ళివ్వాలి-ముఖానికి అదయ్యే సరికి కాఫీ అందించుతుంది ఆ తరువాత ఆయన సిగిరెట్టు వెలిగించుకునేందుకు అగ్గిపెట్టె, బకట్టుతో నీళ్ళు తరువాత బాత్ రూం నీళ్ళు—ఆ వేడినీళ్ళు ఏ మాత్రం వేడిగా ఉన్నా ఆయన "సరుసూ" అని పిలుస్తారు తప్ప పక్కన ఉన్న చన్నీళ్ళు చెంబుడు అందులో పోసుకోరు టవలు అందించాలి పూజకి అన్నీ సిద్ధంచేయాలి భోజనం చేసినంతసేపు దగ్గిరుండాలి ఆవిడ తరువాత ఆవిడే బూట్లు వేస్తుంది "

పకపక నవ్వింది కౌసల్య "మీరు వచ్చి రెండు రోజులయింది నేను ఎన్నాళ్ళు, ఎన్నేళ్ళు ఉన్నా నంటారు ఇక్కడ?" అంది

"కరెక్ట్ మరి బాధ పడబోకు నేనడిగే దానికి మీ అమ్మగారు అండగా భర్తకి సేవలుచేసే పూర్వకాలపు పతివ్రతలాంటిది కదా, నువ్వామెని అనుసరించకుండా "

మధ్యలోనే అందుకుని "మా అమ్మే నాకు గురువు కాదని ఎవరన్నారు?" నవ్వుతూ అంది కౌసల్య

ఆశ్చర్యపడ్డాడు శ్రీకాంత్ "గురువా?"

"అవున్నా మా అమ్మే నాకు గురువు ఆవిడనే నా మనస్సులో పెట్టుకుంటాను" అని ఆగి "అద్దంలో ప్రతిబింబం ఎలా ఉంటుంది?" అనడిగింది శ్రీకాంత్‌ని

"అచ్చం వస్తువులానే ఉంటుంది "

"అంతేనా—మరి ఫిజిక్స్ లెక్చెరరు గారు తమరు" అంది నవ్వుతూ

"ఆఁ ఆఁ కుడి ఎడమగా మారుతుంది ప్రతిబింబంలో" అన్నాడు నవ్వుతూ శ్రీకాంత్

"అవునా—నేనూ మా అమ్మకి అంతే, ఎలా ఉండకూడదో నేర్చుకున్నాను మా అమ్మ దగ్గర, మరీ సేవలు చేసి మగవాడిని పాడు చేశారు అమ్మలాంటి వాళ్ళు నా అదృష్టం నా భావాలకి తగ్గట్టు వచ్చారు మీరు" అని నవ్వి "ఇక పాతివ్రత్యం మాటంటారా—'రాజశేఖరం' లాటి మీరుండగా నా పాతివ్రత్యాని కేం లోటండి బాబూ" అంది

మాట్లాడలేక పోయాడు శ్రీకాంత్ ఆమెని ఏమీ అనలేడు—అంత ఇష్టం అతనికి కౌసల్య అంటే అయితే అతని కొచ్చిన ఊహ ఒక్కటే—తన కూతురు మళ్ళీ కౌసల్యకి ప్రతిబింబం అవుతే—



పలు రంగాలలో ఆంధ్రప్రముఖులు

విజయనగరం ఆదినుంచీ కళలకు నిలయంగా నిలిచి, కళాపోషణకు పేరెన్నికగన్నది. విజయనగరంలో జన్మించిన శ్రీరాజా (అసలు పేరు శ్రీ పి.వి. రమణయ్య) పేరుకు తగ్గట్లుగానే కళాకారులను ఆదరించడం ద్వారా పేరు సార్థకం చేసుకొంటున్నారు.

1927 లో జన్మించిన శ్రీరాజా పారశాలా విద్య అంతగా నేర్వకపోయినా జీవితంలో ఉన్నతవిద్య నభ్యసించగలిగారు. మాతృభాష తెలుగే కాక హిందీ, ఇంగ్లీషు భాషలలోకూడా మాట్లాడగలగడం జీవిత పాఠశాలలోనే నేర్చారీయన. వ్యాపార రంగంలో కృషిచేసి విజయం సాధించడానికి డిగ్రీలక్కరలేదన్న విషయాన్ని నిరూపిస్తూ వ్యాపార రంగంలో విజయం సాధించిన శ్రీరాజా, ఆయిల్స్, ఆయిల్ సీడ్స్, ఆయిల్ కేక్స్ కమీషన్ వ్యాపారంలో ప్రసిద్ధిగాంచిన రాజారమణ్ లాల్ అండ్ కంపెనీ (మద్రాసు) భాగస్థులుగా వున్నారు.

రాజా సంతానం (ఇద్దరు కొడుకులు, నలుగురు కూతుర్లు) అంతా ఉన్నత విద్య నభ్యసిస్తున్నారు.

'నా కుటుంబంతోపాటు సుమారు 125 కుటుంబాలను నేను చేస్తున్న వ్యాపారం పోషిస్తోంది' అన్న శ్రీరాజా మాటల్లో వ్యాపార విజయంలో ఒక్క యజమానేగాక పనిచేసేవారుకూడా భాగస్థులేనన్న దృక్పథం ప్రతిఫలించింది.

శ్రీరాజా యూరపుఖండం, అమెరికా, జపాన్, మలేసియా, సింగపూర్, కువైట్ లెబనాన్ దేశాలను సందర్శించారు

మంచి స్నేహితులతో కాలక్షేపాన్ని ప్రధానమైన హాబీగా కలిగివున్న శ్రీరాజాకు మద్రాసులోని ఎన్నో సాంస్కృతిక సంస్థలతో సంబంధాలున్నాయి. కళాకారులను ప్రోత్సహించడంలో ఉత్సాహంగా ముందుకొచ్చే వ్యక్తి శ్రీరాజా.

"ఇతరులలో మంచినే చూడు, ఇతరులలో తప్పులు పట్టేందుకు మాత్రమే ప్రయత్నించకు. నీకు సాధ్యమయిన పరిధిలో ఇతరులకు మంచి చెయ్యి. ఏకోశానా మరొకరికి చెడు తలపెట్టకు. ఏ సత్కార్యానికైనా చేయూత నివ్వు" ఇదే శ్రీ రాజా జీవన వేదాంతం.

మద్రాసులో తెలుగు వారి సాంస్కృతిక కార్యకలాపాల నిర్వహణకు చక్కని స్వంత ఆడిటోరియం అత్యవసరమని భావిస్తున్న శ్రీరాజా, తెలుగు వారు సామరస్యంతో కృషిచేస్తే అది సాధించుకోవడం అంత కష్టమైన పని కాదని నమ్ముతున్నారు.

—పి. సరళాసూర్యారావు



మధురవాణి

వ్యాఖ్యాత కె వి. నాగేశ్వరరావు

అల్పానామపి వస్తూనాం
సంహతిః కార్యసాధికా
తృణైర్గుణత్వ మాపన్నైః
బధ్యన్తే మత్తదన్తినః 18

దుర్బలవస్తువులైనా ఒకటిగా కూడిన యెడల కార్యమును సాధించగలవు గడ్డిపోచలతో పెనవేయబడిన త్రాటితో మదపుటేనుగును కట్టివేయవచ్చును

దనాని జీవితంచైవ
పరార్థేప్రాజ్ఞ ఉత్సృజేత్
సన్నిమిత్తేవరంత్యాగో
వినాశే నియతే సతి 19

ప్రాజ్ఞుడు ధనమును, ప్రాణమును ఇతరులకై వదలవలయును మృత్యువు సంభవించియున్నప్పుడు మంచికొరకు ప్రాణములు త్యజించుట మేలు

శరీరస్య గుణానాంచ
దూరమత్యన్తమన్తరమ్
శరీరంక్షణ విధ్వంసి
కల్పాన్తస్థాయినో గుణాః 20

శరీరమునకును గుణములకును భేదము చాలగలదు శరీరము క్షణములో నశించును గుణములు ఆచంద్రతారార్కముగా నుండునట్టివి

యోఽధికాద్యోజనశతా
త్పశ్యతీహామిషం ఖగః
సఏవప్రాప్తకాలస్తు
పాశబన్ధం నపశ్యతి 21

ఏ పక్షి నూరు ఆమడల దూరము నుండి మాంసమును కనిపెట్టుచున్నదో ఆ పక్షి, కాలము సమీపించినపుడు పాశ బంధములను తప్పించుకొన్నజాలకున్నది

ఆరావప్యుచితం కార్య
మాతిథ్యం గృహమాగతే
చేత్తుః పార్శ్వగతాంఛాయాం
నోపసంహరతీ ద్రుమః 22

గృహమునకు వచ్చిన వ్యక్తి శత్రువైనను తగిన మర్యాదచేయవలెను వృక్షము తనను నరుక వచ్చిన వానికి కూడ నీడను యిచ్చును గదా!

నిర్గుణేష్వపి సత్వేషు
దయాంకుర్వన్తి సాదవః
నహిసంహరతే జ్యోత్స్నాం
చన్ద్రశ్చాణ్డాల వేశ్మనః 23

గుణహీనములైన ప్రాణులనుకూడ వృత్తములు ఆదరింతురు చాండాలుని గృహమునకు కూడ చంద్రుడు వెన్నెలను యిచ్చుచున్నాడు గదా!

ఏక ఏవ సుహృద్ధర్మో
నిదనేఽప్యను యాతియః
శరీరేణ సమం నాశం
సర్వమన్యస్తుగచ్ఛతి 24

ధర్మము ఒక్కటియే స్నేహితుడు ఇది చనిపోయిన వారివెంట వచ్చును మిగిలినవి అన్నియు శరీరముతో నశించును

యత్రవిద్వజ్జనోనాస్తి
శ్లాఘ్యస్తత్రాల్పదీరపి
నిరస్తపాదపే దేశ
ఏరణ్డోఽపి ద్రుమాయతే 25

ఎచ్చటైతే పండితులుండరో అచ్చట అల్పజ్ఞాని కూడా శ్లాఘించబడును వృక్షములేని ప్రదేశములో ఆముదపువృక్షము గొప్పవృక్షము గదా!

పరోక్షే కార్య హన్తారం
ప్రత్యక్షే ప్రియవాదినం
వర్జయేత్తాదృశంమిత్రం
విషకుమ్భం పయోముఖమ్ 26

పరోక్షమున కార్యమును చెడగొట్టుచు ప్రత్యక్షమున ప్రియముగా మాటలను చెప్పుచున్న వారు పయోముఖ విషకుంభమువంటి వారు అట్టి మిత్రుని త్యజించు టుత్తమము

దుర్జనేన సమంసఖ్యం
ప్రీతించాపి నకారయేత్
ఉష్ణోదహతి చాఙ్గారః
శీతః కృష్ణాయతేకరమ్ 27

దుర్జనులతో స్నేహముచేయరాదు వారిపై ప్రీతియు చూపరాదు నిప్పు వేడిగా నున్నపుడు కాలును చల్లనైనపుడు హస్తమును నలుపుచేయును గదా! □



రాజీ

సియస్. రావు

కొండయ్య పాలెంలో సూరన్న వంశం తాతలనాటి నుంచీ మోతుబరి వంశం

అయితే ఈ మధ్యకాలంలో రాఘవరావు వంశం మోతుబరి వంశం అయ్యింది

పాలానికి కొండయ్యాపాలెమూ అని పేరు రావడానికి కారణం సూరన్న ముత్తాత ఎవరో ఆ గ్రామానికి శంఖుస్థాపన చేయడమేనట?

సూరన్నకు ఈ నాటికీ వందెకరాల మాగాణీ వుంది కాలవ కింద పొలం కావడంతో రెండు పంటలూ పండుతుంది నలుగురైదుగురు పాలేర్లు, పదికాళ్ళ ఎడ్లూ రెండు ఆయిలింజన్లూ, పాడిదూడలతోటి సూరన్న కమతం చూడ ముచ్చటగా వుంటుంది అందుకే ఈ నాటికీ ఊళ్ళోని పేదాసాదా సూరన్నను పేరు పెట్టి పిలవకుండా 'పెదకామందుగార'నే పిలుస్తారు

రాఘవరావు అసలు పేరు రాఘవయ్య

పదేళ్ళ క్రితం అతను పాతికెకరాల ఆసామీయే! కాస్త చదువుకున్న వాడు కావటంతో వరి వ్యవసాయాన్నే కాకుండా కాంట్రాక్టులు కూడా చేపట్టాడు కాలం కలిసిరావడంతో లాభాలొచ్చాయి పాతికెకరాల కమతం అరవై ఎకరాలకి పెరిగింది ముతకపంచె, బనీను కట్టుకుని పొలంపని చూసుకునే రాఘవయ్య, ఖద్దరు వంచే, ఖద్దరు లాల్చీ వేసుకుని రాఘవరావుగా మారాడు అతని లక్ష్యం ఆ వూరికి తాను పెదకామందు అని పిలిపించుకోవడమే! రాఘవరావు ఆస్తి పెరగడంతోటి, సూరన్న ఆస్తి పెరక్కపోవడంతోటి యిద్దరి మధ్యా ఈర్ష్యలు పెరగడం మొదలైంది

ఆ రోజు___

రాఘవరావు పట్నం నుంచి వచ్చి స్నానం, భోజనం ముగించుకుని అరుగు మీద కవానీ బెంచిమీద కూచుని సిగరెట్టు కాల్చుకుంటున్నాడు

రాత్రి తొమ్మిది గంటలు కావస్తోంది ఉద్దారుడు వీరయ్య మరునాటికి ఎంత మంది కూలీలను పెట్టాలో కనుక్కుని అప్పుడే వెళ్ళిపోయాడు పెరట్లో గొడ్ల సావిట్లోని గొడ్లని నీళ్ళ పట్టి తొట్టిలో గడ్డివేసి పాలేరు వెంకడు రాఘవరావు దగ్గరకొచ్చాడు పై మీది తుండుతో చేతులు దులుపుకుంటూ "ఇంకనే యెల్లొస్తానండి'" అన్నాడు

ఊడుపులై పదిహేను రోజుల కావడంతో చేలకు నీరు పెట్టే రోజులవి కాలువకు ఎగువనున్న పొలాలు ముందుగా తడుస్తాయి దిగువనున్న పొలాలు తరువాత తడుస్తాయి ఆ కాలవకింద సూరన్న పొలం ఎగువన, రాఘవరావు పొలం సూరన్న పొలానికి దిగువనా వున్నాయి అందుకని రాఘవరావు "సూరన్నగారి పొలం తడిసిందట్రా?" అని అడిగాడు వెంకడ్ని

"ఇంకా రెండ్రోజులు పట్టేలా వుందండి! కొత్తనీరు రాకపోవడంతో కాలవంత ఒడిగాలేదు" అన్నాడు

"ఆయనగారి చేలు తడిసేసరికి మన చేలు ఎండిపోయేలా వున్నాయి యింతకీ ఆయన చేను ఏ మాత్రం తడిసివుంటుందా?" అని అడిగాడు రాఘవరావు

"సగంపైగానే తడిసివుండొచ్చండీ!" అన్నాడు వెంకడు

రాఘవరావు ఒక్క క్షణం ఆలోచించి "అయితే నువ్వెళ్ళి కాలవడ్డు తీసేసి ఈ రాత్రికి మన చేను తడుపు!" అన్నాడు రాఘవరావు


వెంకడు సరేననకుండా తటాపటా యించాడు

కారణం అది రివాజు కాకపోవడమే

"ఏమిట్రా బొమ్మలా నిలబడ్డావ్? నీక్కాదు చెప్పేది? వెళ్ళి చెప్పినట్టు చెయ్!" అని ఆదేశించాడు రాఘవరావు

వెంకడు "అది కాదండి' ఆడ్డు దగ్గర పెదకామందుగారి పాలేరు నారిగాడు కాపలావుంటాడు ఒకోసారి పెదకామందుగారుకూడా అక్కడేవుంటారు అందుకనీ " అని నసిగాడు

"చాల్లే! పిరికి తత్తుకొడకా? నారిగాడికి సమాధానం చెప్పలేవట్రా? వాడికున్న విశ్వాసం నీకుంటే మన చేలు ఎప్పుడో



తడిసేవి వెళ్ళి నే చెప్పినట్లు చెయ్ గొడవస్తే నే వస్తాను" అని రాఘవరావు లోపలి వెళ్ళిపోయాడు

ఆ మాటకి వెంకడి అహం దెబ్బతింది నిజానికి వెంకడు రాఘవరావు వున్నా లేకపోయినా నా బొందూ అని పాకులాడే మనిషి వాడికింకా పెళ్ళికాలేదు ఉన్నదల్లా ఒక్క తల్లి! తల్లికూడా మొన్న మొన్నటి దాకా కాయికష్టం చేసి బతికిందే ప్రస్తుతం జబ్బుపడి లేవటంలేదు నడుం కూడా వంగిపోయింది

యజమాని ఆదేశం ప్రకారం తెగింపుగా సూరన్నగారి పొలానికి నీరు పెట్టడానికి వేసిన అడ్డు దగ్గరికి వెంకడు వెళ్ళాడు

నారిగాడు లాంతరు చేత్తో పట్టుకుని చేత కర్రపుచ్చుకుని వేటకుక్కలా అడ్డు దగర కాపలావున్నాడు అడ్డు ఎక్కడో బెసిగినట్టనిపించి లాంతరు ఒడ్డున పెట్టి కాలవలోకి దిగి గడ్డితోటీ, మట్టితోటీ అడ్డును బిగదీసాడు నారిగాడు ఇంతలో వెంకడు అక్కడికి చేరుకున్నాడు

"ఏరా, యింతరాత్రికాడొచ్చావ్?" అని పలకరించాడు నారిగాడు వెంకడ్ని ఆ పలకరింపులో వందెకరాల కామందు పాలేరు కుండాల్సిన హుందావుంది

వెంకడు "మా కాపు చేనుకు నీరెట్టమంటేనూ " అన్నాడు

ఆ సమాధానంతో అరవై ఎకరాల రైతు అణుకువతనముంది

నారిగాడు వెటకారంగా నవ్వి, "పిచ్చిగాని ఎక్కిందేట్రా నీకు? మాచేను తడవకుండా మీ చేనుకు నీరెలా వత్తుందనుకున్నావ్? మీ కాపు కాంట్రాక్టులు మొదలెట్ట

వ్యవసాయం మరిచి పోయావేటి?" అన్నాడు

"అందంతా నా కనవసరం మాకాపు మా చేనుకు నీరెట్టమన్నాడు అడ్డు తీసి నీరు పెట్టే వెడతాను మా చేనుకు" అని కఱ్ఱ ఒడ్డునపెట్టి పైగుడ్డ తలకి చుట్టి కాలవలోనికి దిగటానికి పంచె ఎగ్గట్టాడు వెంకడు

నారిగాడు అది సహించలేకపోయాడు తాను అడ్డదగ్గర కాపలా వుండగా అడ్డు తీయడానికి వచ్చిన మొగాడు యింత వరకూ ఎవరూ తగల్లేదు అందుకే వెంకడు కాలవలోకి దిగకుండానే నారిగాడు కఱ్ఱ రెండు చేతులా పట్టుకుని వెంకడ్ని ఓ నెట్టునెట్టి "వెళ్ళి మీ కాపును రమ్మను" అన్నాడు

ఎందుకనో నారిగాడి ముందు నిలబడ్డానికి వెంకడికి ధైర్యం చాల్లేదు. వెంకడి మనసులో నారిగాడు వందెకరాల కామందు పాలేరు అన్నసంగతి అనుక్షణం మెదలుతూనే వుంది నారిగాడూ, తనూ పాలేర్లే అయినా తాను నారిగాడి ముందు చిన్న పాలేరుని అనే చిన్నతనం వాడి ధైర్యాన్ని దిగలాగుతోంది

వెంకడు తూలి నిలదొక్కుకుని, "సరే మా కాపును తీసుకొచ్చి అడ్డు తీస్తాను అడ్డు తీకుండా మాత్రం నిద్దరోతానని అనుకోకు" అని మొరాయించి రాఘవ రావు కోసం వెళ్ళాడు

వెంకడి కంటే కాస్త అనుభవం వున్న నారిగాడు కథ శృతిమించేలా వుందని గ్రహించి లాంతరు కఱ్ఱ అక్కడే వుంచి సూరన్నకోసం వెళ్ళాడు

వెంకడు రాఘవరావు నిలేపి జరిగిందంతా చెప్పాడు

రాఘవరావు కారాలూ మిరియాలూ నూరుతూ "చాతకాని తత్తుకొడక! ఆ నాగాడు కఱ్ఱతో గెంటితే అడ ముండలా తిరిగొచ్చేవా? కఱ్ఱ తిరగేసి ఒక్కటందు కొని అడ్డుతీసి రానక్కర్లేదు(టా? కేసొస్తే నే చూసుకుందును పద!" అంటూ వెంకడ్ని వెంటబెట్టుకుని బయల్దేరాడు

ఆ దూకుడులో రాఘవరావూ వెంకడూ అడ్డు దగ్గరికి ముందుగా చేరుకున్నారు రాఘవరావు ఒడ్డున నిలబడి "ఊ దిగు' అడ్డు తీసెయ్" అని వెంకడ్ని కాలవలోకి దించాడు


వెంకడు అడ్డు తీస్తున్నాడు అంత దూరంనుంచీ "ఎవడ్రా కాలవలోకి దిగి అడ్డు తీస్తున్నదీ?" అన్న నారిగాడి అరుపు వినబడింది అరుపుతో బాటు ఒక్క పరుగులో నారిగాడు అక్కడికి చేరుకున్నాడు కళ్ళముందు రాఘవరావు కనిపించివుండకపోతే నారిగాడు ఒడ్డునవున్న కఱ్ఱ అందుకుని వెంకడ్ని ఓ దెబ్బవేసే వాడే రాఘవరావుని చూసి నారిగాడు ఆగిపోయాడు

"మీరు దగ్గరవుండే ఏంటండీ పని?" రాఘవరావుతో అని "గట్టెక్కవేరా?" అంటూ గదమాయించాడు నారిగాడు

ఇంతలో సూరన్నగారు వొచ్చారు. "ఏమిటయ్యా తగూ?" అన్నాడు సూరన్న రాఘవరావు నుద్దేశించి

"తగువంతా మీ నారిగాడిదే! నా పాలేరు అడ్డుతీసి చేనుకి నీరు పెడుతూంటే అడ్డు 'తగులుతున్నాడు" అన్నాడు

జ్యోతి కథకార్టూన్ * రాజీ



రాఘవరావు

"ఇదెక్కడి న్యాయమయ్యా? నా చేను తడవకుండా నీ చేనెలా తడుస్తుంది? అలా ఎన్నడయినా జరిగిందా?" అన్నాడు సూరన్న పెద్దమనిషి తరహాతో

"అలా వెనుకటి రోజుల్లో జరక్కపోవచ్చు కానిప్పుడు రోజులు మారాయి. ఓ కాలంలో ధర్మం కలకాలం ధర్మం కావాలనిలేదు దేశమంతా సమానత్వం, సమానత్వం అని గగ్గోలు పెడుతూంటే మీ వందెకరాలు పండించుకుని మా చేలన్నీ ఎండబెడతారా?" అన్నాడు రాఘవరావు

"ఇదిగో చూడు రాఘవరావు, నేను చీటికీ మాటికీ టౌనుకు వెళ్ళే మనిషిని కాను ఈ సమానత్వాలూ, గొడవలూ నాకు తెలియవ్ ఆదినించీ ఒక రివాజుకి కట్టుబడి ఓ కట్టుబాటు ప్రకారం నడిచే మనిషిని నేను పై చేను తడిస్తేగాని కిందచేను తడవడానికి వీల్లేదు" అని సూరన్న రాఘవరావుకు చెప్పి, "ఒరే నారిగా! కాలవలో దిగి కట్టు కట్టేయ్!" అన్నాడు సూరన్న

"అలా వీల్లేదు ఈనాటి రివాజు ప్రకారం మీ అరవై ఎకరాలు తడిసాక నా అరవై ఎకరాలు తడవాలి ఆ తరవాత కావాలంటే మిగిలిన మీ నలభై ఎకరాలూ అడ్డువేసి తడుపుకోండి" అన్నాడు రాఘవరావు

అప్పటికే అక్కడికి చేరిన ఓ చిన్న రైతు సమానత్వం గురించి రాఘవరావు మాట్లాడుతున్న మాటల్ని నాగస్వరంలా

వింటున్నాడు అతడు మూడెకరాల ఆసామీ రాఘవరావు చేను తడిస్తేగాని తన చేనుకి నీరు రాదు రాఘవరావు చేలో మూడెకరాల చేను తడిపినతరువాత కాలవకు అడ్డులేపి తన మూడెకరాలూ తడుపుకోవచ్చనుకున్నాడు. రాఘవరావు మాటలు వింటున్నప్పుడు కాని అతని అరవై ఎకరాలూ తడిసిన తరువాత కావాలంటే తన నలభై ఎకరాలూ తడుపుకోమని సూరన్నతో రాఘవరావు అన్న మాటలు విన్న ఆ చిన్నరైతు "ఈ సమానత్వమన్నది అరవై ఎకరాలవాళ్ళకీ, వందెకరాలవాళ్ళకీగాని మూడెకరాలవోళ్ళకి వర్తించదా?" అని

"ఈ మాటలన్నీ అనవసరం కావాలంటే వచ్చే ఏటినుంచీ ఊళ్ళోని పదిమంది రైతులూ కూడబలుక్కుని నువు చెప్పినట్టు చేద్దాంలే" అని సూరన్న రాఘవరావుతో చెప్పి తన మాట తుది నిర్ణయమన్నట్టు, "ఒరే నారిగా కాలవకడ్డు వేసెయ్!" అని ఆదేశించాడు

రాఘవరావు, "ఒరేయ్ వెంకా, ఏమైనా సరే అడ్డు తీయనీయకు" అన్నాడు

వెంకడు అడ్డు కడ్డుగా నిలబడ్డాడు

సూరన్నకు ఒళ్లు మండిపోయింది ఇంతవరకూ అతనికా వూళ్ళో ఎదురు లేదు ఎదురుతిరిగింది రాఘవరావే అయినా వెంకడ్ని చూస్తే ఊరే ఎదురు తిరిగినట్టనిపించింది

"చూస్తావేంరా? వాణ్ణి గెంటి పడేసి అడ్డేసెయ్!" అన్నాడు నారిగాడితో సూరన్న.

రాఘవరావు ఏమీ అనకపోయినా తన విశ్వాసాన్ని రుజువు చేసుకుందుకు వెంకడు, "మీద చెయ్యేడితే పుచ్చెగిరి పోతుంది" అని ఒడ్డున వున్న కర్రందుకున్నాడు

"ఇంతవరకూ పెద్దోళ్ళు మాట్లాడుకుంటున్నారు కదాని ఊరుకున్నారా! నాకే అడ్డు నిలుస్తావా?" అంటూ నారిగాడు తన కర్రెత్తాడు

ఆ దెబ్బను వెంకడు కాసుకున్నాడు వెంకడు కాలవలో ఉండడంచేత నారిగాడు ఒడ్డున వుండడంచేత దెబ్బ వీలు నారిగాడికే బాగుంది రెండు పుంజులూ కలియబడ్డాయి శక్తికొద్దీ పోరాడాయి వాళ్ళిద్దరే ఒకడు వందెకరాల ఆసామీలాగా మరొకడు అరవై ఎకరాల ఆసామీలాగా పోరాడారు కాలవలో వున్న పుంజుకి నెత్తి పగిలింది కెవ్వున అరిచింది

రక్తం చూసి ఒక్కక్షణం నారిగాడి ఒళ్లు జలదరించింది కాని పక్కన కామందు వుండడంతో ఆయన పరువు నిలబెట్టడంకోసం దెబ్బ మీద దెబ్బ కొట్టాడు వెంకడు కాలవలోకి ఒరిగిపోయాడు

"ఛీ! చాతకాని వెధవ!" అని రాఘవరావు అవమానంతో విసురుగా వెళ్ళిపోయాడు

కాలవ ఎర్రబడింది

నారిగాడు దిగి అడ్డు బిగించాడు


సూరన్న నవ్వుకుని వెళ్ళిపోయాడు

* * *

తెల్లవారింది

రాత్రి జరిగిన గొడవ ఊళ్ళోనూ

జ్యోతి కథకార్టూన్ * రాజీ



మాలపల్లిలోనూ గుప్పుమంది వెంకడు తల్లి పుత్రమ్మ గుండెలు బాదుకుంటూ నలుగురితోబాటు సూరన్నగారి కాలవ అడ్డుదగ్గరి కొచ్చింది కాలవలోకి ఇద్దరు దిగి, వెతికి వెంకడి శవాన్ని ఒడ్డుకు చేర్చారు

పోలీసులొచ్చారు

కేసు రిజిస్టరు చేశారు

రాఘవరావు వెంకడి తల్లి చేత నారిగాడు సూరన్న ప్రోద్బలంతో వెంకడ్ని కొట్టి చంపాడని వాఙ్మూలం యిప్పించాడు

సూరన్న రాఘవరావూ, వెంకడూ కలిపి కాలవ అడ్డు దగ్గిర కొట్లాటకు వచ్చి తమని కొట్టారనీ ఆ దొమ్మిలో రాఘవరావు కఱ్ఱ దెబ్బే వెంకడికి తగిలి చచ్చిపోయాడనీ తన పాలేర్ల చేత వాఙ్మూలం యిప్పించాడు కేసు బలంగా వుండడంకోసం నారిగాడి చేతిమీద ఓ కఱ్ఱదెబ్బ కొట్టించి డాక్టరు సర్టిఫికెట్టు కూడా తీసుకున్నారు.

యిరు పక్షాలవారూ కోర్టులకి తిరుగుతున్నారు హత్యకేసు కావడంతో, కేసు పకడ్బందీగా జరుగుతోంది

రాఘవరావు పోలీసులకు మద్దత్తు

సూరన్నకు పెద్దవాళ్ళ అండ

రెండు సింహాలు బరిమీద పడి కాట్లాడుకుంటున్నట్టుగా వుంది

అలా రోజులు గడుస్తున్నాయి

నారిగాడు జైల్లో వున్నాడు

సూరన్నా, రాఘవరావులు జామీను మీద బయటికి వచ్చేసి యిరుపక్షాల కేసుల్ని నడుపుతున్నారు

* * *

అనుకోకుండా సూరన్నా, రాఘవరావులు తమ తమ కుటుంబాలతో పొరు

గూరికి ఒక పెద్దింట్లో పెళ్ళికి వెళ్ళారు బంధువులందరూ కలిసి మెలిసి వున్నా. వాళ్ళిద్దరూ మాత్రం ఎడమొఖం పెడ మొఖంగా వున్నారు పెళ్ళికొచ్చిన బంధువులకి వాళ్ళిద్దరి పరిస్థితి బాగనిపించలేదు ఎలాగైనా వాళ్ళిద్దరికీ రాజీ పెట్టాలను కున్నారు భోజనాలయిన తరవాత పెళ్ళి పెద్దా, యితర పెద్దలూ కూర్చుని రాఘవ రావునీ, సూరన్ననీ కూచోబెట్టి సర్ది చెప్ప టానికి ప్రయత్నించారు కాని ఫలితం కని పించలేదు పెళ్ళిపెద్ద మంచి వ్యవహారత కావడంతో తన చాకచక్యాన్ని ఉపయోగించాడు.

"ఎవడో కూలాడు చచ్చాడనీ మీరిద్దరూ కోర్టుకెక్కడం ఏమిటయ్యా? యిలాంటి తగాదాలు గ్రామాల్లో వస్తూనే వుంటాయి రేపు వేసంగుల్లో మీరిద్దరూ వియ్యంకు లవుతారని మేమనుకుంటూంటే ఇదేం బాగోలేదు" అని రాఘవరావుకి చిన్న ఎర చూపాడు ఎలా అంటే—రాఘవరావుకి ఒక్కగా నొక్క కొడుకు సూరన్నకు ఒక్కగా నొక్క కూతురు

అంటే—అరవై ఎకరాలూ, వందెక రాలూ కలిసి ఆ వియ్యంద్వారా నూటరవై ఎకరాల కమతం అవుతుందని రాఘవరావు గ్రహించాడు

"నాకు కేసులంటే సరదా ఏమిటండీ? అయనటున్నాడుగదాని నేనిటుండాల్సి వచ్చింది లేకపోతే వెంకడు చస్తే నాకేం, నారిగాడు జైల్లో వుంటే నాకేం" అని తేల్చేశాడు రాఘవరావు

సూరన్న, "నే నెన్నడయినా కోర్టు కెక్కానేమిటి?యితగాడు ఇన్నాళ్ళకి నన్ను లాగాడు వేలకివేలు అరాయించుకు పోతు న్నాయి" అన్నాడు

"ఈ గొడవలన్నీ ఎందుకు? నేను రేపు మీ వూరొస్తాను ఆ ముసల్దాన్ని పిలిచి ఒక్కమాట కోర్టులో చెప్పిస్తే కేసు పుట్టున తేలిపోతుంది తరవాత ముహూర్తాలు పెట్టించుకోవచ్చు" అన్నాడు పెళ్ళి పెద్ద

అన్నమాట ప్రకారం పెళ్ళి హడావుడి పూర్తయిన తరువాత పెళ్ళిపెద్ద కులపెద్దగా కొండయ్య పాలెం వొచ్చాడు ఆస్తి అంతస్థూపలుకబళ్ళవిషయంలో సూరన్న, రాఘవరావులకంటే అతను చాలా పెద్ద వాడు ఉంగారాల వేళ్ళతో మొడితే వినక తప్పుతుందా మరి?

సూరన్న యింటి దగ్గర తగువు ప్రారంభమయ్యింది నిజానికది తగువు కాదు ఒక మనిషికి చావుకి కిమ్మత్తు కట్ట డానికి ఏర్పాటయిన సభ తక్కెట్లో ఒక ప్రక్క మనిషి ప్రాణాన్ని, మరోప్రక్క డబ్బునీ వేసి సరితూచే ధర్మ నిర్ణయ సభ అది ఆ ప్రాణం ఖరీదు ఆ ప్రాణం వెనక వున్న ఆస్తిని బట్టి మారుతూ వుంటుంది అందదండల్ని బట్టి ఎక్కువ తక్కువ లవుతూ వుంటుంది

వెంకడి తల్లి ముసలిదాన్ని కబురంపించారు ఆ ముసలిది వెంకడు పోయాక మరీ చిక్కి శల్యమైపోయింది కళ్ళల్లో ప్రాణం పెట్టుకుని కామందులు కబురంపా రని వచ్చింది తన కొడుక్కీ తనకీ బంధం తెగిపోయినా, తన కొడుకు చావు కేసుకీ, తనకీ యింకా బంధం వుందికదాని వొచ్చింది

"ఏవేఁ పుత్రమ్మా! బాగా వంగి

పోయావు సుమా!" అన్నాడు సూరన్న

"కొడుకు పోయాక మరీ డీలాపడి పోయింది వాడు పోయినప్పట్నుంచీ నేనే తిండి గింజలు పంపుతున్నాను" అన్నాడు రాఘవరావు

"పోయిన కొడుకుని తేలేము కానీ, దానికి కూటికీ గుడ్డకీ లోటేముంది మన ముండగా?" అన్నాడు సూరన్న

తనమీద ఎందుకింత ఆదరాభిమానాలు పెరిగిపోయాయో అర్థంకాని పుత్రమ్మ గుడ్లు వొదిలేసి చూస్తోంది నోట మాట రావటంలేదు

సూరన్నా రాఘవరావుల కులపెద్ద కలగజేసుకుని, "చూడు పుత్రమ్మా పోయిన కొడుకు ఎలాగూపోయాడు కోర్టుల చుట్టూ తిరిగి కేసులు నడిపితే మాత్రం తిరిగొస్తాడా చెప్పు? అందుకే నేను మావాళ్ళద్దరితో చెప్పాను ఆ ముసల్దానికి ఓ వెయ్యి రూపాయలివ్వండీ, అది కూడా బతికినంతకాలం బతకదూ అని! ఆ డబ్బు తీసుకుని నీ ముప్పు చింపుకో!" అన్నాడు

"తమరందరూ పెద్దోళ్ళు బాబూ! అన్నీ తెలిసినోరు డబ్బు నాకెందుకు బాబూ! మీరందరూ ఎలాగంటే అలాగే" అంది పుత్రమ్మ

"డబ్బెందుకు అనకే! నీ కొడుకుంటే ఏలోటూ లేకుండా సాగిపోయింది నీకు ఆడు పోయాడు కాబట్టే ఈ డబ్బే నీకు కొడుకనుకో! కాకపోతే కోర్టులో ఓ మాట చెప్పాలి" అన్నాడు కులపెద్ద

"ఏమని బాబూ!" అంది పుత్రమ్మ

"నా కొడుక్కి మూర్ఛ రోగం ఉందీ కాలవ అడ్డుతీయడానికి కాలవలో దిగి పడి చచ్చిపోయాడూ, రాత్రి మూలంగా ఎవరూ చూళ్లేదూ" అని చెప్పాలి కోర్టులో

"ఆడి నెత్తిమీద దెబ్బలున్నాయి గద బాబూ!" అంది పుత్రమ్మ

"మూర్ఛ ఒచ్చినప్పుడు తల కాళ్లూ కొట్టుకుంటాడూ కాల ఒడ్డునున్న సర్వే రాయికేసి తల కొట్టుకోవడంచేత తల పగిలిందీ అని చెప్పు!" అన్నాడు కోర్టు సంగతి తెలిపిన రాఘవరావు

పుత్రమ్మ నవ్వుకుంది


"నేను కాదంటే మాత్రం, మీరందరూ అవునంటే మీమాటే నెగ్గుదిగా బాబూ! ఆడు నన్ను పిడికెడు బూడిద చేస్తాడనుకున్నాను సచ్చిందాకా పట్టెడు కూడెడతాడనుకున్నా! అలా సెయకుండానే పోయినా ఆడుమాత్రం నా రుణం తీర్చుకుంటున్నాడు నాకు పట్టెడు అన్నానికీ, నేను పిడికెడు బూడిదవటానికీ, ఆడు సచ్చి ఈ డబ్బు ఏర్పాటుచేసాడు నా కొడుకింత సవక అనుకోలేదు బాబూ" అని వెళ్ళిపోయింది

కులపెద్ద "ఆ వెయ్యి రూపాయలు కూడా పూర్తిగా తినేదాకా బ్రతకదులే యిది కాని పోయేలోపున దానిచేత మనం అనుకున్నట్టు మాత్రం ఆ వాఙ్మూలం యిప్పించండి కోర్టులో" అన్నాడు

అలా రాజీ పడిపోయారు

వెంకడి ప్రాణం ఖరీదు వెయ్యి రూపాయలు





ఇంటింటా వాడుతున్న
కల్పనా ప్రాడక్ట్స
కుటుంబంలో
అందరికీ కావాలి
• కల్పనా స్నో
• కల్పనా ఫేస్‌పౌడర్
• కల్పనా నైల్‌పాలిష్
• కల్పనా సెంట్స్
• కల్పనా బ్రిలియన్‌టైన్
• నవా హెయిర్ ఆయిల్
• గ్లూకోస్ -డి
MFG.:
కల్పనా ప్రాడక్ట్స
పాలకొల్లు.

మహిళా జ్యోతి

ఆడదాన్ని ఉద్ధరించాలా!
ఎలా? ఎందుకు?

పశువులన్నీ కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ, ఆవేళ జరిగినవన్నీ నెమరు వేసుకుంటూ ఇళ్ళ కెళుతున్నాయి.

పక్షులన్నీ అప్పుడే గూళ్ళ కెళ్ళడం ఇష్టంలేక ఆ ఇంటిమీద, ఈ గోడమీద కూర్చుని ఆవేళ విశేషాలు చెప్పుకొని నవ్వుకుంటున్నాయి.

"టైమెంతవుతుందో?" అనుకుంది పార్వతమ్మ.

"అయిదు" అంది సాయంత్రపు సైరను.

"అమ్మ బాబోయ్! అప్పుడే అయిదై పోయింది. ఇంకా ఏపనీ తెవ(ల్లేదు. సరోజని చూడ్డానికి పెళ్ళివారొస్తారు కూడా" అని హడావిడిగా అటు, ఇటు తిరిగేసి అందరికీ పన్లు పురమాయించిపింది.

పెళ్లివారు వచ్చేరు. వెళ్లేరు.

"పిల్ల నచ్చలేదు. మరికొంచెం రంగుంటే...."

మరో అయిదుగురు వచ్చేరు. వెళ్లేరు. వాళ్ళూ అదే అన్నారు.

నచ్చనిది, మరికొంచెం వుండాల్సింది రంగుకాదు.

కట్నం.

ఆఖరికి ఎలాగైతేనేం ఆరోవాడు అమ్మాయికి మార్కులు ఎక్కువవేసి, కట్నం కొంత కన్సెషనిచ్చేడు. కుర్రాడి మంచితనాన్ని తెగమెచ్చుకున్నారు. అమ్మాయి అదృష్టం అంతే లేదన్నారు. అమాం బాపతు అరవై వేలు ఖర్చైంది. పెళ్లైన పదిరోజులకే అతను అమెరికా వెళిపోయేడు. పిల్లని తరవాత పంపమని. అధికమాసమని. ఆషాఢమాసమని, శావణమాసం నోములని, మూఢం అనీ మొత్తానికో ఆర్నెల్లైనా పిల్లని పంపడం అవలేదు.


* * *

తెల్లవారు ఝాము.

"టైమెంత అవుతుంది చెప్మా!" అనుకుంది మూడో అంతస్తులో పడుకున్న మాలతి.

"నాలుగు" అంది వెనకింటి వెంకటేశంగారి కోడి. తను కుయ్యకపోతే

బీనాదేవి


కొనుగోలుదారుల సంతృప్తియే
మా ఆశయం.
అశోక్
స్టోర్సు
బీసెంటురోడ్
విజయవాడ-2.
సరసమైన
ధరలు,
గ్యారంటీగల
వస్త్రములు,
సరికొత్తడిజైనులు
గల
పట్టుచీరెలకు
మాప్రత్యేకత!

పిళ్ళెవరూ లేవరో ఏఁవిఁటోనని.

దూరంగా టెలిఫోను తీగలమీద ఓ గుడ్లగూబ పక్కనున్న మొగుడ్ని పోయి పడుకుందాం రమ్మని గోలచేస్తోంది.

పరీక్షలు దగ్గరకొచ్చిన పక్షి పిల్లలు పాఠాలు చదువుకుంటున్నాయి.

అంతలో....

ఎక్కడినుంచో భయంకరమైన ఏడుపు.

మూడంతస్తులు పునాదుల్తో కదిలిపోయే ఏడుపు.

అంత హృదయ విదారకమైన ఏడుపు అంతవరకు వినని మాలతి తృళ్ళిపడి లేచింది. భయంతో ఒళ్ళంతా చఁమఁటలు పట్టేశాయి. పక్కన పడుకున్న తల్లిని లేపింది భయంతోనే.

"పాపం! రేపు పదవరోజు కదే పక్కింట్లో. కిందకెళ్ళి తలుపేసుకొని పడుకో" అంది తల్లి పక్కకి వత్తిగిలుతూ.

"అంటే?" ఒక్క నిమషం అర్థం కాకపోయినా రెండో నిమషం అర్థం అయింది.

భగవాన్! ఎంత దారుణం!!

పక్కింటి సరోజ మొగుడు అమెరికా వెళ్ళి ఆర్నెల్లైంది. పెళ్ళై ఆర్నెల్ల పది హేను రోజులయింది.

అక్కడతను తాగి తాగి గుడ్లుపేలి చచ్చిపోయేట్ట. వాడికర్మ. తాగి చాలా మంది ఛస్తున్నారు. అందులో ఇతనొకడు. కాని....సరోజకి పాతికేళ్ళు కూడా లేవు.

ఇదిగో పసుపు. అదిగో ముసుగు.

రేపు పదవరోజు. అంటే....

ఆ అమ్మాయికి తెల్లచీరకట్టి, బలవంతంగా బొట్టు....ఇంక ఆలోచించలేక పోయింది.

"అమానుషం" అని గట్టిగా అరిచింది.

"ఏఁవిఁటమ్మా యీ అన్యాయం. వాళ్ళంతా చదువుకున్నవాళ్ళు. మంచి మోడర్న్‌గానే వుంటారు. మరి...."

"పూర్వంనుంచి వస్తున్న ఆచారం.... వద్దనుకుంటే పోతుందా?" అంది వాళ్లమ్మ ఆవలిస్తూ.

"పళ్ళు రాలగొడితే పోతుంది" అనుకుంది మాలతి.

ఆ అమ్మాయి ఏడుపు ఇంకా వినిపిస్తూనే వుంది. ఏడులోకాలు దాటి పారిపోయినా వెంటాడించే ఏడుపు.

* * *

అవధానిగారికి ఆరుగురమ్మాయిలు. వాళ్ళింట్లో ఎప్పుడూ సంవత్సరం పొడుగునా ఏదో ఒకమ్మాయి పురుటికొస్తుంది. ఒక్కొక్క పురుటికి ఎంతలేదన్నా యీ రోజుల్లో వెయ్యి రూపాయలౌతాయి. ఒక్కొక్క అమ్మాయికి ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు పుట్టినా, ఆరురెళ్ళు పన్నెండో, ఆరుమూళ్ళు పద్దెనిమిదో పురుళ్ళు పొయ్యాలి. అంటే పద్దెనిమిది వేలు. పైసలుకాదు. రూపాయలు!

"ఏఁవిఁటీ అన్యాయం?" అని నాలాంటి పాపాత్ములు అడిగితే "ఆడపిల్ల పురుడు పుట్టింటివారు పొయ్యడం ఆచారం" అంటారు.

అవును మరి. మన ఆచారాలు ఒకటా? రెండా?

అందులో అతి ముఖ్యమైన టెన్ కమాండ్‌మెంట్స్ లాంటివి:

నెం. 1. పెళ్ళిచూపులు ఆడపిల్ల ఇంట్లోనే.

నెం. 2. పెళ్ళి ఆడపిల్ల ఇంట్లోనే.

నెం. 3. కట్నం ఆడపిల్ల ఇవ్వాలి.

నెం. 4. ప్రతి పండుగకి అత్తవారు అల్లుడ్ని బహుమానించాలి.

నెం. 5. కాపరానికి సరిపోయే సామా నంతా పిల్లే తెచ్చుకోవాలి.

నెం. 6. కడుపుతోవుంటే సీమంతం పుట్టింటివారే చెయ్యాలి.

నెం. 7. పురుడు, నామకరణం వగైరా పుట్టింటి ఖర్చే.

నెం. 8. మూడోనెలని తల్లిని, పిల్లని దిగబెట్టాలి.

నెం. 9. ఖర్మకాలి మొగుడుపోతే పదవనాడు కట్టే తెల్లచీరకూడా కన్నవారి ఖర్చే.

నెం. 10. ఆఖర్న ఆడపిల్ల తండ్రి అడుక్కు తినాలి.

నా కిప్పటికీ అర్థంకాని విషయం యీ ఆచారాలన్నీ ఆడవాళ్ళ పరమైనవే. ఏ మొగాడ్నీ ఏ ఆచారం బాధించగా నేను చూడలేదు.

ఆచారాలు ఆకాశంలోంచి రాలలేదు. భూమిలోంచి మొలవనూలేదు. కేవలం స్వయంకృతాపరాధాలు.

అల్లప్పుడెప్పుడో....

మొగుడు హరీమంటే, వాడితోపాటు పెళ్ళాంకూడా 'కృష్ణా' అంటూ కాలి పోవల్సిందే. వాడికి కఱ్ఱల ఖర్చులేదు. పెళ్ళావేఁ కఱ్ఱలుగా పనికొచ్చేదేమో! అంటే పెళ్లైన దగ్గర్నుంచి ఆడదానికి భయం పట్టుకుంటుంది వీడు ఎప్పుడు కునికేస్తాడో ఏఁవిఁటోనని. ఎప్పుడూ మట్టిలోవున్న యమధర్మరాజులా మొగుడు ఎదురుగా తిరుగుతూవుంటే ఇంక ఆ మొగుడితో సరదాగా సంసారం ఏంచేస్తుంది? ఈ ఆచారం బహుశా ఎవరో రాక్షసులు పెట్టేరేమో. గాని మనుషులు పెట్టతగిందికాదు. అప్పుడు మనం మరొ కరిచేతి కిందవున్నాం. వాళ్ళకి ఇలాంటి భయంకరమైన ఆచారాల్లేవు. అంచేత మా మతంలో చేరితే మీకిలాంటి కష్టాలేం వుండవన్నారు వాళ్ళు. బతికుంటే ఏ మత మైఁతే నేఁవిఁటి అని చాలామంది వాళ్ళ మతంలో కలిసిపోవడం ప్రారంభించేరు. ఇలా సాగితే కొన్నాళ్ళకి హిందూమతం హిందూ మహాసముద్రంలో కలిసిపోతుం దేమో నన్న భయం పట్టుకుంది మత పెద్దలకి. అంచేత కేవలం హిందూ మతో ద్ధరణకై సహగమనం తీసేస్తూ ఒకచట్టం చేయించేరే తప్ప ఆడదానిమీద జాలితో మాత్రం కాదు.

"ఏ రాయైతేనేం పళ్ళూడగొట్టుకోవ డానికని" కారణవేఁదైనా అప్పటినుంచి ఆడదానికి బతికే హక్కువచ్చింది.

బతికే హక్కైతే వచ్చింది కాని అది కుక్కబతుకు. మొగుడుపోయిన ఆడది మళ్ళీ పెళ్ళి పేరెత్తకూడదు ఎంత చిన్న దైనాసరే. బొట్టు, జుట్టు. గాజు. పూస వగైరాలన్నీ తీసేసి, తెల్లచీరలే కడుతూ (తెల్లచీర సెక్స్ పింబలాలేక పవిత్రతకు చిహ్నమా? మొదటి రాత్రి మొగుడిదగ్గర వెళ్ళినప్పుడూ తెల్లచీరే, వాడుపోయినా తెల్లచీరే? అదేఁవిఁటో!!) దైవధ్యాన్యంతో గడపాలి. ఇంతకంటె వాడితో భస్తే

నయమేమో?

అయితే పాపం పెళ్ళాంపోయిన మొగాడికి ఏఁవీఁ తియ్యా నవసరంలేదు. మొగుడితో వచ్చినమట్టె, మంగళసూత్రం తీసేసినా అర్థం వుందేమోకాని, పుట్టుకతో వచ్చిన కట్టు, బొట్టు హక్కుల్ని తీసే అధికారం ఎవరికీలేదు. అయితే అవన్నీ వుంటే అందంగా వుండి మొగాడ్ని ఆకర్షించి, తద్వారా చెడిపోతుందని భయం. చెడేవాళ్ళకి ఇవేఁవీఁ అడ్డుకాదు. ఇక్కడ మనం మొగాడ్ని మెచ్చుకోకతప్పదు. అతను పాపం బొట్టుందా లేదా? పువ్వులున్నాయా? అని చూడడు. ఉంటే మంచిదే. లేకపోతే మరీమంచిది. అందుకే కాబోలు" ఆల్ విమెన్ ఆర్ ఎలైక్, ఇన్ డార్క్‌నెస్" అన్నాడో మహానుభావుడు.

అయితే యీమధ్య మనం ఆడదాని జుత్తు జోలికి పోనంత ప్రోగ్రెస్ అయేం; ఆఖరికి ఆడది తన బొట్టు, కాటుక, పువ్వులు లాక్కోకుండా చట్టం చెయ్యాల్సిందేనేమో?

"తలలు బోడులైన తలపులు బోడులా" అని మొగుడితోపాటే వాంఛలు, కోరికలుపోవు. వాటికి చట్టంతోను, శాస్త్రంతోను సంబంధంలేదు. ఆ కోరికల ఫలితాలే అనాథశరణాలయాలు. అవెంత బాగా నడుస్తున్నాయో అందరికీ తెలుసు. వాటిగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.

శ్రీ ప్రగతి నికేతన్

(కనకదుర్గా టాకీస్ ఎదుటి రోడ్డులో)

సూర్యారావు పేట, **విజయవాడ-2.** ఫోను : 77971

10 వ తరగతి తప్పినవారికి సెప్టెంబరుకి శిక్షణ సబ్జక్టువారీ మొత్తంగా ఇవ్వబడును.

నర్సరీ—1 నుండి 10వ తరగతి వరకు శిక్షణ ఇంగ్లీషు మీడియం L.K.G రెండవ తరగతి వరకు గలదు.

హాస్టలు వసతి పరిమితము

క్రమశిక్షణ వ్యక్తిగతశ్రద్ధ

ప్రగతి ప్రతిజ్ఞ

1. జీవించేకాలం పరిమితం. గడచినకాలం తిరిగిరాదు. కాలాన్ని వృధాచేయకు. ప్రతిక్షణం అనుక్షణం ప్రగతి పథాన్ని అందుకోడానికి జాగ్రత్తగా మసలుకోవాలి.
2. ఎప్పటికైనా చావు తప్పదు. కనుక ఉత్తమ సాధనలో మరణించడం మంచిది.
3. క్రమశిక్షణలో పెంచిన విజ్ఞానం అంతులేని అణుశక్తిలాంటిది. దాన్ని సద్వినియోగంచేసి నీకు, రాళ్ళకు, చెట్లకు, జంతువులకు తేడా వుందని నిరూపించుకోవాలి. విజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తే జీవితం వృధా అవుతుంది.
4. ఎన్ని రోజులు మాంద్యంగా వుంటావు. 'కష్టే ఫలే' మానవుడు చంద్రునిపై కాలిడిన కాలమిది. సోమరితనం కట్టిపెట్టు. మానవశక్తికి అడ్డులేని ప్రపంచంలో పుట్టావు. కార్యభారంతో ముందుకు సాగిపొమ్ము. ప్రగతిపథాన్ని చేరుకోవడానికి ప్రాతిపదికలు వేసుకోవాలి.
5. నీవే ధైర్యం, నీవే బలం, నీవే శక్తివి, నీవే కర్తవు నీ విధికి అన్న ఆత్మవిశ్వాసంతో నీ భవిష్యత్తును నీవే నిర్మించుకోవాలి.

హెడ్ మాస్టరు :	ప్రిన్సిపాల్ :
కోటగిరి సీతారామమూర్తి	**యలమంచిలి చంద్రశేఖర్**
B.A.,B.Ed.,	**M.A.,B.Ed.,L.S.Gd.,**

'విడో రీ మేరేజ్ ఏక్టు' వచ్చింది కదా ఇంకా ఏడుపెందుకూ? అంటారేమో. అవున్నిజవేఁ. కాని చేసుకునే మొగాడే ఢండీ. కాళ్ళమీద పడిన దానికి కడుపు చేసి పో యే వా డే గా ని. ముప్పైమంది పెళ్ళాలు చచ్చినవాడికైనా సరే "కన్య" కావాలి. పెళ్ళాం పోయిన పదకొండో నాడే మళ్ళీ పీటలమీద కూర్చుంటాడు కన్యాదానికి కాళ్ళు కడగమని. అదేవంటే ఆడదిక్కులేని ఇల్లు ఎలా అంటారు. మొగాడికి ఆడదిక్కు లేకపోయినా ఫరవా లేదు. వీధికో బోర్డింగు. స ం దు కో లాడ్జింగు వున్నంతకాలం.

మరి మొగదిక్కులేని ఆడదేవౌఁతుంది సార్? ఎంత చవఁటైనా సరే మొగుడనే ఉత్సవ విగ్రహం పక్కనుంటే ఆడ దానికి మిగిలిన మొగాళ్ళనుండి రక్షణ అనే దౌర్భాగ్యం మనది.

ఈమధ్య చాలామంది పెద్దమనుషులు అబార్షను లీగలైజుచేసి ఆడదాన్ని నెత్తి కెక్కించుకున్నారని వాపోయేరు. "మరింక ఆడదానికి నీతీ, జాతీ వుంటాయా?" అంటూ భోరుమన్నారు కొందరు నీతి మంతులు.

ఇంట్లో టించర్ అయోడిన్ వుంది కదా అని కత్తి పదును చూడ్డంకోసం చెయ్యి కోసుకుంటావాఁ?

మనింట్లో డాక్టరున్నాడు. అతికేస్తా డని చెప్పి. కాళ్ళు విరిచేసుకుంటామా?

తిని కూర్చుని ఏ ఆడదీ తన కడుపు పంటని మంటపెట్టుకోవడానికి ఇష్టపడదు. ప్రపంచంలో ఏ బాధా కడుపుమంటతో సమానం కాదని మీ కర్థం అయ్యేటట్టు ఎలా చెప్ప గ ల ం? ఒకవేళ జరగ కూడనిది(?)జరిగితే. ఆ పిల్లలెంతవరకు బాధ్యులు? వీధి కుక్కపిల్లకున్నపాటి ఆదరణకూడా నోచుకోని ఆ పిల్లలు చేసిన పాపం ఏఁవిఁటి?

మరంచేత చెయ్యాల్సింది అబార్షను లీగలైజు చెయ్యడంకంటే ముఖ్యమైనది. ప్రతి తల్లి తన కడుపున పుట్టిన పిల్లని ధైర్యంగా పెంచుకోగలిగే పరిస్థితుల్ని కల్పించడం. ఆ పిల్లని ఆదరించి. అభి మానించే మంచితనం.

ఒకరో, ఇద్దరో పిల్లలున్న ఆడదానికి మొగుడుపోతే. ఇంకావిఁడ బతుకు ఏం కావాఁలి? నువ్వు కావాలిగాని. నీ పిల్లలు ఒద్దనడం ధర్మవాఁ?

మీ పెరట్లో అన్నీ మీరువేసిన మొక్కలేనా? ఏ చిలకో, కాకో తెచ్చి పడేసిన గింజ మొలకై, మొక్కై, పువ్వులుపూచి కాయలుకాస్తే అనుభవించటంలేదూ? ఛీ: యీ వి త్తనం నేను వెయ్యలేదని పీకి పారేస్తున్నారా?

ఎవరి పిల్లల్ని వాళ్ళు పెంచుకోవ డానికి చట్టాలు కావాలా?

మనక్కావల్సింది చట్టాలు. అనాధశర ణాలయాలూ కాదు.

ప్రతి తండ్రికి వీడు నా కొడుకే అని చెప్పుకోగలిగే గుండె నిబ్బరం. ప్రతితల్లికి మొగుడున్నా లేకపోయినా తన పిల్లల్ని బాహాటంగా పెంచుకోగలిగే మనో ధైర్యం.

నీతిని పవిత్రతని. మంచితనాన్ని. చట్టాల చట్రాల్లో బిగించకపోతేగాని వాటికి గతిలేదా?

(అయిపోలేదు)

కన్యాదానమా!!
దానమిచ్చేందుకు వస్తువా?

పి. మమత

సనాతన పద్ధతి వివాహాలంటే నా కిష్టం లేదు. అయినా, వాటిని పరిశీలించి ఆ అజ్ఞానాన్ని బట్టబయలు చేయాలనే మన స్తత్వం నాది. అందుకే సనాతన పద్ధతిలో జరిగే వివాహాలయినా హాజరవుతాను. ఆ రోజు నేను వెళ్ళిన పెళ్ళిలో వధువు ఎం. ఎ. చదివింది. వరుడు అమెరికాకి వెళ్ళిన ఇంజనీరు, లక్షరూపాయలు కట్న మట.

పాపం ఇద్దరూ విద్యావంతులే. అర్థం కాని పౌరోహితుడి మంత్రాలకు తల యొగ్గి ఆయనకు లొంగి ఆయన చెప్పే దంతా చేస్తున్నారు. క్రతువు సాగుతోంది.

పెండ్లికుమార్తె తల్లిదండ్రులు కన్యా దానం అని, వార్ని పీటలపై కూర్చో పెట్టి సాగిస్తున్నాడు కార్యక్రమం.

నిజంగా ఆ దృశ్యం చూసి, భరించ లేకపోయాను. మానసికంగా చాలా బాధ కలిగింది. అయితే మనమాట వినేవ రెవరు? అందుకే భోజనానికి వుండకుండా మెల్లగా వారి కళ్ళపడకుండా తప్పించుకు వచ్చాను. ఇంత చదువుకున్నా యువ తరం ఎదిరించలేని స్థితి! ఈ మూఢ నమ్మ కాల అజ్ఞానం నుండి మనం బయటపడే దెప్పుడో?

ఈ సమాజంలో పురుషుడుకంటే స్త్రీ తక్కువ అనే ఆ భావం బాగా నాటుకు పోయింది. భావం ప్రతి చర్యలోనూ ప్రతిబింబిస్తూ వుంది.

నేటి వివాహ వ్యవస్థలో స్త్రీని చాలా నీచంగా చూస్తున్నారు.

మాతృస్వామిక యుగం నుండి— పితృస్వామిక సమాజంగా పరిణామం చెందడానికి స్త్రీ పై పురుషుని పెత్తనానికి మూలకారణం-వ్యక్తిగత ఆస్తి.

స్త్రీ పురుష సమానత్వానికి - సమాన హోదాకి స్వస్తిచెప్పి-స్త్రీని కూడా ఒక ఆస్తిగా పరిగణించే స్థితిని తెచ్చింది.

గోదానం-భూదానం-వస్త్రదానం యీ అన్నిటితోపాటు స్త్రీని పురుషునికి దానం చేసే "కన్యాదానం" అనే భావానికి యీ ఫ్యూడల్ వ్యవస్థలోనే బీజం ఏర్పడింది.

లేకపోతే, నోరులేని పశువుల వలె-నిర్జీవమైన భూమివలె, ఇతర వస్తువుల వలె స్త్రీ దానం చేయబడే, వస్తువు ఎలా అయింది? స్త్రీనే ఎందుకు దానం చేయాలి? పురుషుడ్ని స్త్రీకి ఎందుకు దానం చేయరు? అని పెద్దల్ని ప్రశ్నిస్తే. పురుషుని కాళ్ళు కడిగి నెత్తిన పోసుకొని కన్యాదానంచేస్తే ఇటు ఏడు తరాలవార్కి-అటు ఏడుతరాల వార్కి పుణ్యమొస్తుందంటారు. స్త్రీ సంతానోత్పత్తికి మాత్రమే వుపయోగించే వస్తువుగా భావించబడుతోంది. పశువులను దానంచేస్తే పాడి, భూమిదానంచేస్తే పంటలు స్త్రీని దానం చేస్తే బిడ్డల్ని ఇస్తుంది కనుకనే, వార్కి పుణ్యం లభిస్తుందని చెబుతున్నారు.

అంటే స్త్రీకి ఎంత హీనమైన స్థానం ఇవ్వబడిందో చూడండి. నోరులేని, వ్యక్తిత్వంలేనిదిగా స్త్రీ స్థితి ఏర్పడిందో అర్థమౌతుంది.

సమాన విద్యార్హతలు గలిగి, సమానంగా ఆర్థిక సంపాదన హోదా కల్గిన ఇద్దరు యువతీ యువకులు వివాహం చేసుకుంటుంటే, ఒకరిని ఒకరికి దానమీయడం ఎంత దారుణం? ఇది ఎంత అవమానకరమైనది, హాస్యాస్పదమైనది-అర్థరహితమైన విధానమో ఆలోచించాలి.

మన భారత రాజ్యాంగంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానులే. ఇద్దరి మధ్యా ఎట్టి అసమానతలు లేవు అని చట్టం చేయబడింది.

అయినా ఆచరణలో యీ స్థితి వుండటం స్త్రీ పురుష సమానత్వానికి పూర్తిగా విరుద్ధమైనది. ఇది సిగ్గుచేటైన ఫ్యూడల్ ఛాందస భావం.

కన్యాదానం—ఆ దానం పుచ్చుకున్న వరునికి దక్షిణ అన్న రూపంలో ప్రారంభమైన యీ వరకట్నం పునాది సిద్ధాంతాన్ని ఎదిరించి స్వస్తి చెప్పాలి యువతరం.

సమాజంలో—సమాన గౌరవం పొందగల్గి-సామాజిక సంపద ఉత్పత్తిలో భాగస్తురాలుగా - ఉండవల్సిన స్త్రీని, కేవలం సంతానోత్పత్తికి మాత్రమే పరిమితం చేసి ఆమెకు ఆర్థిక పరాధీనత సృష్టించిన పరిణామం ఇది. దానం చేసిన తర్వాత దక్షిణ ఇవ్వాలి. అదే "వర దక్షిణ" అదే నేటి వరకట్నం. అందుచే కన్యాదానం అన్న భావమే స్త్రీ పురుష అసమానత్వానికి మూలం. ఈ కన్యాదాన పద్ధతికి స్వస్తిచెప్పి స్త్రీ పురుషులు సమానంగా గుర్తించే వివాహాలు యువతరం చేసుకోవాలి. రిజస్టరు వివాహ పద్ధతి, పూలదండలు పెళ్ళిళ్ళు అందరూ ప్రోత్సహించాలి.

అభివృద్ధిని కోరే పత్రికాధిపతులు తమ పత్రికలద్వారా యీ కన్యాదాన పద్ధతి వివాహాలను నీచంగా చూపి ప్రజలు దానిని విసర్జించేందుకు తమ సహకారం అందించాలి. అలాగే మహిళా సంఘాలు కృషిచేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరుతున్నాను. □

సీరియల్



మనిషికేం కావాలి?

—కొమ్మూరి వేణుగోపాలరావు

న్నా చేతులు తన నడుం చుట్టూ వున్న స్పర్శాజ్ఞానం కూడా అతనికి వున్నట్లులేదు

ఆ చీకట్లో, భయంకరమైన గాలివానలో - యీ సృష్టిని లెక్క చెయ్యనివాడిలా రయ్యిమని సైకిలును ముందుకు తీసుకెళ్ళి పోతున్నాడు

"మీ యిల్లెక్కడ?" ఆ హోరులో అంతగంభీర గళం కూడా వినిపించీ వినిపించ నట్లయింది

జరిగిన కథ

సునీతికి చిన్నతనం నుంచీ సాహసకృత్యాలంటే ఇష్టం హఠాత్తుగా యాక్సిడెంట్‌లో సునీతి తండ్రి చనిపోయాడు తల్లితోసహా పెదనాన్న పంచన చేరింది సునీతి సునీతి తల్లి ఆ ఇంట్లో పనిమనిషిలా చూడబడుతోంది సునీతి తల్లి తనను బలవంతం చేయబోయిన బావ బారినుండి తప్పించుకొనే ప్రయత్నంలో అతని ప్రాణం పోయింది జైల్లోనే జబ్బుచేసి మరణించిందామె సునీతిని నారాయణమ్మ ఆదరించింది పొరుగింటి కృష్ణమూర్తి దంపతులు సునీతిని సర్కస్ చూపిస్తామని తీసి కెళ్ళారు దారిలో కాఫీ త్రాగిన తర్వాత సునీతికి కళ్ళు తిరిగినట్లనిపించింది సునీతిని మోసంచేసి తీసుకుపోయి, ఆమెను అనుభవించ ప్రయత్నించాడు కృష్ణమూర్తి కృష్ణమూర్తి బారినుంచి తప్పించుకుని పారిపోతున్న సునీతిని ఆదుకొన్నారు రాజారావుగారు పిల్లల్లేని రాజారావుగారు సునీతిని దగ్గరుంచుకొని చదివిస్తున్నారు సునీతి కాలేజి చదువులో ప్రవేశించింది రాజారావుగారికి వేరే మరో భార్యా, సంసారం ఉన్న దన్న విషయం తెలిసి ఆయనంటే అసహ్యం కలిగింది సునీతికి కాని రాజారావు ఏ పరిస్థితులలో తాను అలా చేయవలసి వచ్చిందో చెప్పినప్పుడు ఆయనలోని మంచితనం తెలిసొచ్చింది సునీతికి మద్రాసులో క్రికెట్ మాచ్ చూడటానికి వెళ్ళినప్పుడు శ్రీకాంత్‌తో పరిచయమయింది సునీతికి వీరిద్దరిమధ్య చనువేర్పడింది నారీద్వేషి అయిన తన ప్రాణస్నేహితుడు విశ్వందగ్గరకు సునీతిని తీసి కెళ్ళాడు విశ్వానికి స్త్రీలపై గల హీనమైనఅభిప్రాయాలకు అసహ్యంచుకుంది సునీతి తన ప్రేమో, విశ్వం స్నేహమో తేల్చుకోమని హెచ్చరించింది శ్రీకాంత్‌ను శ్రీకాంత్ తల్లడిల్లిపోయాడు రౌడీలబారినబడ్డ సునీతిని రక్షించాడో యువకుడు

నా పరిస్థితేం బాగుండలేదు చలికో, ఉపద్రవమైన ఆ వాతావరణాన్ని భరించలేకో గడ్డకట్టినట్లయిపోతున్నాను ఏదో మాట్లాడాలని ప్రయత్నించాను గాని - అవి పెదవులు దాటి బయటకు రాలేకపోయాయి

"నిన్నే మాట్లాడవేం?"

కూర్చోటానికి కూడా శక్తి చాలటంలేదు ముందుకు వ్రాలి నా తల అతని

వీపుమీద ఆనించాను.

అప్పటికి నా స్థితి అతని కర్థమైనట్లుంది. ఒక చెయ్యి వెనక్కి తీసుకొచ్చి నా బుజం గట్టిగా పట్టుకున్నాడు.

"అలాగే వుండు కదల కుండా?"

ఎక్కడో దూరంనుంచి కదిలి వస్తున్నట్లు వినిపించాయి మాటలు.

అంతవరకే సరిగ్గా తెలుసు. మిగతాదంతా కలలోని దృశ్యాల్లా మసక మసగ్గా జ్ఞాపకం. అతను నన్ను ఓ యింటిముందు దింపటం, "సునీతీ! సునీతీ!!" అని నా చెవులదగ్గర బిగ్గరగా పిలవటం, లాభంలేక రెండు చేతుల్లో నన్నెత్తుకుని లోపలికి తీసుకెళ్ళటం ...

* * *

కళ్ళు తెరిచి చూసేసరికి ఓ గదిలో మంచంమీద పడుకుని వున్నాను.

గదిలో లైటు వెలుగుతోంది. చిరాగ్గా. అస్తవ్యస్తంగా అమర్చివున్న పడక గది అది.

తలంతా తేలిపోతున్నట్టు, సూదులతో పొడిచినట్లు, అంతలోనే బరువుతో నిండిపోయినట్లు-రకరకాలుగా అనిపించింది. లేచి కూర్చుందామని ప్రయత్నంచేసి ఒక్కసారిగా విద్యుత్ఘాతం తగిలినట్లుగా వొణికిపోయాను.

నేనో పెద్ద దుప్పటిలో వున్నాను. కాని....కాని ...నా వొంటిమీద బట్టలులేవు.

విశ్వమంతా ఫెళ ఫెళమని విరిగి నలువైపులా ముక్కలుగా రాలిపోయినట్టు, కొండలు పగిలిపోయి తునాతునకలుగా మిగిలిపోయినట్లు, నిప్పులు చెలరేగి, దిక్కులన్నీ కాలిపోయినట్టు ...

కాని....

క్రమంగా తేరుకుని, నన్నుగురించి ఒక్కసారి పర్యవేక్షించుకుని సమాలోచించుకున్నాను.

ఐయామ్ ఆల్‌రైట్.

హాని ఏం జరగలేదు.

దుప్పటి కదలకుండా పట్టుకుని లేచి కూర్చున్నాను. అప్పుడు కనిపించాయి ప్రక్కనే వున్న కుర్చీలో ఓ యిస్త్రీ పంచా, బనీనూ, షర్టూ....

జరిగిందంతా ఒకటొకటిగా గుర్తువచ్చింది. నేనిప్పుడు విశ్వం యింట్లో వున్నట్లు బోధపడింది. అతనేడీ? ఇది అతని పడకగదా? అతను హాల్లో కూర్చుని వున్నాడా?

కుర్చీలో గ్లాస్కో పంచా వగైరాలు ఎందుకు పెట్టబడి వున్నాయో అర్థమవుతూనే వుంది. చేసేదేముంది? మెల్లగా లేచి ఆ పంచెనే చీరెలా కట్టుకుని, బనీను వేసుకుని, పైన షర్టు తొడుక్కున్నాను. అది పొడుగు చేతుల చొక్కా. చేతులు

వేళ్ళనిదాటి యివతలకు వచ్చి వేళ్ళాడుతూంటే మోచేతులదాకా మడిచాను. షర్ట్ గుండీలు పెట్టుకున్నాను.

తలుపులు దగ్గరగా వేసివున్నాయి. త్రోసుకుని అవతలకు వెళ్ళాను.

హాల్లో విశ్వం—వెనక నేను చూసిన భంగిమలోనే గోడవార వేసివున్న సీము కుర్చీలో కూర్చునివున్నాడు. టీపాయ్‌మీద బ్రాందిసీసా, సోడాలు, గ్లాసు....

అలికిడి విని తల ఎత్తి నా వైపు చూశాడు. "హలో. హౌ ఆర్ యూ?"

మండిపడుతూ అతనివంక మింగేసేటట్టు చూశాను. "యూ బ్రూట్! తెలివి లేని దశలో నన్నిట్లా యిన్‌సల్ట్ చేస్తావా?"

నా వంక ఆశ్చర్యంగా చూశాడు. "నిన్ను యిన్‌సల్ట్ చేశానా?"

"మరి ఏమిటిది?"

"వానకు తడిసి కొయ్యబారి చచ్చేటట్లుగా వుంటే ఆ తడి బట్టలు విప్పేసి, వళ్ళంతా తుడిచి, దుప్పటి కప్పాను. అప్పటికీ తేరుకుంటావా లేదోనని నీ నోట్లో కాస్త బ్రాందీ పోశాను."

"వాట్! నాకు బ్రాందీ పట్టావా? నువ్వు మనిషివేనా?"

"పడుతున్నప్పుడు బాగానే గుటకలువేసి మింగి యిప్పుడు నా మీదకు లేస్తా వేమిటి? నిన్ను ఊరవతల వొదిలేసి నాదార్న నేను రాకుండా కాపాడి తీసుకొచ్చి నందుకా యీ దీవెనలు?"

"అందుకని ...నన్నిట్లా అవమానించే హక్కెవరిచ్చారు నీకు?"

ఈసారి అతని ముఖంలో కోపం కనిపించింది. "అవమానం అవమానం అని నన్ను విసిగించకు. ఒకమనిషి ప్రాణం కాపాడటానికి హక్కు ఒకరిచ్చేదేమిటి? అవసరమైనప్పుడు వివస్త్రనుచేసి డాక్టర్లు ఆపరేషన్ చెయ్యటంలా? అంతేననుకో నీకేం అవమానం జరగలేదు. నాగురించి నీకు తెలీదు. నన్నుగురించి అట్లాంటి ఆలోచనలు నీ మనసులోకి చొరబడ్డాయంటే అది నా వ్యక్తిత్వానికే కళంకం" అతని మాటల్లో కటుత్వం ఖంగుమని మోగింది.

నేనేం తొణకలేదు. "అబ్బో! మాటల్తో విలువల్ని పెంచుకునే మొగాళ్ళలో నువ్వూ ఒకడివి కాబోలు" అన్నాను.

ఈసారి అతని ముఖంలో అసహ్యం కనిపించింది. "మోస్ట్ అన్‌గ్రేట్‌ఫుల్ ఫెలో" అన్నాడు ఛీత్కారంచేసి.

"సరేలే. నా బట్ట లెక్కడున్నాయి?"

ఇష్టంలేనట్లు నావైపు చూడకుండానే జవాబు చెప్పాడు. "వసారాలో ఆరు తున్నాయి."

గుమ్మందాకా వెళ్ళి బయటకు తొంగిచూసి అతని మాటలు నిజమేనని గ్రహించాను.

నా చీరె, జాకెట్టు వగైరాలు గోడకు కట్టిన వాసం ...

"ఏమయినా సరే యిప్పుడు యింటికి వెళ్ళాల్సిందే" అన్నాను నాలో నేను అనుకుంటున్నట్లుగా

"ఇప్పుడు టైమెంతయిందో తెలుసా?"

అతనివైపు ప్రశ్నార్థకంగా చూశాను

"ఆ గడియారంకేసి చూడు"

గోడనున్న గడియారంవైపు చూసి ఉలిక్కిపడ్డాను మైగాడ్ రెండు దాటింది

అంటే యిన్ని గంటలసేపు నేను అపస్మారకస్థితిలో పడివున్నానన్నమాట

"బట్టల సమస్య అలావుంచు ఈ అర్థరాత్రిపూట సైకిలు త్రొక్కుతూ యింటికి చేరలేవు టాక్సీలు దొరకవు అనవసరంగా పేచీపడి గొడవల్లో యిరుక్కోకు నాకు తెల్లవార్లూ యిలా త్రాగుతూ కూర్చోవటం అలవాటే ఆ గదిలోకి వెళ్ళి తలుపేసుకుని పడుకో తెల్లవారాక నీదార్న నువ్వు వెళ్ళిపో"

చేసేదేముంది? ఆ రోజు నాది కాదు అక్కడ విలో్చకుండా లోపలకు వెళ్ళి తలుపు గడియవేసుకుని మంచంమీద పడుకున్నాను నే నసహ్యించుకునే ఒక మనిషి బట్టలు, నా శరీరాన్ని ఆక్రమించుకుని వున్నాయి కళ్ళవెంట నీళ్ళు తిరగబోయినాయి గాని అహంతో అణుచుకున్నాను అమ్మ నన్ను తలుచుకుని ఎంత తల్లడిల్లిపోతున్నదో! ఎంత కంగారు పడిపోతున్నదో! అసలు అమ్మకి ఏం జవాబు చెప్పాలి?

నిమిషాలు లెక్కబెట్టుకుంటూ అటూ యిటూ దొర్లుతూనే వున్నాను ఎన్నో యుగాలు గడిచినట్లయింది చివరకు కిటికీనుండి వెల్తురు కనిపించేసరికి ప్రాణం లేచినట్లయి, గభాల్నలేచి తలుపులు తీసుకుని యివతలకు వచ్చాను అతనింకా అదే కుర్చీలో వెనక్కి ఆనుకుని కూర్చునివున్నాడు అయితే కళ్ళు నిద్రవల్లనో, మత్తువల్లనో మూతలు పడి వున్నాయి టీపాయ్‌మీద సీసా ఖాళీగావుంది

బయటకువెళ్ళి వసారాలో ఆరేసివున్న నా చీరే అవీ తీసుకుని మళ్ళీ లోపలి గదిలోకెళ్లాను బట్టలు ఆరీ ఆరక యింకా తడితడిగానే వున్నాయి గబ గబ అవే కట్టుకుని, ఇవతలకువచ్చి గేటులోపల పెట్టివున్న నా సైకిలు తీసుకుని అక్కడ్నుంచి బయటపడ్డాను

12

ఒకరోజు ఏమీ తోచక ఒక్కతెనే సాలార్‌జంగ్ మ్యూజియంలోకి అక్కడి విశేషాలను తిలకిస్తూ కొన్ని గంటలు గడిపేశాను

ప్రాచీన చరిత్రలోకి—ఏ అంశంలోకి తొంగిచూపినా ఉదాత్తమైన ప్రణయ చిహ్నాలూ, లేక సౌందర్యోపాసన గోచరిస్తూ వుంటుంది నాగరికతమారి, మనం ముందుకు వెడుతున్నాం అనుకునే యీ రోజుల్లో ప్రణయం పైత్యంగా రూపాంతరం పొందింది సౌందర్యోపాసన పెర్‌వర్షన్‌గా పిలవబడుతోంది ప్రేమించినవాళ్ళ

యితరుల ప్రేమను ఒప్పుకోరు ప్రేమతో నలిగిపోయిన వాళ్ళే యితరుల ప్రేమలను గేలిచేస్తారు ప్రేమ ఓ ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ క్రింద జమ అయిపోయి, యాంత్రికంగా బ్రతకలిగిన వాళ్ళు ప్రయోజకులుగా చలామణీ కాగలుగుతున్నారు

ఎందుకో యీ భావాలతో నా తల బరువెక్కింది శ్వేటిని గురించి ఆలోచించ కూడదనుకుంటున్నానో అవే బుర్రలోకి జొరబడుతున్నాయి

"సునీతీ!"

పాలరాతితో చెక్కబడి అణువణువునా హొయలు వొలకబోస్తున్న ఓ శిల్ప సుందరిని తన్మయంగా చూస్తూ నిలబడ్డ నేను, ఉలికిపడి వెనుదిరిగాను

శ్రీకాంత్! దిగులుగా దీనంగా వున్నాడు

"ఇక్కడి కెలా వచ్చావు?"

"ఇందాకటినుంచీ నీ వెనకనే వున్నాను సునీతీ!"

"పిలవలేదేం?"

"ధైర్యం చాలలేదు "

"ఇప్పుడు ధైర్యం ఎలా చాలింది?"

నవ్వాడు "పిరికితనం సాచ్యురేషన్ పాయింట్‌కు వచ్చింది "

నిజం చెప్పాలంటే అతనలా కనిపించటం నాకు చాలా ఆనందాన్ని కలిగించింది మనసుని బింకంగా పెట్టుకోవాలని ఎంత ప్రయత్నించినా లోలోపల అది ఏమి కోరుకుంటున్నదో బోధపడింది

అప్రయత్నంగా అతని చెయ్యి పట్టుకున్నాను "పద! బయటకు వెళదాం "

ఇద్దరం వెలుపలికి వచ్చేసరికి అతని ఫియట్‌కారు ఎదురుగా కనిపించింది

"ఎక్కడకు వెళదాం?" అన్నాడు

"నాకు బోలెడంత ఆకలేస్తున్నది పద ఎక్కడైనా స్వీట్సు తిందాం" అన్నాను

కారులో ఎక్కి ఇద్దరం కొంతదూరం వెళ్ళి, పెద్ద స్వీట్‌షాపు దగ్గర ఆగాము అక్కడ లోపల కూర్చోవటానికి ఏర్పాట్లు కూడా వున్నాయి

ఒక టేబిల్‌దగ్గర కొచ్చాక ఇద్దరం ప్రక్క ప్రక్కనే కూర్చునే ప్రయత్నం చెయ్యబోయాడు

"ఉహూ ఎదురుగా కూచో ముఖంలోకి చూస్తూ మాట్లాడకపోతే నాకు బాగుండదు" అన్నాను

"సరే" అని చిరునవ్వు నవ్వి ఎదురుగా కూర్చున్నాడు

"ఏం తీసుకుంటావు?"

"రసగుల్లా " బెంగాలీ నవలలు తెగచదివిన నాకు వాళ్ళు వర్ణించేలాంటి మంచి రసగుల్లా తినాలని మహాకోరిక ఆరాటపడటమేగాని ఊహలోవున్న ఆనందం - అవి తినేటప్పుడు కలగదు

"ఇవేళకూడా ఫెయిలయ్యాను" అన్నాను స్వీటు తినటం పూర్తయాక

"ఏమిటి?"

"మంచి రసగుల్లా తినాలన్న ఆకాంక్ష తీరటంలో"

నవ్వాడు "ఇక్కడిలాగే వుంటాయి కలకత్తా వెడితేగాని నీ కోరికతీరదు"

"అయితే పెళ్ళయాక భర్తతో హనీమూన్‌కి కలకత్తా వెళ్ళి ఆ కోరిక తీర్చుకుంటాను"

అతని ముఖంలో రంగులు కొద్దిగా మారాయి "పెళ్ళా? అదెప్పుడు?"

"ఎప్పుడో తెలీదు గాని, దానికి నాందీ వచనం యీ క్షణాల్లోనే జరగబోతోంది"

"అంటే?"

"అంటేనా?" మనసెందుకో సంతోషంతో ఉరకలు వేస్తున్నది నిజమైన స్పందన కలిగినప్పుడు హృదయమిలా ఉప్పొంగుతుంది కాబోలు

"ఇహ నీకు చెప్పేయాలనిపిస్తోంది శ్రీకాంత్!"

"ఏమిటి ?" అతని ముఖంలోని ఆతృత చూడటానికి చాలా సరదాగా వుంది

"నిన్ను పెళ్ళి చేసుకోవటానికి నేను సిద్ధంగా వున్నానని"

అలా ఆ క్షణంలో నేను అంటాననీ, అనగలుగుతాననీ నేను కలలోకూడా అనుకోలేదు అసలా స్వీట్‌షాప్‌లోకి వెళ్ళేదాకా జరగబోయే సంభాషణ గురించి ఆలోచనేలేదు కాని అనుకోకుండా అనేసినా ఆ మాటలు నా గుండెల లోతుల్నుంచి చీల్చుకుని చీల్చుకుని ఎలా వచ్చాయో, సంవత్సరాల తరబడి తర్జన భర్జన పడినా ఓ నిర్ణయానికి రాలేని నిజాన్ని ఎంత సునాయాసంగా, నమ్మకంగా వ్యక్తంచెయ్యగలిగానో—నాకు ఆశ్చర్యంగానూ, గర్వంగానూ అనిపించింది ఆ నిమిషంలో నాకేం కావాలో నేను తెలుసుకున్నానన్న తృప్తి కలిగింది

అతని ముఖంలో వెయ్యి మెరుపులు మెరిసిన కాంతి చూడగలిగాను

"థ్యాంక్యూ, థ్యాంక్యూ సునీతీ!" గొంతులో దుఃఖపు జీర స్పష్టంగా తెలిసింది

"ఇంకో స్వీట్ ఆర్డర్ చేద్దాం" అన్నాను

"ఏం కావాలి?"

"మనిషికా?"

"కాదు పెదాలకు"

"తియ్యనిది"

"అది స్వీటుషాపులో వుండదు"

"ఎక్కడ వుంటుంది?"

"ఎవరూ లేనిచోట "

"అంటే నువ్వూ నేనూ ఎవరూ లేని శూన్యంలోనా?"

"నువ్వూ, నేనూ తప్ప ఎవరూలేని ఏకాంతంలో "

"ఎక్కడ వుంటుందది?"

"తలుపుల వెనక "

"అక్కడ ఊపిరాడదు "

"ఎక్కడో —మైదానాల్లో "

"అక్కడ కావ్యత్వం వుంటుంది నిజాలుండవు "

"ఏం కావాలి?" అంటూ బేరర్ వచ్చాడు

"తియ్యటిది" నవ్వాపుకుంటున్నాను

"అంతా తియ్యటివే మేడమ్" గర్వంగా అద్దాల బీరువావంక చూపించాడు

" కన్నానా?"

"వాట్ మేడం దేని కన్నా అన్నారు?" కొంచం ముందుకు వొంగి అర్థం కానట్లు అడిగాడు

శ్రీకాంత్ "గులాబ్‌జాం గులాబ్‌జాం" అన్నాడు

"అలాగే సార్" అంటూ బేరర్ వెళ్ళిపోయాడు

* *

ఉష పెళ్ళి—వినయబాబుతో నాన్నగారు ఆ రోజెందుకో కారు మా ఇంట్లోనే వదిలిపెట్టి, ఎవరో స్నేహితుడు వస్తే ఆయన్తో వెళ్ళిపోయారు

వెళ్ళేముందు "నాన్నగారూ! ఇవేళ నా స్నేహితురాలు ఉష పెళ్ళి కారు తీసుకెళ్ళనా?" అనడిగాను

"తీసుకెళ్ళమ్మా దానిదేముంది?" అన్నారు

పెళ్ళి సాయంత్రం ఏడుగంటలకు తర్వాత రిసెప్షన్ అంతా అయేసరికి పదో కొండు దాటింది ఈ వ్యవధిలో శ్రీకాంత్ నన్ను ఒక్క క్షణమైనా విడిచి పెట్టకుండా అంటిపెట్టుకుని తిరిగాడు అంతా మామీద జోక్స్‌కూడా వేశారు ఇద్దరం చిరునవ్వులు వెదజల్లాం

ఈ గొడవలో ఒక సంగతి కనిపెట్టాను జ్యోతి-మురారితో క్లోజ్‌గా మూవ్ అవుతున్నట్లు

మనసుకు కొంచం కష్టం కలిగింది ఎందుకంటే మురారి గురించి అడపా దడపా కొన్ని సంగతులు వింటున్నాను అత నెక్కువగా అబద్ధాలకోరు చదువు లోనూ ఆర్థిక వనరుల్లోనూ వెనుకబడినవాడు స్నేహితులమీద పేరసైట్‌లా బ్రతుకు తున్నవాడు అతని ఆకర్షణలో జ్యోతి పడితే—అసలే సుతిమెత్తనిది జీవితం గురించి కలలు కంటున్నది ఎదురుచూడని సంఘటనలకు తట్టుకోలేనిది—ఆమె

ఏమయిపోతుందోనని భయం వేసింది. వారన్ చేద్దామనుకున్నాను. కాని కొన్ని మైకాల్లో మనుషులు నిజాన్ని స్వీకరించటానికి ఒప్పుకోరు. తెలియచెప్పటానికి ప్రయత్నించినవాళ్ళను దూరంకూడా చేసుకుంటారు.

వీలు చూసుకుని మధ్యలో ఉషదగ్గర కెళ్ళాను. "ఉషా! తృప్తి యింత అందమిస్తుందని ఇవాళే తెలుసుకున్నాను."

"ఏమిటే?" నా బుగ్గమీద చిటికవేసి ప్రేమగా అన్నది.

"దేవకన్యలా వున్నావు."

"నీ కన్నానా?"

"అది నాకు తెలీదుగాని ఈ రోజు నీది...." దగ్గరకు జరిగి చెవిలో రహస్యంగా "ఈ రాత్రి కూడా...." అన్నాను.

"ఛీ. అన్నీ యివేళేనా?"

"ఇప్పటి రోజుల్లో ఇదే ఫ్యాషన్."

ఇంతలో వినయ్ మా దగ్గరకు వచ్చాడు. "ఏమిటి స్నేహితురాలికి హితబోధ చేస్తున్నారు?" అంటూ.

"మొగుడ్ని కొంగున ముడివేసుకోవద్దంటున్నాను."

"ఉషకు అంత స్వార్థం వుందని నేననుకోను."

"ఈ సంగతి ఇంకో రెండు నెలలయాక చెప్పండి."

"ఏయ్. మా ఇద్దరికీ అప్పుడే లడాయిలు పెడుతున్నావా?" ఉష ఉక్రోషంగా అన్నది.

"ఈరోజు—అది నా తరంకాదులే" నవ్వుతూ అని యివతలకి వచ్చేశాను.

మెల్లిగా పదకొండుకూడా దాటిపోయింది. శ్రీకాంత్, నేను బయటకు వచ్చాం.

మా ఇద్దరి కార్లూ ప్రక్క ప్రక్కన పార్కుచేసి వున్నాయి.

"ఇహ వెడదామా?" అన్నాను.

"అప్పుడే?"

"సరే .. నాకు కాళ్ళు నొప్పి పెడుతున్నాయి" అని అతని కారు బాయ్‌నెట్ మీద కూర్చుని "చెప్పు" అన్నాను.

ఏం మాట్లాడుకున్నామో తెలీదు. ఎంతసేపు అలా గడిచిందో తెలీదు. నా చెయ్యి అతని చేతిలో వుంది. మధ్య మధ్య నా ముంగురుల్ని సవరిస్తున్నాడు. అతని బుగ్గలు గిల్లీ, చెవులు పట్టుకు లాగీ నేను అల్లరి చేస్తున్నాను.

చివరకు రేడియం డయల్ వాచీ చూసుకుని "అరె! పన్నెండయిందే" అన్నాను.

"ఇహ వెళ్ళిపోవాలా?"

"అమ్మ ఎదురుచూస్తూ వుంటుంది!"

"ఒక్కదానివే వెళ్ళగలవా?"

"నాకేం భయం?" అని టాటా చెప్పి డోర్ తెరిచి డ్రైవింగ్ సీట్లో కూర్చు న్నాను.

"పోనీ! నీ కారు వెనకరానా?"

"అక్కర్లేదు" అని మళ్ళీ టాటా చెప్పి స్టార్ట్ చేశాను. మరు నిముషంలో అతన్ని దాటి ముందుకెళ్ళిపోయాను.

దారిలో ...కార్ హెడ్ లైట్ కాంతిలో రోడ్డు ప్రక్కగా నడుస్తూ ఓ జంట కని పించారు. ఒకరినొకరు ఆనుకుని నడుస్తున్నారు. చేతులు పట్టుకుని నడుస్తున్నారు.

వాళ్ళిద్దరూ జ్యోతి, మురారి.

కొంచం బాధగా నవ్వుకుని వాళ్ళని దాటి ముందుకు వెళ్ళిపోయాను.

బషీర్ బాగ్ దాకా వచ్చాను. ఒకచోట ఓ అధునాతనమైన బార్ ముందు, చిన్న సైజు గలభాలాంటిదేదో జరుగుతోంది. అనుకోకుండా నా దృష్టి అటు ఆకర్షించబడి, కారు స్లో చేశాను.

బార్లోంచి ఓ మనిషి ఇవతలకి వచ్చాడు. బాగా పట్టించి వున్నాడేమో మనిషి తూలిపోతున్నాడు. యూనిఫారంలో వున్న రెస్టారెంట్ బాయ్స్ అతన్ని సరిగ్గా నిలబెట్టి, టాక్సీ ఏదయినా వస్తే అందులో ఎక్కిద్దామని చూస్తున్నారు. కాని వాళ్ళకు టాక్సీ కనపడటంలేదు. నేను గమనించిన విషయాలివి. ఇంతకీ ఆ వ్యక్తి విశ్వం.

ఇవేమీ పట్టించుకోకుండా నాదార్న నేను వెళ్ళిపోదామా అనుకున్నాను. కాని ఆ నాడు దుండగులనుంచి అతను నన్ను కాపాడిన సంఘటన గుర్తువచ్చింది. వాళ్ళ ప్రక్కగా కారాపు చేశాను.

"ఏమిటి?" అన్నాను.

రెస్టారెంట్ బాయ్స్ అర్ధరాత్రిపూట వంటరిగా వచ్చే యీ యువతి ఎందుక జోక్యం చేసుకుంటుందా అన్నట్లు నావంక చిత్రంగా చూశారు.

"బార్ కట్టేసే టైమయింది అమ్మాయిగారూ! ఈయన ఫుల్ లోడ్లో వున్నారు పంపిద్దామంటే ఎక్కడా టాక్సీ దొరకటంలేదు."

ఈలోగా అతను వాళ్ళ చేతుల్లోంచి జారిపోతున్నాడు. అంతటి అజానుబాహు వైన మనిషిని అదుపులో పెట్టటం వాళ్ళకి దుస్సాధ్యంగా వున్నది. కాసేపుంటే అతన రోడ్డుమీద పడి పొర్లేలా వున్నాడు.

నాలో మానవత మేలుకొన్నట్లయింది. "అతన్ని కారులో పడుకోబెట్టండి. తీసుకువెడుతాను" అన్నాను.

వాళ్ళు నా వంక ఆశ్చర్యంగా చూశారు. అందులో ఒకడు "మేడం! యీ డ్ర కర్డ్ని మీరు తీసుకువెడతారా?" అన్నాడు.

"అతను నాకు బాగా తెలిసినవాడు. వెనకసీట్లో పడుకోబెట్టండి" అన్నాను.

ఒక సమన్వయపరిష్కారమైనందుకు సుఖంగానే వున్నది వాళ్ళకు. బాక్ డోర్ తలుపులు తెరిచి అతి కష్టంమీద ఆ శరీరాన్ని లోపల వుంచారు. అంతపెద్ద విగ్రహానికి ఆ సీటు ఏం చాలుతుంది? తనలో తను గొణుక్కుంటూ ముడుచుకుని, అస్తవ్యస్తంగా పడుకున్నాడు. కారు స్టార్ట్‌చేశాను.

ఇంతవరకూ ఒకేసారి అతని ఇల్లు చూపినా, ఆ రోజు తెల్లవారాక సైకిలు త్రొక్కుకుంటూ అక్కడినుంచి వెళ్ళాను కాబట్టి, అతని యిల్లు గుర్తుంది. సందులన్నీ త్రిప్పుకుంటూ, పది పదిహేను నిమిషాల్లో చివరకు చేరుకున్నాను.

కారులోంచి బయటకు దిగాను. ఆ సందంతా నిర్మానుష్యంగా, కటిక చీకటిగా వుంది. కారు లోపలిలైటు వెలిగించాను. అతను గాఢనిద్రలో వున్నట్లు పడుకుని వున్నాడు.

"ఏయ్ మిస్టర్. ఏయ్ మిస్టర్" అని రెండుమూడు సార్లు పిలిచాను.

జవాబు లేదు.

ఇంటి దగ్గరకు వెళ్ళి చూశాను. బయటిగేటు తీసి వుందిగాని లోపలి గుమ్మం తాళం పెట్టి వుంది. మళ్ళీ యివతలకు వచ్చి కారు బ్యాక్‌డోర్ తెరిచి తాళం చెవికోసం అతని చొక్కాజేబు తడిమిచూశాను. అదృష్టదేవత కనికరించినట్లు ఓ వందరూపాయల నోటూ కొంత చిల్లరతోబాటు తాళంచెవికూడా దొరికింది. డబ్బు జేబులోపెట్టేసి, లోపలకు వెళ్ళి తాళంతెరిచి, గోడను తడిమి స్విచ్ నొక్కాను. లైటు వెలిగింది.

మళ్ళీ బయటకు వచ్చాను. ఈ మహాకాయాన్ని లోపలకు చేరవెయ్యటమెలా? అటూ ఇటూ చూశాను. ఎవరూ కనబడలేదు.

చేసేది లేక అతన్ని గట్టిగా కుదుపుతూ "ఏయ్ మిస్టర్. ఏయ్ మిస్టర్!" అని మళ్ళీ మళ్ళీ పిలిచాను. ప్రయోజనం లేకపోయింది.

కోపంవచ్చి అతన్ని జుట్టు పట్టుకు పీకాను. ముఖంమీద గోళ్ళతో రక్కాను. చివరకు "ఏమిటిది....?"అంటూ సింహం నిద్రనుంచి లేచినట్లు కళ్ళువిప్పాడు.

"లేచి కూచో. నిన్ను ఇంట్లోకి తీసుకెళ్ళాలి."

"ఎందుకూ....? నాకు ఇక్కడే బాగుంది" అంటూ మళ్ళీ వాలిపోబోతున్నాడు.


'చచ్చాం' అనుకుని అతను వొరిగిపోకుండా గట్టిగా పట్టుకున్నాను.

"మళ్ళీ పడుకోకు. బయటకు దా."

"నీ ఇష్టం" అంటూ అతికష్టంమీద ఆ శరీరాన్ని బయటకు తీసుకొచ్చాడు.

కాని నిలబడలేకుండా వున్నాడు. తూలి క్రింద పడపోబోతుంటే "ఆగాగు" అంటూ మళ్ళీ గట్టిగా పట్టుకున్నాను.

అతను నా బుజాలచుట్టూ చేయివేసిచ్చి తన బరువంతా నామీద మోపాడు.



ఎముకలు విరిగిపోతాయనిపించింది

"నడు "

నన్ను ఆసరాగా చేసుకుని ఒక్కొక్క అడుగూ బరువుగా వేస్తున్నాడు

ఎందుకు ఎంత వద్దనుకున్నా ఇతన్తో ఇంత సన్నిహిత సంఘటనలు జరుగుతున్నాయి: ఆనాడు సైకిలుమీద అదేరోజు యీ యింట్లో తడిబట్టలు తీసే ఛీ ఛీ మళ్ళీ ఇప్పుడు ఇలా

అతి కష్టంమీద అతన్ని ఇంట్లోకి తీసుకెళ్ళి, లోపల గదిలోకి కూడా నడిపించుకువెళ్ళి మంచంమీద కుదేశాను వళ్లంతా చెమటలు పట్టిపోయాయి

"హమ్మయ్య!" అని వూపిరి పీల్చుకుని, నా బాధ్యత తీరిపోయినట్లు అక్కడి నుంచి కదలబోయాను, మెరుపులా అతని చెయ్యివచ్చి నా చేతిని పట్టుకుంది

"నువ్వు వెళ్ళొద్దు ''

ఉలిక్కిపడి అతని ముఖంలోకి చూశాను కళ్ళుతెరిచి చూస్తున్నాడు గాని ఆ కళ్ళలో ఏముందో తెలియటంలేదు

''నువ్వు వెళ్ళొద్దు కమలా!"

నా చేతిచుట్టూ అతని బలమైన వ్రేళ్ళు ఉక్కుతీగెల్లా బిగుసుకుంటున్నాయి

"వొదులు నేను నీ కమలని కాదు "

"కాదు కమలవే'' ఆ చెయ్యి ఒక్క గుంజు గుంజింది ఆ ఊపుకు విసురుగా వెళ్ళి అతని ఛాతీపై పడ్డాను , (సశేషం)

సామెతల కథలు

'దాచేను మగడా!'

యామిజాల పద్మనాభస్వామి

తెలివి తేటలు సామాన్యంగా ఉండాలిగాని మితిమీరిపోతే మీదికి వస్తుంది అంటే 'అతి తెలివి పనికిరాదు అతి తెలివివల్ల అనర్థం తప్పకవస్తుంది అనాదిగా పెద్దల మాట యిది అసలు దేనికైనా అతి పనికిరాదు అతి సౌందర్యంగల సీత కష్టాలు పడవలసి వచ్చింది ఆ కష్టాలు ఏ గతిలేని అతివకూడా పడలేదంటే అతిశయోక్తికాదు అలాగే అతిమాని దుర్యోధనుడు స్వయంగా పచ్చని కొంప మాపుకొన్నాడు ఆత్మాభిమానం ఉండవచ్చు కాని దానికి హద్దూ పద్దూ ఉండాలి అదిలేకపోతే దుర్యోధనుడి గతే పట్టుతుంది కనుక అతి సర్వత్ర వర్జయేత్ అన్నారు అన్నీ తెలిసిన మతిమంతులైన పెద్దలు

తెలివైనవారమనుకుని కొందరు చేసే పనులు వారికే బెడిసికొట్టడం చూస్తూ ఉంటాము వెనకటికి ఒక ఇల్లాలు అతి తెలివికిపోయి స్వార్థంకోసం ప్రాకులాడి గృహ సౌఖ్యం పాడుచేసుకున్నదట।

వెంకటాపురం ఒక అగ్రహారం బ్రాహ్మణుల అధికార ప్రాబల్యంకల గ్రామం అగ్రహారం ఆ కాలములో రాజులు ఆయా విద్వాంసుల విద్యలను గౌరవిస్తూ వారి జీవితం కులాసాగా వెళ్లుతూ ఉండాలని కొన్ని గ్రామాలను సర్వాధికారాలతో ఆ విద్వాంసులకు ఏ గ్రహణ సమయంలోనో దానపట్టాలు వ్రాసి ఇచ్చేవారు వీటికి సర్వదుంబాలా ఇనాములు అని లోక వ్యవహారం. మాన్యములు అని కూడా వాడుకలో ప్రసిద్ధమైంది అంటే యీ యీనాం భూములకు ఏదో శ్రోత్రియం పేరుతో నాలుగో అయిదో రూపాయలు సంస్థానానికి చెల్లిస్తేచాలు మరేలాటి పన్నులూ కట్టనక్కరలేదు అవీ సర్వదుంబాలా యీనాములు అంటే మాన్యములన్నా ఇదేతీరు

ఇవి కాలక్రమాన ఆంగ్ల ప్రభువుల కాలాన మరికొన్ని రకాల పన్నులు చెల్లించవలసే యీనాములయాయి ఇప్పుడాలాటి బాధ యీనాందార్లకు లేదు కారణం అందరికీ తెలిసినదే కనుక వివరం అనవసరం

వెంకటాపురం అలాటి యీనాం

అగ్రహారం. దానిలో ఒక సంపన్న కుటుంబం. ఆ కుటుంబములో తల్లి దండ్రులు, ముగ్గురు కొడుకులూ, కోడళ్లూ. ఒక కూతురు-సభ్యులు. కూతురు కడసారి కందిగింజ; ఆ కందిగింజను ఆ వూరికి ఆమడదూరములో ఉన్న సిరిపురం అనే అగ్రహారములో ఉన్న ఒక సంపన్న గృహస్థు కొడుకుకి ఇచ్చి పెండ్లి జరిపించారు. రాకపోకలకు అట్టే దూరంలేదు కనుక ఆ అమ్మాయి పండుగా, పర్వమూ నాడేకాదు, పుట్టింట ఆవుకి దూడ పుట్టిందన్న శుభవార్త వెళ్ళితే చాలు వెంటనే భర్తతోచెప్పి సొంతఎద్దులసవారీ బండితో ప్రయాణించి పుట్టింటి నట్టింట దిగేది. ఇష్టం వచ్చినంతకాలం తిష్టవేసి ఓష్ఠ పర్యంతం కావలసేది చేయించుకుని (వదినలచేత) మెసవుతూ ఉండేది.

కొన్నాళ్ళయాక, అత్తవారింటికి వెళ్ళినప్పుడు డబ్బు, ధాన్యం, తల్లిదండ్రుల దగ్గరా అన్నలదగ్గరా కూడా ఏదో పేరుతో అడిగి తీసుకొనిపోతూ ఉండడం, ఇది రివాజయిపోయింది.

మూడవకోడలు ఈ వ్యవహారం అంతా కనిపెట్టుతూనే వుంది. దాని మగడు కాస్త సోమరి. భార్య కదిపితేనే కదులుతాడు. అది కపింత తెలివిమీరిన పిల్ల. ఇలాగు ఆడపడుచు వస్తూ పోతూ తిన్నది చాలక ఉన్నదేదో ఊడ్చి పట్టుకపోతే రేపు మన పిల్లల గతి ఏమిటి అని ఆలోచించింది............ఒకనాటి రాత్రి భర్తతో చెప్పింది పడకగదిలో—

"ఏమండీ! మీరిలాగు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటే భవిష్యత్తులో మన పిల్లల గతి ఏమవుతుంది? మీరు ఇకనైనా తెలివి తెచ్చుకొని నేను చెప్పినట్టు చెయ్యండి." (మాట మార్చి చెప్పింది.)

"ఏమిటంటున్నావో నా కర్థం కాలే ఏమిటి నీ గోల?"

"ఏమీలేదు. ముందు వచ్చినవాళ్ళమనే ధీమాతో మీ వదినెలిద్దరూ చీపురుకట్ట పట్టుకున్నది మొదలు చింత చిగురు కోసే దాకా ఇంటిబండెడు చాకిరీ నా మీదవేస్తూ బొబుల్లాగా కూర్చుని తింటున్నారు. నేనీ చాకిరీ చెయ్యలేను. దీనికొక ఉపాయం చెప్తాను చెయ్యండి - మీరు కూడా సుఖపడతారు. ఎప్పుడు చూసినా మీరు పొలం గట్టుమీద, నూర్పు కళ్ళాంలోను, నేను వంటలోనూ. మనిద్దరికే పట్టిందా యీ ఇంటి బాధ."

"ఏమిటా ఉపాయం?" అని సన్నగా అడిగాడా మొగుడు.

"నేను చెప్పానని ఎక్కడా చెప్పకండి. మీ బుద్ధితోనే చెప్పినట్టు మీ అన్నలతో చెప్పండి. మనకి ఆస్తిలో వచ్చే వాటా ఇచ్చేయమనండి. వేరింట కాపురం పెట్టేదాం .... వేరైపోగానే దేనికీ వెతుక్కోనక్కరలేకుండా దాచి ఉంచాను. సామగ్రి అంతా" అన్నది చిన్న ప్రయోజకపు నవ్వుతో.

పెళ్ళాం తెలివి తేటలమీద ఆ 'యం బ్రహ్మ'కిఎంతో నమ్మకం. సరే—అనుకొన్నాడు.ఉలో అంటే ఉలోబైరో అంటే బైరో రకంవాడు. మర్నాడు అన్నలతో సన్నగా అన్నాడు. నేను వేరైపోతాను. ఆస్తిలో నావాటా నా కిచ్చేయండని వాళ్ళిద్దరూఆశ్చర్యంగా చూశారు తమ్ముణ్ణి.గానుగెద్దులా పెళ్ళాం చెప్పుచేతుల్లో పడి దాని

చుట్టూ తిరిగేవాడు వేరింట కాపరం వెలిగిస్తాడా? ...ఇద్దరూ ఆలోచించుకున్నారు.

"అలాగే ఇస్తాం. నాలుగురోజులు. పక్కవీధిలో ఉన్న మన చిన్న ఇంట్లో నువ్వూ నీ భార్యా ఉండండి. రేపే మంచిది. ఈలోగా భూములూ, తోటా, దొడ్డీ, అప్పూ ఆస్తీ లెక్కలు చూసి నీ వాటాకు వచ్చేది నీ కిచ్చేస్తాము" అని అన్నారు.

ఆ రాత్రి పడకగదిలో?—

భార్య అడిగింది. "ఏమండీ అడిగారా మీ అన్నలను?"

భర్త చెప్పాడు: "ఆహా అడిగాను. రేపే మంచిది. పక్కవీధిలో ఉన్న మన చిన్న ఇంట్లో కాపరం పెట్టమన్నారు. నాలుగురోజు లయాక భూమీ పుట్రా అప్పు ఆస్తీ లెక్కలుకట్టి మన వాటా మన కిస్తామన్నారు...."

"సుఖపడ్డామండి. ఈ ఇంటి పీడ మనకి విరగడయింది" అన్నదా జాణ గుండెలు రాసుకుంటూ.

"సరేగానీ రేపు వెళ్ళగానే మనకి వంటకీ వార్పుకీ సామానూ పొయ్యి కిందికీ పొయ్యి మీదికీ కావలసేవి వాళ్ళు పంపకం చేసి ఇచ్చేదాకా సర్దుకోవద్దూ వాటి మాటేమిటీ...."

"చెప్పానుకదా దాచేను మగడా! వేరుండవయ్యా! నీకెందుకా బాధ—నేను చూసుకుంటాను."

"సరే...."

తెల్లవారింది. పక్కవీధిలో ఉన్న చిన్న ఇంటికి ఇద్దరూ వెళ్ళారు. ఆ విస్సన్న భార్యను చూసి "ఏమే నువ్వు దాచాను దాచాను అంటున్నావు. ఆ దాచిన దేదో చూపవే చూస్తాను—" అని అన్నాడు. వెంటనే ఆ ప్రబుద్ధురాలు లేచి వీధి తలుపు మూసి గడియ పెట్టి వచ్చి పెరటిలో ఉన్న చిన్న గదిలోంచి మూడు గోనెసంచులు ఈడ్చుకొని వచ్చింది. వాటి మూతుల కట్లు విప్పింది. చూడమన్నది. ఆ వాజన్న వాటిని కింద దిమ్మరించాడు.

ఒక మూటలోంచి జేనెడేసి, అంతకి కొంచెం పెద్దవి సగం కాలి ఆరిపివేసిన కొరకంచులు—

ఒక మూటలోంచి వంట అయాక ఆరిపివేసిన బొగ్గులు—

ఒక మూటలోంచి చిన్న చిన్న మేకులు, చేదతాళ్ళు, మంటిపొయ్యిలూ, పిడకలు, రెండు చేటలు, బియ్యం జల్లించే జల్లెడలు, రెండు చీపురు గొరకలు, ముగ్గుపిండి ఉంచుకునే కొబ్బరిచిప్పలు, కొబ్బరిపీచు, వాకిటిలో బట్టలు ఆరవేసుకొనేందుకు కట్టే కోపిరితాడు అదిన్నీ పాతది ...

"చూశారా వేరింటి కాపురం పెట్టగానే అక్కరకువచ్చే సామాను. మన పనిపిల్లకి చెప్పి రెండు నెలలనుంచి ఇవి దాచి ఉంచుకున్నాను....ఇదీ ముందు చూపంటే...." సన్నగా నవ్వింది.

అసలే ముసలాగ్రబుద్ధి. ఆ భర్త- ఇదేదో దాచేను మగడా వేరుండు—అని పోరితే ఏమి దాచిందో అనుకున్నాడు. ఆలాంటివాడు కూడా పెళ్ళాం తెలివితేటలకి పక్కన నవ్వి కళ్ళు తుడుచుకున్నాడు. వస్తున్న తుమ్ము ఆపుకొన్నాడు. కొత్తగా కాపురం పెట్టిన ఇంట్లో ఆ నిమిషంలోనే తుమ్మడం మంచిదికాదని వాడికి తెలుసునేమో ఎలా ఉందంటారీ 'ఇతిహాసం....

□

సినిమా

చిత్రపరిశ్రమకు మరో సమ్మెట పోటు

చిత్రనిర్మాణంలో విపరీతంగా పెరిగిపోయిన వ్యయం నిర్మాతల నడుం విరిచేస్తోంది. నిర్మించిన చిత్రాలలో అధిక భాగం నష్టాలనే చవిచూస్తున్నాయి. సినిమాలు 'వీక్లీ రెంటల్' పద్ధతి నప్రదర్శించడం వల్ల నిర్మాతకు మరింతగా దెబ్బతగులుతుందోనని ఈ సమస్య సత్వరంగా పరిష్కారం కాకపోతే చిత్రనిర్మాత మనుగడకే దెబ్బతగులుతుందని, నిర్మాతలు ఆందోళన చెందుతున్నారు. ఆ పైన ఇటీవలి కేంద్రబడ్జెట్‌లో చలన చిత్రాలపై విధించిన అదనపు పన్ను నిర్మాత భరించలేనిదిగా వుండటంతో మొత్తం చలన చిత్ర పరిశ్రమే గందరగోళపు పరిస్థితిలో పడింది. అధికభాగం అతి సామాన్యమైన ఆదాయాలతో గడుపుతున్న ప్రజలకు 'సినిమా' అందుబాటులో వున్న వినోద సాధనంగా వున్నది. అటువంటి సామాన్యుని వినోద సాధనం ప్రమాదంలో పడినప్పుడు ప్రేక్షకులైన ఆ సామాన్యులు కూడా ఆందోళన చెందటం సహజం. అవసరమైనమేరకు రాజీకి వచ్చి ఈ విపరీతమైన సంక్షోభం నుంచి చిత్ర పరిశ్రమకు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపైనా, చిత్రపరిశ్రమలోని వివిధ శాఖలలోని వ్యక్తులపైనా వున్నది.



'ఉత్తరాయణం'లో జయసుధ, మురళీమోహన్

''చిలకమ్మ చెప్పింది''లో శ్రీప్రియ



''గడుసు పిల్లోడు''లో మంజుల





“కరుణామయుడు”లో విజయచందర్



“చల్లనిదైవం”లో ప్రభ, మురళీమోహన్

“అనసూయ”లో వాణిశ్రీ





“ఇంద్రధనుస్సు”లో శారద

“దేవతలారా దీవించండి”లో ప్రభ






"మా యిద్దరి కథ"లో జయప్రద




"చిరంజీవి రాంబాబు" మంజుల

"భద్రకాళి"లో మురళీమోహన్ ——→


"ఊరుమ్మడి బ్రతుకులు"లో మాధవి







శ్రీశ్రీ నిర్వహించు పదబంధ ప్రహేళిక



ఆధారాలు

ఆగస్టు '77

అడ్డం

1 లోహాన్ని లాగుతుంది
4 ఒక మనోవికారం
8 పానుగంటి వారి సృష్టి
9 ఉర్దూలో ఒక సంఖ్య
11 హ్రస్వం
12 తలకట్టు
13 అటునుంచి రాడు
14 మునిమాపు
16 కూతురు
18 ఎమ్మట కాదు మొదట
19 మొదట కాదు ఎమ్మట
22 సాయిబాబా కాలేజిలో ఊదటానికి?
24 జాతిభేదం
25 తిట్టు

28. డీడీడీడీ
29. ఒక కాయ తీగ
30. ఇవి కూడా రాళ్ళే
31. రాళ్ళే ఇవి కూడా

నిలువు

1. ఒక రాగం కాదు ఇంకో రాగం
2. ఒక విద్య
3. పువ్వుల చెట్టు
5. హలం లేని హరికులం నిరర్థకం
6. తమరు (నల్లగా వుంటారా?)
7. ఇందులోనే వుంది మిత్రభేదం
10. సుయోధనుడు
14. 12 నెలలు
15. మావటీడు రథసారథి
16. పునర్జన్మలో శిఖండి
17. ఇదే అది
19. సినిమా కాదు దాన్ని చూపించేది
20. రాందాసా?
21. పట్టాలు లేకపోతే నిరుద్యోగులు
23. హనుమంతుడికి సముద్రం
24. —మహాముని పురాణప్రసిద్ధుడు
26. ఈ జలసేతువు నెందుకు బంధించడం?
27. నాడు తిరిగింది

జూలై '77 'పదబంధ ప్రహేళికకు' సమాధానం.

అడ్డం: 1. బాలగంగాధరతిలక్, 6. గోము, 7. జుట్టు 9. అత్రి, 10. తిని 11. నేను, 12. గతీ, 13. పోరు, 14. వాత, 15. పంచచామరం, 18. నది, 19. నూలు, 20. వాడి, 21. దవ్వు. 22. ఆరు, 23. అపి, 24. చేవ, 25. నాప 27. అష్టాదశ వర్ణనలు.

నిలువు: 1. బాబా, 2. గంగోత్రి, 3. గాము, 4. రజని, 5. తిట్టు, 8. పేను 9. అతీ, 10. తిరుచానూరు, 11. నేత. 12. గట్టు, 13. పోచ. 14. వారం, 15. పంది, 16. మలు, 17. గడి. 18. నవ్వు. 20. వాసి, 21. దయ, 22. ఆపద. 23. అపర్ణ, 24. చేష్టా, 25. నావ. 26. పేలు.

బహుమతిలో మార్పు!

శ్రీశ్రీ పదబంధ ప్రహేళికకు ఒక్క తప్పు లేకుండా వచ్చే ఎంట్రీకి ఇన్నాళ్లూ ఇస్తున్నట్లు 'తెలుగు నిఘంటువు' కాక, రు. 50/- బహుమతి అందజేస్తాము. ఒకటికి మించి ఆల్ కరెక్ట్ ఎంట్రీలున్న పక్షంలో బహుమతి సొమ్మును విజేతలందరకూ పంచి ఇస్తాము. ఏ ఒక్కటీ ఆల్ కరెక్ట్ కాని పక్షంలో బహుమతి డబ్బును తరవాత నెల బహుమతికి చేరుస్తాము.

గమనిక :— జూలై పదబంధ ప్రహేళికకు ఒక్క ఆల్ కరెక్ట్ ఎంట్రీ రాలేదు. ఆ కారణంగా ఆగస్టు పదబంధ ప్రహేళిక బహుమతి 100/- అయింది. గమనించగలరు.


గంగ, యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
"త్రివేణి" వక్కపొడి
TRADE MARK
Regd No 169505
TRIVENI
PARIMALA
NUT POWDER
తయారుచేయువారు..
PHONE-270
త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
మేనేజింగ్ పార్ట్నర్.... దోసు వెంకటసుబ్బారావు....
ఫోర్టురోడ్ .... మచిలీపట్నం (ఆంధ్ర)
KAMAL Process

స్థాపితం 1957

ఫోన్సు 20917 / 21192 / 21545

రవి కళాశాల

బ్రాడీపేట, గుంటూరు - 2

7వ తరగతి నుండి ఇంటర్ వరకు

[ఇంగ్లీషు, తెలుగు మాధ్యమంలలో]

శిక్షణ యివ్వబడును

హాస్టలు సీట్లు పరిమితము

వెంటనే కార్డు వ్రాయండి

డైరెక్టర్

సి. వి. యన్. ధన్ MA

ప్రిన్సిపాల్

ఝూన్సీ లక్ష్మిబాయి

MA BSc BEd CIR

JYOTHI

ఆలోచించండి

కాలం మారుతున్నది ప్రజల మనస్తత్వం మారుతున్నది వాటిని బట్టి విద్య యొక్క లక్ష్యం, బోధనాపద్ధతులు మారాలి

చదువు అంటే ఆలోచన రేకెత్తించేది సరియైన ఆలోచన రేకెత్తించేవాడు ఉత్తమ ఉపాధ్యాయుడు ఉత్తమఉపాధ్యాయులు కలది, క్రమశిక్షణ నెలకొల్పేది, లక్ష్య సాధనకు కృషి చేసేది, ఆదర్శ విద్యాలయం

ఈ ఆదర్శాలకోసం పాటుపడేది రవికళాశాల కష్టేఫలి అన్నారుగదా అందుకనే మంచి ఫలితాలు సాధిస్తున్నది మీ ఆదరాభిమానాలు పొందుతున్నది వీటికి మా బోధనాపద్ధతులు, లాబొరేటరీలు, లైబ్రరీ, తగినవాతావరణం కారణాలు

ప్రతి విద్యార్థిలోను తక్కువ కాలంలో పెద్దమార్పు తీసుకురావటం మా లక్ష్యం మీ పిల్లలను గూడా చేర్పించి చూడండి ఇన్ని వేలమంది ఎందుకు చేరారో, ఎట్లా ఒకే ఒక నెల శిక్షణతో డాక్టరు పరీక్షలో నెగ్గుతున్నారో మంచి పౌరులుగా తయారవుతున్నారో మీకే తెలుస్తుంది

కష్టమే ఫలిస్తుంది సత్యమే జయిస్తుంది

అధ్యాపకులు

నియమబద్ధమైన జీవితానికి అలవాటుపడిన, ఉన్నత శ్రేణికి చెందిన, అధ్యాపకులు, 90 మంది పనిచేయుచున్న విద్యాసంస్థ ఆయా విషయాలలో నిపుణులైన వారే ఆయా విషయములు బోధింతురు

బోధించు కోర్సులు

7వ తరగతి నుండి ఇంటర్ వరకు మీడియంలు ఇంగ్లీషు/తెలుగు

I మెట్రిక్యులేషను - లోగడ ఎగ్జంప్షన్ పొందిన వారికి మాత్రమే

II పదవ తరగతి ప్రైవేటుగా వెళ్ళవచ్చును ,, ,,

III ఇంటరు ,, ,,

IV మెడికల్ ఎన్ట్రెన్సు - నెలరోజుల కోర్సు ,, ,,

V బి టెక్ ,, ,,

VI M A English ,, ,,

ఫీజులు

అడ్మిషను ఫీజు	రు 15/-	అన్ని తరగతులకు
ఆర్ట్సుక్లబ్ లేక సైన్సుక్లబ్ సభ్యత్వరుసుము	రు 10/-	సంవత్సరమునకు

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 5, III Cross Street., Trustpuram, Madras-600 024, & Printed by D. Hanumantha Rao at Kranti Press 12 Francis Joseph Street, Madras-600 001.